తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

Estd : 2002

www.janamsakshi.org

బుధవారం 22.04.2026 | సంపుటి :12 సంచిక : 273 | పేజీలు :12 వెల : రూ. 4/-

RNI NO.TELTEL / 2013 /50370

హైదరాబాద్ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698




## ఉద్యోగుల బదిలీలకు పచ్చజెండా

**నిషేధాన్ని ఎత్తివేస్తూ ఆర్థికశాఖ ఉత్తర్వులు జారీ**

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణలో ఉద్యోగుల సాధారణ బదిలీలకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. బదిలీలపై కొనసాగుతున్న నిషేధాన్ని ఎత్తివేస్తూ ఆర్థికశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. మే 1 నుంచి 31 వరకు బదిలీలకు షెడ్యూల్ ప్రకటించింది. ఈ ఏడాది జనవరి 1 నాటికి మూడేళ్లు ఒకేచోట పని చేస్తున్న వారి బదిలీలకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. గతేడాది డిసెంబర్ 31 నాటికి ఒకేచోట

మిగతా 2లో..

## ష్..గప్‌చుప్..

- తమిళనాడు, బెంగాల్‌లో ఎన్నికల ప్రచారానికి తెర
- పోలింగ్‌కు ఈసీ ఏర్పాట్లు
- రేపు ఉదయం 7 గంటల నుంచి పోలింగ్.. మే 4న ఓట్ల లెక్కింపు

చెన్నై,కోల్‌కతా(జనంసాక్షి): తమిళనాడు, బంగాల్‌లో తొలి విడత అసెంబ్లీ ఎన్నికల ప్రచార గడువు ముగిసింది. రాజకీయ నేతల ప్రసంగాలు, భారీ బహిరంగ సభలు, రోడ్ షోలతో మారుమోగిన మైకులు ఈ సాయంత్రం

మిగతా 9లో..





## అమెరికా-ఇరాన్ రెండో విడత చర్చలపై ఉత్కంఠ

**పాకిస్తాన్ మధ్యవర్తిత్వం**

**నేడు ఇస్లామాబాద్ వేదికగా జేడీ వాన్స్, ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మొహమ్మద్ బాఘేర్ ఖలీబాఫ్ భేటి !**

ఇస్లామాబాద్(జనంసాక్షి): పశ్చిమాసియా ఉద్రిక్తతలు తగ్గించేందుకుగాను, మరో రౌండ్ శాంతి చర్చలు జరిపేందుకు అమెరికా, ఇరాన్ సిగ్నల్ ఇచ్చాయని ఇద్దరు రీజినల్ అధికారులు మంగళవారం తెలిపారు. పాక్ రాజధాని ఇస్లామాబాద్ వేదికగా జరిగిన మొదటి రౌండ్ శాంతి చర్చలు విఫలమైన నేపథ్యంలో, తాజా వార్త రావడం గమనార్హం. అయితే ఈ చర్చల సమయం, తేదీకి సంబంధించి అటు అమెరికా కానీ, ఇటు ఇరాన్ కానీ ధ్రువీకరించలేదు. పైగా తమదేశాధికారులు ఎవరూ పాకిస్థాన్ చేరుకోలేదని ఇరాన్ ప్రభుత్వ టెలివిజన్ పేర్కొంది. కాగా, పాకిస్థాన్ నేతృత్వంలోని మధ్యవర్తులకు కీలక సమాచారం అందినట్లు తెలుస్తోంది. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మొహమ్మద్ బాఘేర్ ఖలీబాఫ్ తమ బృందాలతో కలిసి బుధవారం తెల్లవారు జామునే ఇస్లామాబాద్ చేరుకుంటారని సదరు అధికారులు తెలిపారు. అయితే మీడియాతో మాట్లాడే అధికారం లేకపోవడంతో, ఆ అధికారులు తమ పేర్లను వెల్లడించలేదు. వాస్తవానికి ఏప్రిల్ 8న ప్రారంభమైన కాల్పుల విరమణ ఒప్పందం ఈ బుధవారంతో ముగియనుంది. ఈ నేపథ్యంలో తాజా చర్చలు

మిగతా 2లో..

## ఇరాన్‌కు చైనా సైనిక సహాయం

**అమెరికా సీజ్ చేసిన నౌకలో చైనా నుంచి ఇరాన్‌కు క్షిపణి రసాయనాలు !**

9లో..



## చర్చలు తప్ప ఇరాన్‌కు మరో మార్గం లేదు

**ఇరాన్ చమురు గమ్యస్థానం అమెరికానేనని వెల్లడి**

వాషింగ్టన్(జనంసాక్షి):ఇరాన్ లక్ష్యంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి హెచ్చరికలు చేశారు. కాల్పుల విరమణను పొడిగించడం తనకు ఇష్టం లేదన్నారు. చర్చలు జరపడం తప్ప ఇరాన్‌కు మరో మార్గం లేదన్నారు. ఈ విరామ సమయాన్ని వినియోగించుకుని అమెరికా సైన్యం అదనపు ఆయుధ

మిగతా 2లో..

## బెదిరింపులకు భయపడం

- టెహ్రాన్ లొంగిపోయేలా ఒత్తిడి చేసేందుకు,
- యుద్ధం తిరిగి ప్రారంభించేందుకు చర్చలను ఓ సాకుగా చూపుతున్నారు
- ఇరాన్ పార్లమెంటు స్పీకర్ మహమ్మద్ ఘాలిబఫ్

2లో..

## చర్చలు విఫలం.. మోగిన సమ్మె సైరన్

**నేటి నుంచి సమ్మెకు దిగనున్నట్లు ప్రకటించిన ఆర్టీసీ జేఏసీ**

హైదరాబాద్(జనంసాక్షి): ప్రభుత్వంతో తెలంగాణ ఆర్టీసీ జేఏసీ నేతలు జరిపిన చర్చలు విఫలమయ్యాయి. దీంతో నేటి అర్ధరాత్రి నుంచి సమ్మెకు దిగనున్నట్లు ఆర్టీసీ జేఏసీ ప్రకటించింది. ఐఏఎస్ అధికారుల కమిటీతో

మిగతా 2లో..

### కార్మికుల సమస్యలపై ప్రభుత్వం సానుకూలం

- ఉద్యోగులు విధులకు హాజరుకావాలి
- తెలంగాణ ఆర్టీసీ వీసీ, ఎండి వై. నాగిరెడ్డి పిలుపు

2లో..



## భూ వివాదాల పరిష్కారంలో తెలంగాణకు కొత్త దిశ



- కూసుమంచిలో సర్వే మ్యాప్‌తో తొలి రిజిస్ట్రేషన్
- 'భూభారతి'తో భూమి హక్కులకు శాశ్వత భరోసా కల్పించాం
- ఈ పోర్టల్ రైతులకు భద్రత, కుటుంబాలకు నమ్మకం
- సీఎం రేవంత్ నాయకత్వంలో రెవెన్యూ సంస్కరణలు చేపట్టాం: మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

ఖమ్మం(జనంసాక్షి):భూ వివాదాల పరిష్కారంలో తెలంగాణకు కొత్త దిశ సాకారమైందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఖమ్మం జిల్లాలోని కూసుమంచిలో సర్వే మ్యాప్‌తో తొలి రిజిస్ట్రేషన్ జరిగిందని పేర్కొన్నారు. భూభారతి పోర్టల్‌తో భూమి హక్కులకు శాశ్వత భరోసా కల్పించామని చెప్పుకొచ్చారు. ప్రతి భూమికి

మిగతా 2లో..



## జీవన్‌రెడ్డి పచ్చి తెలంగాణ వ్యతిరేకి

**రాజశేఖర్‌రెడ్డి అండతో తెలంగాణ వాదాన్ని బొందపెట్టాలని చూసిండు**

- రెండు పర్యాయాలు ప్రజలు తిరస్కరించినా ఓ తెలంగాణ ద్రోహీపై కేసీఆర్‌కు ఎందుకంత ప్రేమ?
- ఉద్యమద్రోహుల పునరేకీకరణ ఎందుకోసం?
- 25న రాజకీయ శక్తిగా ముందుకు రాబోతున్నాం
- జాగృతి అధ్యక్షురాలు కవిత వెల్లడి

హైదరాబాద్(జనంసాక్షి):వెయ్యి ఏండ్లు అయినా బీఆర్ఎస్ పార్టీ మారదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. బీఆర్ఎస్ తొవ్వలోనే కాంగ్రెస్ పార్టీ వెళ్తోందని అన్నారు. బంజారాహిల్స్ లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో మంగళవారం మీడియాతో మాట్లాడారు. ఓటమిపై బీఆర్ఎస్ ఇప్పటికీ ఆత్మ విమర్శ చేసుకోవడం లేదని.. ప్రజలే తప్పు చేశారని ప్రజలను చులకన చేసి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 75 సంవత్సరాల కురువృద్ధుడిని చేర్చుకుని ఆయనకే 25 ఏండ్లు తగ్గిపోయినయి నవ యువకుడు అంటే తెలంగాణలో ఉన్న యువత పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. తాము ఏర్పాటు చేసే పార్టీలో యువనాయకత్వాన్ని ప్రోత్సహిస్తామని.. యువత పెద్ద ఎత్తున చేరాలని పిలుపునిచ్చారు. జగిత్యాల సభలో 75 ఏళ్ల కురువృద్ధుడిని చేర్చుకొని రాజకీయ పునరేకీకరణ అంటున్నారని.. రాజకీయ పునరేకీకరణ పేరుతో తెలంగాణ వ్యతిరేక శక్తులను తీసుకువచ్చి తెలంగాణ పునర్నిర్మాణ యజ్ఞం చేస్తామని చెప్తున్నారంటే వెయ్యేండ్లు అయినా బీఆర్ఎస్ పార్టీ మారదని తేల్చిచెప్పారు.

మిగతా 2లో..



## త్రిస్సూర్ బాణసంచా పరిశ్రమలో పేలుడు

**13 మంది మృతి..30 మంది గాయాలు**

తిరువనంతపురం(జనంసాక్షి):కేరళ త్రిస్సూర్‌లోని ఓ బాణసంచా పరిశ్రమలో భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 13 మంది మృతి చెందగా.. 30 మంది గాయపడ్డారు. వీరిలో పలువురి పరిస్థితి విషమంగా ఉంది. పూరం వేడుక కోసం ముండతికోడ్‌లో నిల్వ ఉంచిన బాణసంచా కేంద్రాల్లో ఈ ప్రమాదం జరిగింది. స్థానికంగా పంటపొలాల్లో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన షెడ్‌లలో బాణసంచా తయారు చేస్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. అయితే, ఘటన సమయంలో మొత్తం అక్కడ ఎంతమంది కార్మికులు ఉన్నారనే విషయంపై స్పష్టత లేనప్పటికీ.. వారి కోసం తెప్పించిన ఆహార ప్యాకెట్ల ఆధారంగా దాదాపు 40 మంది

మిగతా 9లో..

## తెలంగాణకు ఎనిమిది కొత్త రైళ్లు

- కాచిగూడ, చర్లపల్లి, నాంపల్లి స్టేషన్ల నుంచి దేశంలోని పలు ప్రాంతాలకు వీక్లీ సర్వీసులు
- ప్రధాని మోదీ, రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్‌లకు కిషన్‌రెడ్డి కృతజ్ఞతలు



## అక్రమ కేసులు ఎదుర్కొనేందుకే ఢిల్లీ వెళ్లా..

**కావాలనే కేసీఆర్ సభరోజు పోటీగా సీఎం రేవంత్ సభ :హరీశ్**



హైదరాబాద్(జనంసాక్షి): బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ సూచన మేరకే ఢిల్లీ వెళ్లి లాయర్లను కలిసినట్లు మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. సీఎం పెట్టే అక్రమ కేసులను ఎదుర్కొనేందుకే అక్కడి లాయర్లతో మాట్లాడినట్లు చెప్పారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు.

మిగతా 2లో..




జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
22.04.2026

# చర్చలు విఫలం.. మోగిన సమ్మె సైరన్

జేఏసీ నేతలు చర్చ లు జరిపారు. అయితే, ప్రభుత్వానికి 4 వా రాల సమయం ఇవ్వాలని కమిటీ కోరింది. సమ్మెను విరమించుకోవాలని విజ్ఞప్తి చేసింది. కమిటీ ప్రతిపాదనను జేఏసీ అం గీకరించలేదు. చర్చలు కొలిక్కి రాకపోవ డంతో ఆర్టీసీ సంఘాలు సమ్మెకు వెళ్లను న్నాయి."మా సమస్యలను అధికారులకు వివరించాం. ఐఏఎస్ అధికారుల కమిటీ 4 వారాల గడువు కోరింది. మా డిమాండ్లు కొత్తవి కావు. గతంలో ఇచ్చిన హామీలే. మా మాట వింటే వినండి.. లేదంటే లేదని కమిటీ చెప్పింది. తప్పనిసరి పరిస్థితుల్లో సమ్మెకు వెళ్తున్నాం. 32 డిమాండ్లు పరిష్కా రమయ్యే వరకు సమ్మె కొనసాగిస్తాం" అని ఆర్టీసీ జేఏసీ ఛైర్మన్ వెంకన్న తెలి పారు.అంతకుముందు టీజీఎస్ఆర్టీసీ కార్మి కులు తలపెట్టిన సమ్మెను వెంటనే విరమిం చాలని వారికి తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. మీ సమస్యలపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని కార్మికులకు ఆయన స్ప ష్టం చేశారు. ఆర్టీసీని బలోపేతానికి తాము కృషి చేస్తున్నామని అన్నారు. కార్మికులు ప్రయాణికుల దృష్టిలో ఆలోచించాలన్నారు. సిఎం రేవంత్ రెడ్డి ప్రతి విషయంలోనూ సానుకూలంగా ఉన్నారని అన్నారు. ఇప్పటికిప్పుడు చర్చకు తాము సిద్ధమని ఆయన పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. తెలంగాణకు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళలకు ఫ్రీ బస్సు వద్దంటూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పేర్కొనడం బాధాకరమన్నారు. హైడ్రాను రద్దు చేస్తామంటే కబ్జాదారులకు మద్దతు ఇవ్వడమేనని మంత్రి పొన్నం అభిప్రాయపడ్డారు. జగిత్యాలలో సోమవారం బీఆర్ఎస్ పార్టీ భారీ సభను నిర్వహించింది. ఈ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణలో రానున్నది తమ ప్రభుత్వమేనని జోస్యం చెప్పారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే హైడ్రాను రద్దు చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం అమలు చేస్తున్న ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ పథకం మహాలక్ష్మీ వద్దని మాజీ సీఎం కేసీఆర్ పేర్కొనడం పట్ల పొన్నం తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఇదిలావుంటే రాష్ట్ర విభజనపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఎవరికీ మంచిది కాదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ మేరకు ఏపీ సీఎం చంద్రబాబుకు బహిరంగ లేఖ రాశారు. భాజపా, తెదేపా నేతలు, జనసేన అధినేత వ్యాఖ్యలు సముచితంగా లేవు. రాష్ట్ర విభజన అనుచితంగా జరిగినట్లు చేసే వ్యాఖ్యలు విద్వేషాలు రగిలించేలా ఉన్నాయి. మీరు చొరవ తీసుకుని నేతలకు సర్దిచెప్పాలి. విభజనపై ఎంపీ తేజస్వి వ్యాఖ్యల విషయమై స్పీకర్‌కు లేఖ రాయాలి. ఆ వ్యాఖ్యలను లోక్‌సభ రికార్డుల నుంచి తొలగించేలా చూడాలి. రెండు రాష్ట్రాలు పరస్పర సహకారంతో అభివృద్ధి పథంలో సాగడం తక్షణ అవసరం అని లేఖలో పొన్నం పేర్కొన్నారు. తన వినతిని అర్థం చేసుకుని తగిన విధంగా స్పందిస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు.

# కార్మికుల సమస్యలపై ప్రభుత్వం సానుకూలం

**ఉద్యోగులు విధులకు హాజరుకావాలి**

**తెలంగాణ ఆర్టీసీ వీసీ, ఎండి వై. నాగిరెడ్డి పిలుపు**

హైదరాబాద్(జనంసాక్షి):ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం అత్యంత సానుకూలంగా స్పందించిందని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ (ఎండి) వై. నాగిరెడ్డి తెలిపారు. కార్మికుల డిమాండ్లపై సమగ్రంగా చర్చించేందుకు ప్రభుత్వం ఇప్పటికే ఐఏఎస్ అధికారులతో కూడిన ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసిందని, ఈ కమిటీ మంగళవారం కార్మిక సంఘాల ప్రతినిధులతో సమావేశమై చర్చలు జరిపిందని ఆయన వివరించారు.?కార్మికులు కోరుతున్న డిమాండ్లలో కొన్ని ఆర్థికపరమైనవి, సంక్లిష్టమైన అంశాలు ఉన్నందున, వాటిని లోతుగా పరిశీలించి పరిష్కరించడానికి ప్రభుత్వానికి కనీసం నాలుగు వారాల సమయం పడుతుందని, ఈ మేరకు ప్రభుత్వం గడువు కోరినట్లు నాగిరెడ్డి పేర్కొన్నారు. సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. ?అయితే, కొన్ని సంఘాలు వాస్తవాలను విస్మరించి సమ్మెకు పిలుపునిస్తూ కార్మికులను తప్పుదోవ పట్టిస్తున్నాయని ఆయన ఆక్షేపించారు. ఇటువంటి ప్రలోభాలకు లోనుకాకుండా, సంస్థ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కార్మికులందరూ విధులకు హాజరై ప్రభుత్వానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ఆర్టీసీపైనే ఆధారపడి ప్రయాణించే దినసరి కూలీలు, చిరు ఉద్యోగులు, సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఉద్యోగిపై ఉందని, అందరూ బాధ్యతాయుతంగా విధుల్లో పాల్గొనాలని ఎండి నాగిరెడ్డి కోరారు.

# భూ వివాదాల పరిష్కారంలో తెలంగాణకు కొత్త దిశ

ప్రత్యేక భూధార్ నంబర్ కేటాయించామని వెల్లడించారు. రిజిస్ట్రేషన్‌కు సర్వే మ్యాప్ తప్పనిసరి చేస్తూ కొత్త నిబంధన ఉంటుందని స్పష్టం చేశారు. మంగళవారం ఖమ్మం జిల్లాలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. భూభారతి పోర్టల్ రైతులకు భద్రత, కుటుంబాలకు నమ్మకమని తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రెవెన్యూ సంస్కరణలు చేపట్టామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వివరించారు. ఐదు మండలాల్లో పైలట్‌గా భూభారతి అమలవుతోందని చెప్పుకొచ్చారు. ల్యాండ్, సర్వే, రిజిస్ట్రేషన్ విభాగాలు ఒకే ప్లాట్‌ఫామ్‌లోకి తీసుకొచ్చామని తెలిపారు. దేశానికి ఆదర్శంగా భూభారతి పోర్టల్ ఉంటుందని వ్యాఖ్యానించారు. కూసుమంచిలో చారిత్రాత్మకంగా తొలి నమోదు చేశామని వివరించారు. రైతు భూమి హక్కులకు ఓ స్పష్టత ఇచ్చామని.. సమస్యలు పరిష్కా రమవుతాయని చెప్పుకొచ్చారు. సర్వే మ్యాప్‌తో యాజమాన్యంపై ఎలాంటి సందేహం లేకుండా చర్యలు చేపట్టామని అన్నారు. ఆధునాతన టెక్నాలజీతో ఖచ్చితమైన భూసర్వేలు చేపడతామని.. దశలవారీగా రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

# ఉద్యోగుల బదిలీలకు పచ్చజెండా

నాలుగేళ్లుగా పని చేస్తున్న ఉద్యోగులను తప్పనిసరిగా బదిలీ చేయాలని నిర్ణయించింది.వచ్చే ఏడాది మే 31లోగా ఉద్యోగ విరమణ చేసేవారికి స్వచ్ఛందంగా కోరుకుంటే తప్ప బదిలీలు ఉండవు. ఒకే కేడర్‌లో 40శాతానికి మించి ఉద్యోగులను బదిలీ చేయకూడదని ప్రభుత్వం నిర్ణయించింది. బదిలీల్లో పలు కేటగిరీలకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు మార్గదర్శకాల్లో ప్రభుత్వం వెల్లడించింది. భార్యాభర్తలు, వితంతువు, వచ్చే ఏడాది మే 31 పదవీ విరమణ పొందేవారు, 70శాతానికి మించి వైకల్యం ఉన్నవారు, మానసిక వ్యాధులతో బాధపడుతున్న పిల్లలు ఉన్నవారు, క్యాన్సర్, న్యూరో సర్జరీ, మూత్రపిండాలు, కాలేయమార్పిడి, ఓపెన్ హార్ట్ సర్జరీ, ఎముకల టీబీ ఉన్న ఉద్యోగులకు బదిలీల్లో ప్రాధాన్యమిస్తారు.ప్రస్తుతం అప్రాధాన్య పోస్టుల్లో ఉన్న ఉద్యోగులను, ప్రాధాన్య స్థానంలోకి బదిలీ చేయాలని మార్గదర్శకాల్లో ప్రభుత్వం వెల్లడించింది. కఠినమైన ప్రాంతాల్లో సుదీర్ఘంగా పని చేస్తున్నవారికి కూడా ప్రాధాన్యమిస్తారు. భార్యాభర్తల కేటగిరీలో మూడేళ్ల నిబంధన వర్తించదు. వెబ్ కౌన్సిలింగ్ ద్వారా ఉద్యోగుల ఆప్షన్లను స్వీకరించి.. బదిలీలు చేయనున్నారు. విద్యాశాఖ, పోలీస్, వాణిజ్య పన్నులు, ఎక్సైజ్, రిజిస్ట్రేషన్లు, రవాణా, అటవీశాఖ విడివిడిగా ప్రత్యేక మార్గదర్శకాలను విడుదల చేస్తాయి. మే 1 నుంచి 7 వరకు ఉద్యోగ సంఘాలతో చర్చించి.. ఖాళీలు, కచ్చితంగా బదిలీ చేయాల్సిన ఉద్యోగుల వివరాలను వెల్లడిస్తారు. మే 8 నుంచి 15 వరకు ఉద్యోగుల నుంచి ఆప్షన్లను స్వీకరిస్తారు. ఉద్యోగి గరిష్ఠంగా 5 ప్రాంతాలను ఆప్షన్లుగా ఎంచుకోవచ్చు. మే 16 నుంచి 24 వరకు దరఖాస్తులు పరిశీలించి..25 నుంచి 31 వరకు ఉత్తర్వులు జారీ చేస్తారు.

# అమెరికా ఇరాన్ రెండో విడత చర్చలపై ఉత్కంఠ

ప్రాధాన్యత సంతరించుకున్నాయి.ఏదిఏమైనప్పటికీ శాంతి చర్చల విషయంలో ఇరుదేశాలు తమ పంతాన్ని వీడడం లేదు. ఒకవేళ నిర్ణీత గడువులోగా ఒప్పందం కుదరకపోతే బాంబు దాడులు చేస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే హెచ్చరించారు. "నిజానికి నేను బాంబు దాడులే జరుగుతాయని ఆశిస్తున్నాను. ఇలాంటి కఠినమైన ధోరణితోనే చర్చలకు వెళ్లడం సరైనదని నేను భావిస్తున్నాను. మేమంతా సిద్ధంగా ఉన్నాం. మా సైన్యం దాడులు చేయడానికి ఉత్సాహంగా ఎదురుచూస్తోంది" అని ట్రంప్ అన్నారు.ఒకవేళ తదుపరి రౌండ్ చర్చల్లో పురోగతి కనిపిస్తే కాల్పుల విరమణ గడువును పొడిగిస్తారా? అని విలేకరులు అడగగా, "నాకు అది ఇష్టం లేదు. మన దగ్గర అంత సమయం కూడా లేదు. ఇరాన్‌కు ఒక అవకాశం ఉంది. వారు చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలి" అని ట్రంప్ తేల్చిచెప్పారు. అయితే ట్రంప్ బెదిరింపులకు కౌంటర్‌గా, తమ వద్ద ఇంకా బయటపెట్టని కొత్త ఎత్తుగడలు ఎన్నో ఉన్నాయని ఇరాన్ పేర్కొనడం గమనార్హం.ఇరాన్‌తో చర్చలకు అమెరికా తరఫున జేడీ వాన్స్ ప్రాతినిధ్యం వహిస్తారని ఇప్పటికే వైట్‌హౌస్ ప్రకటించింది. అయితే ఇరాన్ మాత్రం ఇప్పటి వరకు తమ ప్రతినిధి ఎవరో స్పష్టం చేయలేదు.

**పాక్ ఆశాభావం**

మరోవైపు అమెరికా–ఇరాన్ మధ్య శాంతి చర్చల కోసం టెహ్రాన్? తన ప్రతినిధుల బృందాన్ని పంపుతుందని పాకిస్థాన్ అధికారులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఇస్లామాబాద్?లో భద్రతను కట్టుదిట్టం చేశారు. వేల సంఖ్యలో సిబ్బందిని మోహరించి, విమానాశ్రయ మార్గాల్లో గస్తీని పెంచారు. ఏప్రిల్? 11, 12 తేదీల్లో జరిగిన మొదటి రౌండ్ సమావేశాల కంటే, ఈసారి భద్రతా ఏర్పాట్లు మరింత కఠినంగా ఏర్పాటు చేశారు. ఒక వేళ చర్చలు సఫలమైతే, యూఎస్?–ఇరాన్? అగ్రనేతలు ఒప్పందంపై సంతకాలు చేయడానికి ఇస్లామాబాద్ వచ్చే అవకాశం ఉందని భద్రతా విశ్లేషకుడు సయ్యద్ మొహమ్మద్? అలీ అభిప్రాయపడ్డారు.

## బెదిరింపులకు భయపడం

టెహ్రాన్(జనంసాక్షి):పాకిస్థాన్ వేదికగా అమెరికా–ఇరాన్ మధ్య జరగాల్సిన రెండోవిడత చర్చలు జరుగుతాయా, లేదా అనేది ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. ఈక్రమంలో ఇరాన్ పార్లమెంటు స్పీకర్ మహమ్మద్ ఘాలిబఫ్ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తమపై బెదిరింపులకు పాల్పడుతున్న నేపథ్యంలో.. వారితో చర్చలకు అంగీకరించే ప్రసక్తే లేదని తేల్చిచెప్పేశారు. కాల్పుల విరమణ ఒప్పందం ఉల్లంఘనతో పాటు తమ నౌకల రాకపోకలపై దిగ్బంధనం విధించడంతో ట్రంప్ దౌత్య సంబంధాలను దెబ్బతీశారని ఘాలిబఫ్ ఆరోపించారు. టెహ్రాన్ లొంగిపోయేలా ఒత్తిడి చేసేందుకు, యుద్ధం తిరిగి ప్రారంభించడానికి ఈ చర్చలను ఓ సాకుగా చూపేందుకు ట్రంప్ ప్రయత్నిస్తున్నారన్నారు. అయితే బెదిరింపుల మధ్య జరిగే చర్చలను ఇరాన్ ఎప్పటికీ అంగీకరించదని స్పష్టంచేశారు. గత రెండు వారాలుగా యుద్ధంలో సరికొత్త వ్యూహాల అమలుకు ఇరాన్ ప్రణాళికలు రచిస్తోందని ఆయన హెచ్చరించారు.

**ఇస్లామాబాద్‌కు జేడీ వాన్స్..**

ఇరాన్‌తో చర్చల కోసం అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ మంగళవారం పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్‌కు వెళ్లనున్నట్లు తెలుస్తోంది. ఈమేరకు అమెరికా అధి కార వర్గాలను ఉటంకిస్తూ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. మరోవైపు ఇరాన్ చర్చల్లో పాల్గొనడంపై భిన్నమైన వాదనలు వినిపిస్తున్నాయి. అమెరికా దిగ్బంధనం ఎత్తివేసే వరకు చర్చల్లో పాల్గొనేది లేదని ఇరాన్‌కు చెందిన ఓ వర్గం పేర్కొన్నట్లు తెలుస్తోంది. చర్చల కోసం ఇరాన్ ప్రతినిధి బృందం మంగళవారం ఇస్లామాబాద్‌కు వెళ్లేందుకు సిద్ధమవుతుందని ఆ దేశానికి చెందిన మరో వర్గం వెల్లడించినట్లు మీడియాలో కథనాలు వస్తున్నాయి. ఇక, చర్చలకు వాన్స్ హాజరుకానున్న నేపథ్యంలో.. ఘాలిబఫ్ కూడా ఇందులో పాల్గొనే అవకాశం ఉన్నట్లు అవి వెల్లడించాయి.ఇరాన్ నాయకత్వంతో నేరుగా సంప్రదింపులు జరిపేందుకు తాను సిద్ధంగా ఉన్నానని ట్రంప్ సూచ నప్రాయంగా పేర్కొన్నారు. 'వారు కలవాలనుకుంటే.. మా దగ్గర చాలా సమర్థవంతమైన వ్యక్తులు ఉన్నారు. ఒకవేళ నేరుగా నన్నే కలవాలనుకున్నా నాకు ఎలాంటి అభ్యంతరం లేదు' అని ట్రంప్ ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. ఇక, చర్చల నేపథ్యంలో అమెరికా మాజీ సీఐఏ చీఫ్ డేవిడ్ హెచ్ పెట్రాయస్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరుదేశాల మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం పొడిగించే అవకాశం ఉందన్నారు.

**అమెరికా దిగ్బంధనాన్ని తప్పించుకొని.. ఇరాన్ జలాల్లోకి సూపర్ ట్యాంకర్**

హర్మూజ్ జలసంధి వద్ద ఇరాన్ నౌకల రాకపోకలపై అమెరికా కట్టుదిట్టమైన దిగ్బంధనాన్ని కొనసాగిస్తోంది. ఈ క్రమంలో ఓ కీలక పరిణామం చోటుచేసుకుంది. అమెరికా దిగ్బంధనాన్ని తప్పించుకొని ఇరాన్‌కు చెందిన ఓ సూపర్ ట్యాంకర్ తిరిగి తమ జలాల్లోకి చేరుకున్నట్లు తెలుస్తోంది.నౌకల ట్రాకింగ్ డేటా ప్రకారం.. 20 లక్షల బ్యారెళ్ల చమురుతో నిండిన ఈ సూపర్ ట్యాంకర్ మార్చిలో ఇరాన్ నుంచి ఇండోనేసియాకు బయలుదేరింది. రియూ ద్వీప సమూహానికి చేరుకున్నాక.. మరొక సూపర్ ట్యాంకర్‌లోకి ఆ చమురును బదిలీ చేసింది.

# చర్చలు తప్ప ఇరాన్‌కు మరో మార్గం లేదు: ట్రంప్

సామగ్రిని సమకూర్చుకుందన్నారు. తాను ఆదేశిస్తే ఇరాన్‌పై దాడులను తిరిగి ప్రారంభించడానికి సైన్యం సిద్ధంగా ఉందని ఓ వార్తాసంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ తెలిపారు.తదుపరి చర్చల్లో పురోగతి ఉంటే కాల్పుల విరమణ కొనసాగిస్తారా? అన్న ప్రశ్నకు బదులిస్తూ.. కాల్పుల విరమణను కొనసాగించాలని కోరుకోవడం లేదన్నారు. తమకు అంత సమయం కూడా లేదన్నారు. మరోవైపు కాల్పుల విరమణ గడువు మంగళవారమా? బుధ వారం అర్ధరాత్రితో ముగుస్తుందా? అన్న విషయంపై స్పష్టత లేదు.

**ఇరాన్ చమురు గమ్యస్థానం అమెరికానే:ట్రంప్**

అమెరికా– ఇరాన్ మధ్య రెండోవిడత చర్చలపై సందిగ్ధత కొనసాగుతోంది. ఈ క్రమంలో ఇరాన్ చమురుపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ట్రూత్ సోషల్ వేదికగా ఆసక్తికర పోస్టు పెట్టారు. ఆ దేశానికి చెందిన వందలాది చమురు నౌకలు అమెరికా వైపునకు వస్తున్నట్లు తెలిపారు. 'తమ చమురును అమెరికా తీసుకోవడానికి వీలుగా ఇరాన్ నాయకత్వమే నౌకలపై ఒత్తిడి తెచ్చింది. ఈ నౌకల గమ్యస్థానం టెక్సాస్, లూసియానా, అలాస్కా అయ్యే అవకాశం ఉంది' అని ట్రంప్ రాసుకొచ్చారు. అయితే, దీనికి సంబంధించిన పూర్తి వివరాలను ఆయన వెల్లడించలేదు. ఇరాన్‌తో యుద్ధంలో అమెరికా గెలవనుందని ట్రంప్ పేర్కొన్నారు. అదే సమయంలో యుద్ధంపై తప్పుడు కథనాలు రాస్తోన్న అమెరికాకు చెందిన కొన్ని వార్తా సంస్థలపై ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. అమెరికా సైనిక కార్యకలాపాలు చాలా బాగా సాగుతున్నాయంటూ ట్రూత్ సోషల్‌లో ఓ పోస్టు పెట్టారు. యూఎస్ దళాల పనితీరును అధ్యక్షుడు ప్రశంసించారు. ఒప్పందం కుదిరేవరకు ఇరాన్ నౌకల రాకపోకలపై దిగ్బంధనం కొనసాగుతోందని ఉద్ఘాటించారు. దిగ్బంధనంతో ఆ దేశానికి రోజుకు 500 మిలియన్ డాలర్లు నష్టమన్నారు. ఇదిలాఉండగా.. పాకిస్థాన్ వేదికగా తమతో చర్చలకు ఇరాన్ వస్తుందని ట్రంప్ ఆశాభావం వ్యక్తంచేశారు. ఒకవేళ చర్చలకు రాకపోతే వారు తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఓ ఇంటర్వ్యూలో హెచ్చరికలు చేశారు. ఇరాన్ తమతో ఒక ఒప్పందం కుదుర్చుకుని.. వారి దేశాన్ని తిరిగి అభివృద్ధి చేసుకుం టుందన్నారు. ఇరాన్ అణ్వాయుధాలు కలిగిఉండకూడదని ట్రంప్ పునరుద్ఘాటించారు.

# రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడం సమాఖ్య స్ఫూర్తికి దక్కిన విజయం

చెన్నై(జనంసాక్షి):మరోవైపు మహిళా రిజర్వేషన్లను నియోజక వర్గాల పునర్విభజనతో ముడిపెట్టడం ద్వారా బీజేపీ ఒక ప్రమాదకరమైన ఆట ఆడుతోందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మండిపడ్డారు. లోక్‌సభలో 131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడాన్ని ఆయన స్వాగతించారు. మంగళవారం తమిళనాడులోని వేళచ్చేరిలో జరిగిన ఎన్నికల ర్యాలీలో ఖర్గే మాట్లాడుతూ, రాజ్యాంగ సవరణ బిల్లు–2026పై చర్చించేందుకు అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించడానికి కేంద్రం నిరాక రించిందని ఆయన ఆరోపించారు.'ఈ బిల్లుకు వ్యతిరే కంగా మొదట గళమెత్తింది తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్. ఎందుకంటే ఇది ప్రజలకు, దక్షిణాది రాష్ట్రాలకు వ్యతిరేకమైనది అంటూ ఆయన బిల్లు ప్రతులను చింపి తగలబెట్టారు. చివరకి లోక్‌సభలో ఆ బిల్లు వీగిపోయింది. ఇది దేశంలోని ప్రతి పౌరుడి విజ యం. సమాఖ్య స్ఫూర్తికి, న్యాయానికి దక్కిన విజయం. పంచాయతీలు, స్థానిక సంస్థల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించింది కాంగ్రెస్. కనుక అది కాంగ్రెస్ విజయమే తప్ప ప్రధాని మోదీది కాదు' అని మల్లికార్జున ఖర్గే అన్నారు.నియోజక వర్గాల పునర్విభజన ప్రక్రియను దేశాన్ని వంచించడంగా ఖర్గే అభివర్ణించారు. "2023లోనే మహిళా రిజర్వేషన్ బిల్లును మనం ఏకగ్రీవంగా ఆమో దించాం. మరి ప్రధాని మోదీ దానిని ఎందుకు అమలు చేయలేదు? 30 నెలలపాటు దానిని ఆయన కోల్డ్ స్టోరేజీలో పెట్టారు. వాస్తవానికి మహిళా రిజర్వేషన్లను అమలు చేయాలని నేను ప్రధాని మోదీకి, రిజిజుకు 3సార్లు లేఖలు రాశాను. చివరకు దీనిపై చర్చలకు అఖిలపక్ష సమావేశం కోరితే, దానికి బదులుగా విడివిడిగా పిలిచారు. ఇది దేశాన్ని మోసం చేయడమే" అని ఖర్గే విమర్శించారు. మోదీ సర్కార్ ప్రవేశపెట్టిన రాజ్యాంగ బిల్లుకు అనుకూలంగా 298 ఓట్లు, వ్యతిరేకంగా 230 ఓట్లు వచ్చాయి. దీనితో అవసరమైన మూడింట రెండు వంతుల మెజారిటీ లభించక బిల్లు వీగిపోయింది. ఈ నేపథ్యంలో సదరు బిల్లుకు అనుబంధంగా ఉన్న డీలిమిటేషన్ బిల్లు, కేంద్ర పాలిత ప్రాంతాల చట్టాల బిల్లుతో ముందుకు వెళ్లకూడదని ప్రభుత్వం నిర్ణయించింది. వాస్తవానికి లోక్?సభ స్థానా ల సంఖ్యను 543 నుంచి 816కు పెంచడంతోపాటు, మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించడమే లక్ష్యంగా ఎన్‌డీఏ సర్కార్ ఈ బిల్లును ప్రతిపాదించింది.

# తెలంగాణకు ఎనిమిది కొత్త రైళ్లు..

న్యూఢిల్లీ(జనంసాక్షి):ప్రయాణికుల సౌకర్యాన్ని మెరుగు పరిచేందుకు రైల్వే మంత్రిత్వశాఖ తెలంగాణకు ఎనిమిది కొత్త రైళ్లను ప్రకటించింది. హైదరాబాద్‌లోని కాచిగూడ, చర్లపల్లి, నాంపల్లి స్టేషన్ల నుంచి దేశంలోని పలు ప్రాంతాలకు సర్వీసులందించేలా ఈ నూతన వీక్లీ ప్రత్యేక రైళ్లకు ఆమోదం తెలిపింది. ఈ విషయాన్ని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు. ఈ వారాంతపు ప్రత్యేక రైళ్లు హైదరాబాద్ నుంచి తిరుపతి, తిరుచా నూరు, భువనేశ్వర్, జైపూర్, శ్రీ గంగానగర్ వంటి ముఖ్య మైన గమ్యస్థానాలకు కనెక్టివిటీని పెంచుతాయని, దీంతో ప్రయాణం మరింత సులువవుతుందని పేర్కొన్నారు. తెలంగాణలో రైల్వే మౌలిక సదుపాయాలను, కనెక్టివిటీని బలోపేతం చేసే దిశగా సహకారం అందిస్తోన్న ప్రధాని నరేంద్ర మోదీ, రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్‌లకు కిషన్ రెడ్డి కృతజ్ఞతలు తెలుపుతూ రైళ్ల వివరాలను 'ఎక్స్'లో పోస్టు చేశారు.

**అధికారంలోకి వస్తే ఉమ్మడి పౌర స్మృతిని అమలు చేస్తాం – యువతకు ప్రతిభ ఆధారంగా ప్రతీ సంవత్సరం లక్ష ఉద్యోగాలు:అమిత్ షా**

కోల్‌కతా(జనంసాక్షి):బంగాల్‌లో బీజేపీ అధికారంలోకి వస్తే ఉమ్మడి పౌర స్మృతిని అమలు చేస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అన్నారు. కుల్టీలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన అమిత్ షా, ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల్లోనే జఅఅని అమలు చేస్తామని హామీ ఇచ్చారు. తద్వారా బంగాల్‌లోని పౌరులందరికీ సమానమైన చట్టపరమైన రక్షణలు, హక్కులు లభిస్తాయన్నారు. నాలుగు పెళ్లిళ్లపై బీజేపీ ప్రభుత్వం నిషేధం విధిస్తుందన్నారు. టీఎంసీ ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం కొన్ని వర్గాలను సంతృప్తి పరుస్తోందని విమర్శించారు. బీజేపీ మాత్రం అందరికీ న్యాయం అనే సూత్రంతో ముందుకెళ్తున్నట్లు కేంద్రమంత్రి వెల్లడించారు. ఎన్నికల్లో బీజేపీ గెలిస్తే ప్రతిభ ఆధారంగా యువతకు ప్రతి సంవత్సరం లక్ష ఉద్యోగాలు కల్పిస్తామని అమిత్ షా హామీ– బంగాల్?లో అధికారంలోకి వస్తే ఉమ్మడి పౌర స్మృతిని అమలు చేస్తామని వెల్లడించారు. బంగాల్‌లో తొలి విడత ఎన్నికలు సమీపించిన వేళ అధికార టీఎంసీపై విరుచుకుపడ్డారు కేంద్ర హోం మంత్రి అమిత్ షా. తాము రామమందిరం నిర్మిస్తే, మమతా బెనర్జీ సన్నిహితుడు బాబ్రీ మసీద్? నిర్మిస్తున్నాడని దుయ్యబట్టారు. బంగాల్ భారత్‌లోనే అంతర్భాగమని, బాబ్రీ మసీద్‌ను ఎవరు నిర్మిస్తున్నా అంగీకరించేది లేదని తేల్చి చెప్పారు. రాష్ట్రాన్ని చొరబాటుదారుల రహితంగా మార్చేందుకు బంగాల్ అసెంబ్లీ ఎన్నికలు ప్రజలకు లభించిన ఒక అవకాశమని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. ఎన్నికల్లో బీజేపీ గెలిస్తే ప్రతిభ ఆధారంగా యువతకు ప్రతి సంవత్సరం లక్ష ఉద్యోగాలు కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. సల్?బోని, పశ్చిమ బర్ధమాన్‌లోని కుల్టీలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న అమిత్? షా ఈ మేరకు వ్యాఖ్యానించారు.

'భవిష్యత్తులో మేనల్లుడిని సీఎం చేయడమే దీదీ ఏకైక లక్ష్యం'

మమతా బెనర్జీ జీవితంలో ఏకైక లక్ష్యం తన మేనల్లుడు అభిషేక్ బెనర్జీని భవిష్యత్తులో బంగాల్ ముఖ్యమంత్రిని చేయడమేనని అమిత్? షా ఆరోపించారు. అయితే, తన

# జీవన్ రెడ్డి పచ్చి తెలంగాణ వ్యతిరేకి

మేధావులు, విద్యావేత్తలు బీఆర్ఎస్ ఆలోచన విధానం ఎలా ఉంటుందో అర్థం చేసుకోవాలన్నారు. జీవన్ రెడ్డి పచ్చి తెలంగాణ వ్యతిరేకి అని గుర్తు చేశారు. తెలంగాణ కోసం ఉద్యమ నాయకత్వం రెండు సార్లు పదవులకు రాజీనామా చేసినప్పుడు తనకు వైఎస్ నాయకత్వం ఉంటే చాలు తెలంగాణ ఎందుకంటూ ప్రశ్నించిన వ్యక్తి.. ఉద్యమ నాయకత్వంపై రెండుసార్లు ఉప ఎన్నికల్లో పోటీ చేసిన వ్యక్తి అని గుర్తు చేశారు. జగిత్యాల సభలో తెలంగాణ కోసం ఉరిమే ఉత్సాహంతో పోరాడిన ఉద్యమకారుల గురించి ఒక్క మాట మాట్లాడలేదని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమకారులు భిక్షాటన చేసే దుస్థితికి వచ్చారని ఆందోళన వ్యక్తం చేశారు.జగిత్యాల బహిరంగ సభలో కేంద్ర ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ నాయకత్వం పల్లెత్తు మాట కూడా అనకపోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. జాతీయ పార్టీగా చెప్పుకుంటూ లోక్ సభలో మహిళా బిల్లు వీగిపోవడం, డీలిమిటేషన్ బిల్లు, జనగణనపై ఒక్కమాట మాట్లాడలేదన్నారు. బీఆర్ఎస్ పార్టీలో ఆడబిడ్డలకు ఎప్పుడూ గౌరవం ఉండదని, అందుకే మహిళా కోటా బిల్లు వీగిపోయినా ఒక్క మాట మాట్లాడలేదన్నారు. తమ ఓటమికి ప్రజలకే కారణమని ఇప్పటికీ బ్లేమ్ చేస్తున్నారని మండిపడ్డారు.రాష్ట్రంలో అధికార, ప్రధాన ప్రతిపక్షాలు ఒకే రోజు భారీ బహిరంగ సభలు పెట్టి తూ కిత్నా అంటే.. అంటే మై కిత్నా అంటూ బలప్రదర్శనకు దిగుతున్నాయి తప్పితే ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. బీఆర్ఎస్ ఉత్తి కథలు చెప్తే.. కాంగ్రెస్ పార్టీ పిట్టకథలు చెప్పిందన్నారు. పార్టీల సెంట్రిక్ గా కాకుండా ప్రజల సెంట్రిక్ గా రాజకీయ నాయకత్వం ఉండాలని, అందుకే తాము కొత్త రాజకీయ శక్తిగా ఈనెల 25న వస్తున్నామని తెలిపారు. ప్రజల కష్టాలు తీర్చేందుకు ఒక ఆడబిడ్డగా తాను ప్రయత్నం చేస్తున్నానని తెలిపారు. ప్రజలంతా తరలివచ్చి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. సమస్య ఉంటే దానిని పరిష్కరించే వరకు పోరాడేందుకు తాము రాజకీయాల్లోకి వస్తున్నామని తెలిపారు. గుంట నక్క ఆర్ఎస్ఎస్ పెద్దలను కలవడానికి ఢిల్లీ వెళ్లారని గుంపుమేస్త్రీ అంటున్నారని.. ఆర్ఎస్ఎస్ పెద్దలను కలవడానికి బీఆర్ఎస్ నాయకుడు వెళ్తే ముఖ్యమంత్రిగా ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత మీపై లేదా అని ప్రశ్నించారు. కాళేశ్వరం కేసులో ఏదో జరగబోతుందని కోర్టు తీర్పులను ప్రభావితం చేసేలా సీఎం మాట్లాడుతున్నారని అన్నారు. రాజ్యాంగాన్ని, రాజ్యాంగబద్ధ సంస్థలను తక్కువ చేసేలా సీఎం మాట్లాడారని అన్నారు. కోర్టులపై తనకు గౌరవం ఉందని, కానీ ఫలానా కేసులో ఇలాంటి తీర్పు రాబోతుందని ముఖ్యమంత్రి చెప్పడం ఏమిటని నిలదీశారు. ఢిల్లీలో గుంటనక్క ఎవరిని కలిశారో చెప్పాలా అంటూ ఆయనతో సీఎం డీల్ మాట్లాడుకుంటున్నారని అన్నారు.తెలంగాణలో ప్రతిపక్షం లేకుండా చేయడానికి రేవంత్ రెడ్డి ఎవరని ప్రశ్నించారు. ఎవరు ప్రతిపక్షంలో ఉండాలో, ఎవరు పాలకపక్షంలో ఉండాలో డిసైడ్ చేయాల్సింది ప్రజలు కదా ప్రశ్నించారు. పదేళ్లు తానే సీఎంగా ఉంటానని ఎలా చెప్తారని.. కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందని ప్రజలు రెండోసారి ఓట్లేస్తారని ప్రశ్నించారు. సీజన్ మొత్తం అయిపోయిన తర్వాత కూడా సగం మందికి రైతుభరోసా ఇవ్వలేదని, హైడ్రా పేరుతో పేదల ఇండ్లు కూల్చేస్తున్నారని, కుమ్మెర జాతరలో రెండు నెలల పాప చనిపోయినా మాట్లాడలేదని.. ఒక్క ఉద్యోగమైనా ఇచ్చారా, జాబ్ క్యాలెండర్ ఇచ్చారని మీరు మళ్లీ అధికారంలోకి వస్తారా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రజల విషయంలో ఏ లెక్కలేని తనం ప్రదర్శిస్తుందో అదే లెక్కలేని తనం కాంగ్రెస్ ప్రదర్శిస్తుందని అన్నారు. ఆర్టీసీ కార్మికులంటే లెక్కలేనితనంతో ప్రభుత్వం వ్యవహరిస్తోంది.. ఆర్టీసీలో కార్మికులు లేకుండా చేసి సంస్థను ప్రైవేట్ పరం చేయాలని చూస్తున్నారని అన్నారు. ఆర్టీసీ కార్మికుల సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని అన్నారు. ఈనెల 25న తెలంగాణ రాజకీయాల్లోకి నూతన రాజకీయ శక్తిగా వస్తున్నామని, ప్రజలందరికీ ఈ వేదిక నుంచి ఆహ్వానం పలుకుతున్నామని చెప్పారు. ఈ వేదిక నుంచి ఆహ్వానం పలుకుతున్నామని చెప్పారు. పార్టీ ఆవిర్భావ సభకు సిరిసిల్ల నుంచి పార్టీ కార్యకర్తలు ఈరోజు పాదయాత్రగా బయల్దేరారని తెలిపారు. తమ పార్టీ ఆవిర్భావ సభకు రాష్ట్రం నలుమూలల నుంచి తరలివచ్చే క్యాడర్ వాహనాలకు ఎలాంటి ఎలాంటి ఇబ్బంది కలిగించొద్దని పోలీసులు, అధికార యంత్రాంగాన్ని కోరారు. సమ్మెకు దిగిన ఆర్టిజన్లను బెదిరించి విధుల్లో చేరేలా ఒత్తిడి చేశారని అన్నారు. ప్రజలందరూ సమస్యల్లో ఉంటే అధికార, ప్రతిపక్షాలు రాజకీయాలు చేయడానికే ప్రాధాన్యత ఇస్తున్నాయని అన్నారు. కార్మికులంటే ఈ ప్రభుత్వానికి లెక్కలేదన్నారు. ఆర్టీసీని ప్రైవేటుపరం చేసే కుట్రలను అడ్డుకుంటామన్నారు. వెంటనే ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు.

# అక్రమ కేసులు ఎదుర్కొనేందుకే ఢిల్లీ వెళ్లా..

కాళేశ్వరం కేసులపై సీనియర్ లాయర్లతో చర్చించేం దుకు వెళ్లినట్లు చెప్పారు. ఓటుకు నోటు కేసు కూడా రేపు సుప్రీంకోర్టులో విచారణకు రానుంది. ఆ కేసు గురించి కూడా న్యాయవాదులతో చర్చించాం అన్నారు. ఈ కేసులో అప్పటి ముఖ్యమంత్రి, హోం మంత్రి కూడా ఇంప్లీడ్ అయ్యారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక హోంశాఖ తరఫున అనామక లాయర్‌ను పెట్టారు. నిందితుల తరఫున పేరు మోసిన లాయర్ ముకుల్ రోహత్గీని పెట్టుకున్నారు. రేపటి విచారణలో ముద్దాయిగా ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉన్నారు. గత నాలుగున్నరేళ్లుగా ఆయన స్టే మీద ఉన్నారు. రేవంత్‌రెడ్డి దిల్లీలో రాత్రి రాహుల్‌గాంధీతో, ఉదయం భాజపా వాళ్లతో తిరిగారు. కేసీఆర్ నిన్న బయటికి వచ్చినందుకే రెండో విడత రైతు భరోసా విడుదల చేశారు. పంట పెట్టుబడిగా ఇవ్వాల్సింది.. పంట చేతికి వచ్చాక వేశారు. కాళేశ్వరం మొత్తం కూలిపోయిందని ఇన్నాళ్లు దుష్ప్రచారం చేశారని హరీశ్‌రావు అన్నారు. నేను ఢిల్లీ వెళ్తే సీఎంవో నుంచి లీకులు ఇచ్చారు. విషయం లేనివారే ఇలాంటి ప్రచారాలు చేస్తారు. నా ఢిల్లీ పర్యటనలో ఎలాంటి దాపరికం లేదు. శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచే ఢిల్లీకి వెళ్లా. ఫిరాయింపుల కేసుపై చర్చించేందుకే ఢిల్లీ వెళ్లాం' అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ కుట్రలను ఎదుర్కోవడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు మాజీ మంత్రి హరీశ్ రావు వెల్లడించారు.జగిత్యాలలో బీఆర్ఎస్ సభ సమయానికే కాంగ్రెస్ సభ పెట్టడంపై మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శలు గుప్పించారు. పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్నట్లుందని సెటైర్లు వేశారు. కేసీఆర్ స్థాయి ఏంటో, రేవంత్ స్థాయి ఏంటో ప్రజలకు తెలుసన్నారు. తెలంగాణ ప్రజలు కేసీఆర్ వైపే ఉన్నారన్నారు. జగిత్యాల సభలో కేసీఆర్ హుందాగా మాట్లాడారని తెలిపారు. నిన్నటి సభలో రేవంత్ పేరును కేసీఆర్ లేవనెత్తారా అని ప్రశ్నించారు. కానీ రేవంత్ పదేపదే క ఎసిఆర్ పేరు ఎత్తడం, ఆయనకున్న భయాన్ని గుర్తు చేసిందన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రేవంత్ ఇప్పటికైనా హుందాగా మాట్లాడితే వచ్చే ఎన్నికల్లో కనీసం డిపాజిట్లయినా దక్కుతాయని మాజీ మంత్రి హితవుపలికారు. మిగిలిన రెండున్నరేళ్లయినా మంచి పాలన అందించాలని సూచించారు.కేసీఆర్ సభకు పోటీగా సీఎం రేవంత్ రెడ్డి నిన్న సభ పెట్టి తన కురచ బుద్ధి బయట పెట్టుకున్నాడని విమర్శించారు. జగిత్యాలలో కేసీఆర్ సభను ముందుగానే నిర్ణయించామని.. కానీ సంకుచిత మనస్తత్వంతో రేవంత్ రెడ్డి పోటీగా సభ పెట్టారని అన్నారు. కేసీఆర్ మాట్లాడే సమయానికి మైక్ పట్టుకున్నాడని విమర్శించారు. పులిని చూసి నక్క వాత పెట్టుకున్నట్లుగా రేవంత్ రెడ్డి తీరు ఉందని ఎద్దేవా చేశారు. సోషల్‌మీడియాలో కేసీఆర్ ప్రసంగాన్ని 36లక్షల మంది లైవ్ చూశారని హరీశ్‌రావు తెలిపారు. కానీ రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని కనీసం 4 లక్షల మంది కూడా చూడలేదని అన్నారు.

**రాష్ట్ర విభజనపై అనుచిత వ్యాఖ్యలు..**

# మీ కూటమి నాయకుల వ్యాఖ్యలు సరికాదు

- **మీరు చొరవ తీసుకుని నేతలకు సర్దిచెప్పాలి**
- **ఏపీ సీఎం చంద్రబాబుకు మంత్రి పొన్నం లేఖ**

హైదరాబాద్(జనంసాక్షి):

రాష్ట్ర విభజనపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఎవరికీ మంచిది కాదని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ మేరకు ఏపీ సీఎం చంద్రబాబుకు బహిరంగ లేఖ రాశారు. "భాజపా, తెదేపా నేతలు, జనసేన అధినేత వ్యాఖ్యలు సముచితంగా లేవు. రాష్ట్ర విభజన అనుచితంగా జరిగినట్లు చేసే వ్యాఖ్యలు విద్వేషాలు రగిలించేలా ఉన్నాయి. మీరు చొరవ తీసుకుని నేతలకు సర్దిచెప్పాలి. విభజనపై ఎంపీ తేజస్వి వ్యాఖ్యల విషయమై స్పీకర్‌కు లేఖ రాయాలి. ఆ వ్యాఖ్యలను లోక్‌సభ రికార్డుల నుంచి తొలగించేలా చూడాలి. రెండు రాష్ట్రాలు పరస్పర సహకారంతో అభివృద్ధి పథంలో సాగడం తక్షణ అవసరం" అని లేఖలో పొన్నం పేర్కొన్నారు. తన వినతిని అర్థం చేసుకుని తగిన విధంగా స్పందిస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు.

# తెలంగాణకు 8 కొత్త రైళ్లు



హైదరాబాద్, ఏప్రిల్ 21 (జనంసాక్షి) : రైల్వే మంత్రిత్వ శాఖ తెలంగాణకు ఎనిమిది కొత్త రైళ్లను ప్రకటించింది. హైదరాబాద్‌లోని కాచిగూడ, చర్లపల్లి, నాంపల్లి స్టేషన్ల నుంచి దేశంలోని పలు ప్రాంతాలకు కనెక్టివిటీ పెంచేలా ఈ కొత్త వీక్లీ ఎక్స్‌ప్రెస్‌లకు కేంద్ర రైల్వే శాఖ ఆమోదం తెలిపింది. హైదరాబాద్ నుంచి ఈ వీక్లీ ఎక్స్‌ప్రెస్‌లు భువనేశ్వర్, తిరుచానూరు, తిరుపతి, శ్రీ గంగానగర్, జైపూర్ వంటి ముఖ్యమైన నగరాలకు కనెక్టివిటీని పెంచుతాయని, దీంతో ప్రయాణం మరింత సులభతరం అవుతుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. కాగా, ఈ రైళ్లు మే నుంచి జూలై మధ్య దశల వారీగా ప్రారంభం అవుతాయి. రైళ్లన్నీ వారానికి ఒకసారి నడుస్తాయి. కాగా, తెలంగాణకు ఎనిమిది రైళ్లను కేటాయించినందుకు ప్రధాని మోదీకి, రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌లకు కిషన్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు.

# గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊతమివ్వాలి

- ఉపాధి హామీని మరింతగా విస్తరించాలి
- ఎక్స్ వేదికగా జగన్ పోస్ట్

అమరావతి, ఏప్రిల్ 21 (జనంసాక్షి) : గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ప్రభుత్వ మద్దతు క్రమంగా తగ్గిపోతుందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.. గ్రామీణ ప్రజలకు కీలకంగా ఉపయోగపడేజాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంను నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపిస్తూ ఎక్స్ వేదికగా స్పందించారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావాలంటే ఎంజీఎన్ఆర్ఈజీఏ పథకం సమర్థవంతంగా అమలు కావడం అత్యంత కీలకమని జగన్ పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజల చేతిలో ఖర్చు చేయగలిగే ఆదాయం పెరుగుతుందని, దాంతో గ్రామీణ మార్కెట్లలో వినియోగం పెరిగి ఆర్థిక చలనం వస్తుందని వివరించారు. ఎక్కువగా ఖర్చు చేసే వర్గాల చేతిలో డబ్బు ఉంటే గ్రామీణ ఆదాయ వినియోగం పెరుగుతుందని, అది మొత్తం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మేలు చేస్తుందని అన్నారు వైఎస్ జగన్. గతంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎంజీఎన్ఆర్ఈజీఏ అమలులో దేశవ్యాప్తంగా అగ్రగామి రాష్ట్రంగా గుర్తింపు పొందిందని గుర్తు చేశారు. అయితే, గత రెండేళ్లుగా టీడీపీ కూటమి ప్రభుత్వ హయాంలో ఈ పథకం పనితీరు తీవ్రంగా పడిపోయిందని జగన్ విమర్శించారు. లేబర్ బ్జడెట్, పని చేసిన కుటుంబాల సంఖ్య, ఖర్చు చేసిన నిధులు వంటి అన్ని అంశాల్లో గణనీయమైన తగ్గుదల కనిపిస్తోందని ఆరోపించారు. గత రెండేళ్లలో జీఎస్టీ, సేల్స్ ట్యాక్స్ వృద్ధి రేట్లు కూడా తగ్గాయని జగన్ తెలిపారు. ఇది ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోయిందనే సంకేతమని అన్నారు. ప్రజల చేతిలో డబ్బు లేకపోవడంతో డిమాండ్ పడిపోతుందని, దాని ప్రభావం వ్యాపార రంగంపై కూడా పడుతోందని చెప్పారు. ప్రజల సమస్యలపై దృష్టి పెట్టాల్సిన ప్రభుత్వం విఫలమవుతోందని దుయ్యబట్టారు.. అవినీతి ఆరోపణలు, సంపద కూడబెట్టాలనే అధిక ఆశలతో ప్రభుత్వం దారి తప్పుతోందని విమర్శించారు.

### ఉపాధి హామీలో అవినీతిని బయట పెట్టినందుకు

# వార్డు సభ్యునిపై దాడి

**కలెక్టర్ కార్యాలయంలో ఏవోకు ఫిర్యాదు**



నిర్మల్ ఏప్రిల్21 (జనం సాక్షి) : ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న అవినీతిని అరికట్టాలని ఫిర్యాదు చేసినందుకు గ్రామపంచాయతీ వార్డు సభ్యుడు పుట్టి సాగర్ పై పలువురు దాడి చేసిన ఘటన లక్ష్మణ చందా మండలంలోని వడ్యాల్ లో చోటు చేసుకున్నది. అదే గ్రామానికి చెందిన పలువురు ఉపాధి హామీ పనికి రాకుండానే ఉపాధి హామీలు డబ్బులు తీసుకుంటున్నరని, ఉపాధి హామీ పనిలో అవకతవకలు జరుగుతున్నట్లు ఆరోపిస్తూ ఇటీవలే కలెక్టర్ కి గ్రీవెన్స్ లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో 10 రోజుల క్రితం ఫిర్యాదు చేయడం జరిగింది. ఆ ఫిర్యాదు నువ్వే చేయించావని ఆరోపిస్తూ వార్డు సభ్యుడు పుట్టి సాగర్ పై ప్రణాళిక బద్దంగా పలువురు చొక్కా చింపి దాడి చేశారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు డాకూరి తిరుపతి అన్నారు.పుట్టి సాగర్ పై దాడి చేసిన వారిని అరెస్టు చేసి, కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో ఏవో కి పిర్యాదు చేసినట్లు తెలిపారు.ఉపాధి హామీ పథకం లో అవకతవకలు జరుగుతున్న డీఆర్డీఓ పీడీ అధికారి విజయలక్ష్మి ఎలాంటి చర్యలు తీసుకోలేదని వెంటనే ఆమెను సస్పెండ్ చేసి పూర్తి స్థాయి విచారణ జరపాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం నూతన్ కుమార్, జిల్లా అధ్యక్షులు డాకూర్ తిరుపతి, జిల్లా ఉపాధ్యక్షులు బర్కుంట గంగారం మరియు బాధిత వ్యవసాయ కూలీ పుట్టి సాగర్ పాల్గొన్నారు.

### కల్వకుంట్ల కవిత పార్టీ ఆవిర్భావ సభకు

# సిరిసిల్ల నుంచి పాదయాత్రగా..

**25న ఉదయం మునీరాబాద్ అద్వయ కన్వెన్షన్‌కు చేరుకోనున్న నాయకులు**



సిరిసిల్ల (జనంసాక్షి) : తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఈనెల 25న రాజకీయ పార్టీ ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో ఆమె అభిమానులు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం నుంచి మంగళవారం పాదయాత్ర ప్రారంభించారు. తెలంగాణ జాగృతి నాయకులు వినయ్, సతీశ్ ఆధ్వర్యంలో వంద మంది నాయకులు మంగళవారం ఉదయం సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తా నుంచి పాదయాత్ర ప్రారంభించారు. మంగళవారం రాత్రికి వీరి యాత్ర సిద్దిపేట జిల్లా కేంద్రానికి చేరుకుంటుంది.. సిద్దిపేటలో రాత్రి బస చేసి బుధవారం ఉదయం స్థానిక నాయకులతో కలిసి పాదయాత్ర కొనసాగిస్తారు.. శనివారం ఉదయం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని మునీరాబాద్ లో గల అద్వయ కన్వెన్షన్ సెంటర్ కు చేరుకొని పార్టీ ఆవిర్భావ సభలో పాల్గొంటారు.

## తెలంగాణ జాగృతిలో ఫార్వర్డ్ బ్లాక్ సీనియర్ నేత ప్రసాద్ చేరిక




హైదరాబాద్ (జనంసాక్షి) : ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, నేషనల్ కౌన్సిల్ మెంబర్ ఆర్ వీ ఆర్ ప్రసాద్ తన అనుచరులతో కలిసి తెలంగాణ జాగృతిలో చేరారు. బంజారాహిల్స్ లోని జాగృతి కార్యాలయంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆయనకు కండువా కప్పి ఆహ్వానించారు. టీడీపీ మైనార్టీ సెల్ నాయకుడు సయ్యద్ మతీన్ అహ్మద్ తన అనుచరులతో కలిసి జాగృతిలో చేరారు.

# మొక్కజొన్న రైతు బెంబేలు!



**నిర్మల్ జిల్లా కుబీర్ మండలంలో వరుస అగ్నిప్రమాదాలు**

- ఒకే మండలంలోనే 7 చోట్ల ఘటనలు.. 15 ఎకరాల్లో పంట దగ్ధం
- అధికారుల నిర్లక్ష్యమే శాపమా? అవగాహన కల్పించడంలో వైఫల్యమా?
- పెట్టుబడి రాక, అప్పులు తీరక రైతన్నల హాహాకారాలు

*కుబీర్, ఏప్రిల్ 21, (జనంసాక్షి): ఆరుగాలం కష్టపడి, కంటికి రెప్పలా కాపాడుకున్న పంట చేతికి వచ్చే వేళ.. ఆ రైతు ఆనందానికి అవధులు లేకుండా పోవాలి. కానీ, నిర్మల్ జిల్లా కుబీర్ మండలంలోని మొక్కజొన్న రైతుల పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. పండిన పంటను ఇంటికి చేర్చుకుందామనే లోపే అగ్నిదేవుడు పగబట్టినట్లు విరుచుకుపడుతున్నాడు. వరుసగా జరుగుతున్న అగ్నిప్రమాదాలు మండల రైతాంగాన్ని బెంబేలెత్తిస్తున్నాయి. అప్పులు తెచ్చి సాగు చేసిన పంట కళ్లముందే బూడిదవుతుంటే.. దిక్కుతోచని స్థితిలో రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు.*

కొద్ది రోజులుగా కుబీర్ మండలంలో అగ్ని ప్రమాదాల పరంపర కొనసాగుతోంది. కేవలం ఈ ఒక్క మండలంలోనే ఇప్పటివరకు ఏడు వేర్వేరు ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాలు సంభవించాయి. ఈ ప్రమాదాల్లో దాదాపు 15 ఎకరాల్లో సాగు చేసిన మొక్కజొన్న పంట పూర్తిగా దగ్ధమైపోయింది. ఎకరాకు వేల రూపాయల పెట్టుబడి పెట్టి, పంట కోతకు సిద్ధంగా ఉన్న సమయంలో ఇలా ప్రమాదాలు జరగడం రైతులకు కోలుకోలేని దెబ్బ తీస్తున్నాయి. పంట అవశేషాలను నిప్పు పెట్టే క్రమంలో తరచూ అగ్ని ప్రమాదాలు సంభవిస్తున్నాయి. నాణ్యమైన దిగుబడి రావాలంటే మొక్కజొన్న పంటను పూర్తిగా ఎండిపోయే వరకు చేనులోనే ఉంచాలి. ఈ సమయంలో మొక్కజొన్న చొప్ప (గడ్డి) అత్యంత సులభంగా నిప్పు అంటుకునే స్వభావాన్ని కలిగి ఉంటుంది. సమీపంలోని పొలాల్లో రైతులు తమ వ్యవసాయ వ్యర్థాలను కాల్చినప్పుడు, ఆ అగ్ని కీలలు గాలికి ఎగిరి వచ్చి ఈ ఎండు మొక్కజొన్న చేనుపై పడటం లేదా ప్రమాదవశాత్తు జరిగే అగ్ని ప్రమాదాల్లో క్షణాల్లో మంటలు వ్యాపించి ఎకరాల కొద్దీ పంటను బూడిద చేస్తున్నాయి. మండల వ్యాప్తంగా 15,200 ఎకరాల్లో మొక్కజొన్న, 10,120 ఎకరాల్లో జొన్న పంటలు సాగవుతున్నాయి. ఇంత భారీ స్థాయిలో సాగు జరుగుతున్నా.. రైతులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించడంలో అటు వ్యవసాయ అధికారులు, ఇటు అగ్నిమాపక శాఖ పూర్తిగా విఫలమయ్యాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రమాదం జరిగిన తర్వాత అధికారులు క్షేత్రస్థాయికి వచ్చి పరిశీలించి వెళ్లడం తప్ప.. ముందస్తుగా చేపట్టాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించిన దాఖలాలు లేవని స్థానికులు ఆరోపిస్తున్నారు.

### కొయ్యలకు నిప్పపెట్టొద్దు



గతంలో జరిగిన ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని రైతులకు అగ్ని ప్రమాదాల పట్ల అవగాహన కల్పించాము. నష్టపోయిన రైతు పొలాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించాము. నష్టపోయిన రైతుకు ఖచ్చితంగా నష్టపరిహారం అందుతుంది. మొక్కజొన్న హార్వెస్టింగ్ అయిపోయాక వాటి కొయ్యలను నిప్పు పెట్టకుండా ఉంచితే ఇలాంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా ఉంటాయి. తగిన జాగ్రత్తలు తీసుకొని, చొప్ప (గడ్డి) కుళ్ళిపోవడానికి సింగిల్ సూపర్ ఫాస్పేట్ లాంటివి చల్లుకుంటే మక్కలోని నత్రజని ఫాస్పరస్ మొత్తం మట్టిలోనే కలిసిపోతాయి. పొలంలో ఉన్న న్యూట్రియన్స్ అన్ని వచ్చే పంటకు అందుతాయి. ఇలాంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా ఇక నుంచి మక్కా కొయ్యలను నిప్పుపెట్టకుండా కాళీయ దున్నుకోవడం ద్వారా అగ్ని ప్రమాదాలను నివారించవచ్చు.

**- బి.సారిక, వ్యవసాయ అధికారిణి**



### ముందస్తు చర్యలేవి?

గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు గ్రామాల్లో దండోరా వేయించడం లేదా అవగాహన సదస్సులు నిర్వహించాల్సి ఉంది. పంట ఎండిన సమయంలో చుట్టుపక్కల నిప్పు పెట్టకుండా చూడటం, అగ్నిమాపక యంత్రాలను అందుబాటులో ఉంచడం వంటి చర్యలు చేపట్టకపోవడంపై విమర్శలు వస్తున్నాయి. ప్రస్తుతం నష్టపోయిన రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయారు. పెట్టుబడి కూడా వెనక్కి రాని పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా జిల్లా అధికారులు, వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు స్పందించి, బాధితులకు తక్షణమే నష్టపరిహారం అందించాలని, మిగిలిన రైతుల పంటలనైనా కాపాడేందుకు రక్షణ చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

### నష్టపరిహారం అందించి ఆదుకోవాలి



నాకున్న మూడు ఎకరాలలో మొక్కజొన్న పంటను సాగు చేశాను. ఎకరానికి 15వేల నుండి 20 వేల వరకు పెట్టుబడి పెట్టే పంట సాగుకు ఖర్చు చేశాను. పంట కోత కోసి కప్పులు వేసిన సమయంలో అగ్ని ప్రమాదం సంభవించి పంట మొ త్తం కాలి బూడిదయింది. అధికారులు క్షేత్రస్థా యిలో పరిశీలించి నష్టపరిహారం అందించి ఆదుకోవాలి.

**- పుప్పాల దత్తాత్రి**

# నకిలీ పత్తి విత్తనాల నిందితుల అరెస్టు




బెల్లంపల్లి, ఏప్రిల్ 21 (జనంసాక్షి) : బెల్లంపల్లి నియోజకవర్గం వేమనపల్లి మండలం నీల్వాయి పోలీసులు నకిలీ పత్తి విత్తనాల నిందితులను అరెస్టు చేసినట్లు జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం వేమనపల్లి మండలం ప్రాణహిత నది వద్ద ఆటోలో ప్రాణహిత నది ఒడ్డు నుంచి బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెలకు నకిలీ పత్తి విత్తనాలను డంపు చేస్తున్నారని సమాచారం రావడంతో నీల్వాయి పోలీస్ స్టేషన్ ఎస్సై కె జగదీశ్వర్ రెడ్డి, మండల అగ్రికల్చరల్ ఆఫీసర్, సోదారి వీరన్న, తన సిబ్బందితో కలిసి వెళ్లి వేమనపల్లి ప్రాణహిత నది ఒడ్డు వద్ద తనిఖీ చేయగా ఆటోలో నకిలీ పత్తి విత్తనాలు గుర్తించారు. ఆటోలో ఉన్న ముగ్గురు వ్యక్తులని విచారించగా వారు నెన్నెలకు చెందిన దుర్గం కృష్ణస్వామి, జంపాల భాస్కర్, దుర్గం దుర్గయ్య అని, ముగ్గురు కొనుగోలుదారులు వీటిని మహారాష్ట్రకు సిరోంచకు చెందిన కోల సాయి కిరణ్ వద్ద కొనుగోలు చేసుకొని వచ్చినారు అని తెలపడంతో వీరి వద్ద నుండి 40 కేజీల నకిలీ పత్తి విత్తనాలు స్వాధీనం చేసుకుని, వీరికి నకిలీ పత్తి విత్తనాలు అమ్మిన కోల సాయి కిరణ్ ను అదుపులోకి తీసుకొని అతని వద్ద గల 10 కిలోల నకిలీ పత్తి విత్తనాలను స్వాధీన పరుచుకున్నామన్నారు. నిందితులని అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరు పరిచ్చినట్లు ఏసీపీ వివరించారు. నకిలీ పత్తి విత్తనాలు వాడటం వల్ల భూమి యొక్క సారవంతం కోల్పోయి రానున్న రోజుల్లో పంట యొక్క దిగుబడి తగ్గే అవకాశాలున్నాయని, ఈ విత్తనాలు వాడటం వల్ల పర్యావరణంపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. గ్లైపోసిట్ నకిలీ విత్తనాలు వాడటం వల్ల రైతులకు చర్మ సంబంధిత వ్యాధులు కూడా వచ్చే అవకాశం ఉందన్నారు. రైతులు ప్రభుత్వం సరఫరా చేసే పత్తి విత్తనాలను వాడాలని, లైసెన్సు అనుమతి పొందిన ఫెర్టిలైజర్ దుకాణాల్లో మందులను తీసుకొని రసీదును తప్పకుండా తీసుకోవాలన్నారు. రైతులు దళారుల మాయమాటలు నమ్మి ఈ నకిలీ విత్తనాల బారి నుండి మోసపోకుండా ఉండాలని మా పోలీసు శాఖ ఆధ్వర్యంలో కూడా అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. గ్రామాల్లో ఎక్కడైనా నకిలీ పత్తి విత్తనాలు ఉన్నట్లుగాని, అమ్ముతున్నట్లుగాని సమాచారం తెలిస్తే పోలీసులకు తెలియజేయాలని వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని అన్నారు. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఉత్తర్వుల మేరకు జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్, చెన్నూర్ రూరల్ సీఐ ఆర్ కృష్ణ ఆదేశాలతో నకిలీ పత్తి విత్తనాలని పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన నీల్వాయి ఎస్సై కె జగదీశ్వర్ రెడ్డి, కోటపల్లి ఎస్సై ఎస్ రాజశేఖర్, సిబ్బంది జి సంతోష్, బి భరత్, హోం గార్డ్ సిహెచ్ బాపును అభినందించారు. ఈ కార్యక్రమంలో జైపూర్ ఏసిపి ఏ వెంకటేశ్వర్ , చెన్నూర్ రూరల్ సీఐ ఆర్ కృష్ణ, మండల వ్యవసాయ అధికారి సోదారి వీరన్న, నీల్వాయి ఎస్సై కె జగదీశ్వర్ రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# సీఎం ప్రజావాణిలో 396 దరఖాస్తులు

హైదరాబాద్ (జనంసాక్షి) : మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో మంగళవారం నిర్వహించిన 215వ సీఎం ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 396 దరఖాస్తులు అందాయి. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 135, రెవెన్యూ శాఖకు సంబంధించి 46, ఇందిరమ్మ ఇండ్ల కోసం 136, ప్రవాసి ప్రజావాణికి 02 దరఖాస్తులు వచ్చాయి. ఇతర శాఖలకు సంబంధించి 77 దరఖాస్తులు అందాయి. సీఎం ప్రజావాణి ఇంచార్జ్, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి దరఖాస్తులు స్వీకరించి ప్రజల సమస్యలు విని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పలు సమస్యలను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సూర్య ప్రకాష్, ఏ.సీ.పీ. ఉమేందర్, ఎన్. ఆర్. ఐ. సలహా మండలి వైస్ చైర్మన్ మంద భీం రెడ్డి, ప్రవాసి ప్రజావాణి సమన్వయకర్త బొజ్జా అమరేందర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## చర్లపల్లి సెంట్రల్ జైలులో ట్రెయినీ పోలీసుల సందర్శన




హైదరాబాద్ (జనంసాక్షి) : నేషనల్ పోలీస్ అకాడమీకి చెందిన ఆర్.ఆర్. 77వ బ్యాచ్ ట్రైనీ ఏఎస్పీలు, అలాగే ఆర్‌బీవీఆర్ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీకి చెందిన 102 మంది గ్రూప్-1 ట్రైనీ డిప్యూటీ సూపరింటెండెంట్స్ ఆఫ్ పోలీస్ తమ ఫీల్డ్ ట్రైనింగ్ కార్యక్రమంలో భాగంగా చర్లపల్లి సెంట్రల్ జైలు సందర్శించారు. డా. సౌమ్య మిశ్రా, ఐపిఎస్, డైరెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్ అండ్ కరెక్షనల్ సర్వీసెస్, ట్రైనీ అధికారులకు జైలు పరిపాలనపై, ఖైదీల సంస్కరణ కోసం చేపడుతున్న చర్యలపై విలువైన అవగాహన కల్పించారు. జైళ్లలో అమలు చేస్తున్న కొత్త కార్యక్రమాలను, ముఖ్యంగా 'నివృత్తి' అనే ప్రథమ ప్రయత్నం కింద అన్ని సెంట్రల్ జైళ్లలో, మహిళా ప్రత్యేక జైలులో డీ-అడిక్షన్ సెంటర్ల స్థాపన గురించి వివరించారు.జైళ్లు కేవలం శిక్ష విధించే సంస్థలుగా కాకుండా, వ్యక్తులను మారుస్తూ సమాజంలో బాధ్యతగల పౌరులుగా తిరిగి చేర్చే కారెక్షనల్ సర్వీసులుగా మారాయని ఆమె పేర్కొన్నారు। ప్రిజన్స్ శాఖ ధ్యేయ వాక్యం "కస్టడీ విత్ కేర్" కాగా, ప్రధాన లక్ష్యం "ట్రాన్స్ఫార్మింగ్ ఆఫ్ లైవ్స్" అని ఆమె పునరుద్ఘాటించారు. జైలు శాఖ పనితీరు, పరిపాలన, సంక్షేమ కార్యక్రమాలు మరియు కొత్త కార్యక్రమాలపై ఎన్. మురళీ బాబు, ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్, ప్రెజెంటేషన్ ఇచ్చారు. సందర్శన సందర్భంగా ట్రైనీ అధికారులు జైలు పరిధిలోని వివిధ విభాగాలను సందర్శించారు. అందులో సంజీవని (జైలు ఆసుపత్రి), ప్రిజన్ ఇండస్ట్రీ యూనిట్లు, అన్నపూర్ణ (ఖైదీల వంటశాల), గ్రంథాలయం, ఖైదీల బారక్కులు ఉన్నాయి.అలాగే చర్లపల్లి ఖైదీల వ్యవసాయ కాలనీని సందర్శించి, కోళ్ల పెంపకం, పాడి పశుసంవర్ధక, మత్స్యకార్యం, వ్యవసాయం, అనుబంధ కార్యకలాపాలను పరిశీలించారు.

సందర్శన అనంతరం పీఏసీ చర్లపల్లిలో డీబ్రీఫింగ్ సమావేశం నిర్వహించారు. ఇందులో ట్రైనీల సందేహాలకు సమగ్ర వివరణ కూడిన సమాధానాలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్. మురళీ బాబు, ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్, డి. శ్రీనివాస్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్, జి. ప్రమోద్, సూపరింటెండెంట్, సెంట్రల్ జైలు చెర్లపల్లి, డి. భరత్, సూపరింటెండెంట్, ఖైదీల వ్యవసాయ కాలనీ చెర్లపల్లి, సతీష్ కుమార్, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, మరియు సి. దేవా రెడ్డి, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ తదితరులు పాల్గొన్నారు .

# రెండేళ్లు నిండిన వారికీ బదిలీకి అవకాశం కల్పించాలి

- తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి



హైదరాబాద్ (జనంసాక్షి) : రాష్ట్రంలో ఉద్యోగుల బదిలీలపై ఉన్న నిషేధాన్ని ప్రభుత్వం ఎత్తివేయడం ఉద్యోగులకు కొంత ఊరట లభించిందని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్ వి.లచ్చిరెడ్డి, సెక్రటరీ జనరల్ వొడ్నాల రాజశేఖర్ పేర్కొన్నారు. ఆర్థికశాఖ విడుదల చేసి జీఓ నం.38 ప్రకారం మూడేళ్లు నిండిన వారికి మాత్రమే బదిలీలకు అవకాశం ఇచ్చారన్నారు. ఇది కాకుండా దీనిని రెండేళ్లకు కుదించాలని కోరారు. దీంతో చాలా మంది ఉద్యోగులకు బదిలీలకు అవకాశం లభిస్తుందన్నారు. ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు చాలా వరకు బాగానే ఉన్నప్పటికీ కొన్నింటిని మార్చాలని కోరారు. ట్రాన్స్ఫర్లు మే 1, 2026 నుండి మే 31, 2026 వరకు మాత్రమే చేపట్టాలని ప్రభుత్వం స్పష్టం చేసిందన్నారు. ఈ ప్రక్రియకు రెండు నెలల పాటు అవకాశం కల్పించాల న్నారు. ఒకే స్థలంలో మూడు సంవత్సరాలు పూర్తి చేసిన ఉద్యోగులు ట్రాన్స్ఫర్‌కు అర్హులుగా అవకాశం కల్పించా రన్నారు. దీనిని రెండేళ్లకు కుదించాలని కోరారు. ఒక కేడర్‌లో గరిష్టంగా 40 శాతం మందికి మాత్రమే బదిలీలు చేపట్టాలని ఆదేశించిం దన్నారు. ఈ శాతాన్ని పరిగణలోకి తీసుకోకుండా అర్హత కలిగిన వారికి అవకాశం కల్పించాలని కోరారు. భార్యాభర్తల కేసులు, త్వరలో రిటైర్ కానున్న ఉద్యోగులు, దివ్యాంగులు, విధవలు, తీవ్రమైన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు వంటి వారికి ప్రాధాన్యత ఇవ్వడం మంచి నిర్ణయమన్నారు. క్యాన్సర్, న్యూరో సర్జరీ, కిడ్నీ, లివర్ ట్రాన్స్‌ప్లాంట్, హార్ట్ సర్జరీ వంటి వైద్య కారణాలను ప్రత్యేకంగా పరిగణించడం చాలా మంచి ఆలోచనగా తెలిపారు. ట్రాన్స్ఫర్లను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించేందుకు ఖాళీల జాబితాను ముందుగా ప్రకటించి ఉద్యోగుల నుండి గరిష్టంగా ఐదు ఆప్షన్లు తీసుకోవడం వంటి నిర్ణయం చాలా బాగుందన్నారు. కౌన్సెలింగ్ విధానంలో బదిలీలను చేపడితే మరింత పారదర్శకంగా సాగుతుందన్నారు.

# రాజ్యాంగం ఇచ్చింది జీవించే హక్కు.. వ్యవస్థ ఇస్తోంది మృత్యు శిక్ష!

అది అపరాత్రి సమయం. ఊరంతా గాఢ నిద్రలో ఉంది. కానీ ఆ పూరి గుడిసెలో మాత్రం మృత్యువు నిశ్శబ్దంగా అడుగుపెట్టింది. ఓ రైతు కూలీ కడుపు నొప్పితో విలవిలలాడిపోతున్నాడు. ప్రాణం పోతున్నట్లుగా ఉంది. భార్యాపిల్లలు గుండెలు బాదుకుంటూ, ఆటో కోసం ఆరాటపడి, ఎట్టకేలకు దగ్గర్లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి చేర్చారు. అక్కడ కనిపించిన దృశ్యం మరీ ఘోరం. వరండాలో వెలుగుతున్న అరకొర దీపాలు, కునుకు తీస్తున్న సెక్యూరిటీ గార్డు తప్ప వైద్యం జాడ లేదు. డాక్టర్ సెలవులో ఉన్నాడు, నర్సు అందుబాటులో లేదు, స్కానింగ్ మిషన్ తుప్పు పట్టి మూలన పడింది. బాబు ఇక్కడ ఏమీ లేదు, వెంటనే ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లండి అని ఒక చిన్నపాటి సలహా ఇచ్చి చేతులు దులుపుకుంది ఆ వ్యవస్థ.



నగరంలోని ఒక మెరిసిపోయే ప్రైవేట్ ఆసుపత్రి గడప తొక్కారు. అక్కడ రిసెప్షనిస్ట్ ముఖంలో చిరునవ్వు ఉంది కానీ, మాటల్లో మాత్రం కఠినత్వం ఉంది. కనీసం పది వేలు కట్టండి. అప్పుడే ఫైల్ ఓపెన్ అవుతుంది అన్నది ఆ గొంతు. ఆ రైతు చేతిలో పది పైసలు కూడా లేవు. ప్రాణానికి, పైసలకు మధ్య జరుగుతున్న ఈ పోరాటమే నేటి భారతదేశపు ఆరోగ్య ముఖచిత్రం. ఈ కథ కేవలం ఒక రైతుది కాదు, కోట్ల మంది భారతీయుల నిత్యనరకం.

మనం డిజిటల్ విప్లవం గురించి మాట్లాడుకుంటున్నాం, చంద్రుడి మీద అడుగు పెట్టే ప్రయోగాల గురించి మురిసిపోతున్నాం. కానీ భూమి మీద మనిషి ప్రాణం ఏ స్థితిలో ఉందో ఈ గణాంకాలు చూస్తే అర్థమవుతుంది. 70% భారత జనాభాలో అత్యధికులు నేటికీ ప్రభుత్వ ఆసుపత్రుల మీదే ఆశలు పెట్టుకున్నారు. 1:1445 గ్రామీణ ప్రాంతాల్లో ఒక వైద్యుడు సేవలు అందించాల్సిన రోగుల సంఖ్య. ప్రపంచ ఆరోగ్య సంస్థ (ఔనూ) ప్రమాణాల కంటే ఇది ఎంతో దారుణం. 63% వైద్యం కోసం చేసే అప్పుల వల్ల ప్రతి ఏడాది పేదరికంలోకి జారిపోతున్న సగటు భారతీయ కుటుంబాలు.

భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రతి పౌరుడికి జీవించే హక్కును కల్పించింది. ఈ హక్కులో అంతర్భాగమే ఆరోగ్య సంరక్షణ. అంటే, పౌరుడికి జబ్బు చేస్తే చికిత్స అందించడం ప్రభుత్వ కనీస ధర్మం. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితి చూస్తే గుండె ఆగిపోతుంది. దేశవ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రులు మౌలిక సదుపాయాల లేమితో కొట్టుమిట్టాడుతున్నాయి. గ్రామాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (ప్రాఆకే) కేవలం భవనాలుగా మిగిలిపోయాయి తప్ప, అక్కడ భరోసా ఇచ్చే మనుషులు లేరు. కిలోమీటర్ల దూరం నడిచి వచ్చే రోగికి డాక్టర్ ఇవాళ రాలేదు అనే సమాధానం ఒక శాపంలా వినబడుతోంది.

చికిత్స కొనుక్కోగలిగే వాడికి మాత్రమే జీవించే హక్కు ఉంటే, అది ప్రజాస్వామ్యం ఎలా అవుతుంది? ప్రభుత్వ వ్యవస్థ కుప్పకూలుతుండటంతో ప్రైవేట్ ఆసుపత్రులు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. అక్కడ సౌకర్యాలు బాగుండవచ్చు, ఏసీ గదులు ఉండవచ్చు. కానీ ఆ బిల్లులు చూస్తే సామాన్యుడి గుండె గుభేల్ అంటుంది. చిన్న అపెండిక్స్ ఆపరేషన్‌కు లక్ష రూపాయలు, గుండె ఆపరేషన్ అయితే ఐదు లక్షలు.. ఇవి ఒక ఆటో డ్రైవర్‌కో, కూలీకో ఏ జన్మలో అందుతాయి? వైద్యం కోసం పొలం అమ్మడం, మెడలో పుస్తెల తాడు తాకట్టు పెట్టడం మన తెలుగు రాష్ట్రాల్లో నిత్యకృత్యం. నేషనల్ శాంపిల్ సర్వే ప్రకారం, ఏటా ఆరు కోట్ల మంది భారతీయులు కేవలం మెడికల్ బిల్లులు కట్టలేక బిచ్చగాళ్లుగా మారుతున్నారు. ఇది కేవలం ఆర్థిక సమస్య కాదు, ఒక మానవీయ సంక్షోభం.

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఆరోగ్యశ్రీ వంటి పథకాలు ఉన్నాయి. ఏటా బడ్జెట్‌లో వేల కోట్లు కేటాయిస్తున్నామని పాలకులు గొప్పగా చెప్పుకుంటారు. కానీ నేల మీద వాస్తవం భిన్నంగా ఉంది. జిల్లా ఆసుపత్రుల్లో ఎక్స్-రే మిషన్లు అలంకార ప్రాయంగా మారుతున్నాయి. అత్యవసర సమయంలో ఉండాల్సిన వెంటిలేటర్లు మూలపడుతున్నాయి. రాత్రి వేళల్లో ప్రసవానికి వెళ్లే గర్భిణీ స్త్రీలకు తగిన సదుపాయాలు లేక, కన్నబిడ్డను చేతుల్లోకి తీసుకోకముందే ప్రాణాలు కోల్పోతున్న తల్లుల ఉదంతాలు అనేకం. డాక్టర్లు ఉండరు, ఒకవేళ ఉన్నా మందులు ఉండవు. ఈ వ్యవస్థ ఎవరి కోసం పని చేస్తోంది?

మన తెలుగు రాష్ట్రాల్లో వేల సంఖ్యలో ఎంబీబీఎస్ సీట్లు ఉన్నాయి, ఏటా వేల మంది పట్టభద్రులు బయటకు వస్తున్నారు. కానీ ప్రభుత్వ సర్వీసులోకి వెళ్లడానికి ఎవరూ ఇష్టపడటం లేదు. పట్టణాల్లో ఉండే గ్లామర్, కార్పొరేట్ ఆసుపత్రులు ఇచ్చే భారీ ప్యాకేజీల ముందు ప్రభుత్వ సేవలు వెలవెలబోతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో పని చేయడం అంటే ఏదో శిక్ష అనుభవిస్తున్నట్లు భావిస్తున్నారు. నియమితులైన వారు కూడా పైరవీలు చేసుకుని పట్టణాల్లోని ఆసుపత్రులకు బదిలీ చేయించుకుంటున్నారు. దీనివల్ల మారుమూల గ్రామాల ప్రజలు అనాథలవుతున్నారు. ఒక బిడ్డకు జ్వరం వస్తే నగరంలోని తల్లి నిమిషాల్లో స్పెషలిస్ట్ దగ్గరికి వెళ్లగలదు. కానీ గ్రామాల్లో ఉండే తల్లి అడవిని, వాగుని దాటుకుని, ఆటో దొరికే వరకు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని పరిగెత్తాల్సి వస్తోంది. ఈ అసమానతను ఏ విజ్ఞానంతో కొలవగలం?

ఈ దయనీయ పరిస్థితి మారడం అసాధ్యమేమీ కాదు. మన పక్కనే ఉన్న తమిళనాడు, కేరళ రాష్ట్రాలు ప్రభుత్వ వైద్యంలో అద్భుతాలు చేస్తున్నాయి. అక్కడి ప్రభుత్వ ఆసుపత్రుల్లో మధ్యతరగతి ప్రజలు కూడా ధైర్యంగా చికిత్స చేయించుకుంటున్నారు. మనం కూడా కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకోవాలి. ఆరోగ్య రంగానికి ఇచ్చే నిధులను జీడీపీలో కనీసం 3 శాతానికి పెంచాలి. గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే వైద్యులకు ప్రత్యేక భత్యాలు, నాణ్యమైన నివాస వసతులు కల్పించాలి. తుప్పు పట్టిన యంత్రాలను తీసేసి, అత్యాధునిక స్కానింగ్, డయాగ్నస్టిక్ సెంటర్లను ప్రతి మండల స్థాయిలో ఏర్పాటు చేయాలి. ఆసుపత్రికి వెళ్లిన రోగికి సరైన చికిత్స అందకపోతే ఫిర్యాదు చేసే వ్యవస్థ ఉండాలి. పని చేయని సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలి. టెలిమెడిసిన్ ద్వారా నగరాల్లోని నిపుణుల సేవలను మారుమూల గ్రామాలకు అనుసంధానించాలి. ఆరోగ్యమే మహాభాగ్యం అనేది కేవలం సామెత కాదు, అది ఒక సామాజిక అవసరం. ఒక దేశం అభివృద్ధి చెందింది అంటే అది ఆకాశహర్మ్యాలను బట్టి కాదు, అక్కడి పేదవాడికి అందుతున్న కనీస వైద్యాన్ని బట్టి ఉంటుంది. ప్రభుత్వం కళ్ళు తెరవాలి, మీడియా తన గళాన్ని వినిపించాలి. అన్నింటికంటే ముఖ్యంగా, ప్రజలు ఓటు వేసేటప్పుడు తమ ఆరోగ్యం గురించి, ఆసుపత్రుల గురించి ప్రశ్నించాలి.రేపు అర్ధరాత్రి ఆ రైతు కూలీకి కడుపు నొప్పి వస్తే.. ప్రభుత్వ ఆసుపత్రి అతనికి చివరి ఆశగా కాదు, మొదటి భరోసాగా నిలబడాలి. అప్పుడే మనం నిజమైన సంక్షేమ రాజ్యంలో ఉన్నామని గర్వంగా చెప్పుకోగలం. ప్రాణం విలువ పది వేల రూపాయల దగ్గర ఆగిపోకూడదు, మానవత్వం దగ్గర వెలగాలి.

**డా. సూర్యదేవర రామకృష్ణ,**
**9490754169**



## పైలంగుండి సేద్యం జెయ్యాలే!!

కన్నీళ్ళు తుడుస్తనంటూ
కనుగుడ్లను పెరికెనొకడు
ఎదవదొద్దని భుజం తట్టి
ఎదల బాకు దించెనొకడు
వీళ్ళంతా గోడాడిచ్చినోళ్లే
వొగన్ని మించిన వొగడు
నోటికాడి బుక్క దోసినోళ్లే
బతుకుల అగ్గి బోసినోళ్లే
గోసి గొంగళ్ళు తట్టి లేపి
దూలాడించి దుమ్ములేపి
గాయాలు గానం జేపిచ్చి
తెలంగాణ సాధించిరంట
చేజారి పోయిన గద్దెలను
చే జిక్కించు కొనే వేషాలు
ఎన్నెన్నోఏసి పార్టీలు పేర్లూ
సులువుగా మార్చిరీ గద్దలు
పదవి పొయ్నంక తెలివొచ్చె
బేచైను బేచైను గావట్టెనేమో
వాణ్ణి వీడూ దొంగ అనవట్టే
వీణ్ణి వాడూ దొంగ అనవట్టే
నిద్రపోనూ నిద్రపోనియ్యను
అనుకుంటనే పాయెనొకడు
నేను సావనూ సావ నియ్య
అనుకుంటొచ్చె మల్లఈడూ
పవర్లోకొస్తే నెత్తికెక్కు కండ్లు
పొయినంక ఆణిముత్యాలా
కోరలు దాచిన చిరుతలీళ్ళు
కుబుసం విడిసే త్రాచులీళ్ళు
వివేకు శృతి చదివే పిల్లల్ని
రాజ్యహింసకు బలిజేసేసిరి
ఒక్కొక్కడొక నరహంతకుడే
మన బిడ్డల పట్టుక సంపిరి
నూకలుసల్లుడు సురూజేసిరీ
వొలల్విసురుడు మొదలాయే
రెండున్నర ఏళ్లు దగ్గర కొచ్చెని
పుట్టలు ఇడ్సి రావట్టె పాముల్
సోయిలుండి సోంచాయించాలె
జనాన్ని జంపుడు పాలనఎట్లవ్
వీళ్ళ ఎత్తులు చిత్తులు గావాలే
పైలం గుండి సేద్యం జెయ్యాలే!!

**డా. ఇక్బాల్ పాషా**
**9440775732**


# వర్తమాన కర్తవ్యమే ప్రధానం - గత చర్చలతో కాలహరణం తప్ప ప్రయోజనం లేదు

భారతదేశంలో నేడు రాజకీయ చర్చలు ఎక్కువగా గతాన్ని తవ్వడం లోనే సాగిపోతున్నాయి. ఏ పార్టీకి చెందిన నేత ప్రసంగించినా, చరిత్రలోని ఏదో ఒక ఘట్టాన్ని లాగుతూ, ప్రతిపక్షాలపై ఆరోపణలు చేస్తూ కాలం వృధా చేస్తున్నారు. కానీ ప్రజలకు నిజమైన అవసరం ఏమిటంటే - రేపు వారి కడుపు నింపేది ఏమిటి? వారి పిల్లలకు విద్య, ఉద్యోగం ఎలా లభిస్తుంది? అనే ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు కావాలి.

చరిత్రను తవ్వు కొని అధికార ప్రతిపక్షాలు పరస్పర దూషణలు అనవసరం. వర్తమానంలో ఏం చేశారో? ఏం చేస్తారో చెప్పండి.

ప్రముఖ సామాజిక తత్వవేత్త, శతాధిక గ్రంథకర్త బి.ఎస్. రాములు సరిగ్గా చెప్పారు: "చరిత్ర, తత్వశాస్త్రం కన్నా వర్తమాన కర్తవ్యాలు, రాజ్యాంగ మౌలిక లక్ష్యాలు ముఖ్యం." ఇది నేటి తరానికి మార్గద ర్శక సూత్రం. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత్ వాటా కేవలం 3.5 శాతం మాత్రమే. అమెరికాలో 75 శాతం బిలియనీర్లు తొలితరం వారే. కాగా, భారత్‌లో ఇంకా పాత తరాల వారే ఆర్థిక అవకాశాల ను కేంద్రీకరించుకున్నారు. ఇది మారాలంటే - నిరంతరం గతాన్నే చర్చించడం కాకుండా, భవిష్యత్తు నిర్మాణం పట్ల దృష్టి పెట్టాలి.

**రాజ్యాంగం ఇచ్చిన భరోసాలు అమలు చేయాలి:**
భారత రాజ్యాంగం తన ప్రవేశికలోనే సామాజిక, ఆర్థిక న్యాయాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. ఆర్టికల్ 15(4), 16(4) ప్రకారం వెనుకబడి న వర్గాలకు రిజర్వేషన్లు నిర్దేశించాయి. కానీ గణాంకాలు చెబుతు న్నాయి - భారతదేశ జనాభాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ కలిపి 70 శాతం పైగా ఉన్నారు, అయినా ఉన్నత స్థానాల్లో వారి ప్రాతినిధ్యం ఇంకా 15-20 శాతం మాత్రమే. ఇది రాజ్యాంగ ఉల్లంఘన కాదా? ప్రతి పార్టీ తన ఎన్నికల ప్రణాళికలో జనాభా ప్రాతిపదికన ప్రాతినిధ్యం కల్పించేందుకు ఏం చేస్తుందో స్పష్టంగా పేర్కొనాలి.




ఆచరణాత్మక క్యాలెండర్ ప్రకటన తప్పనిసరి:
ప్రతి రాజకీయ పార్టీ - కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ, బీఆర్ఎస్, లెఫ్ట్ పార్టీలతో సహా - తమ ఎన్నికల ప్రణాళికలో ఏదైనా వాగ్దానం చేస్తే, దానికి అమలు తేదీలతో కూడిన క్యాలెండర్ జతచేయాలి. ఉదాహరణకు: "పదేళ్లలో నిరుద్యోగం 5 శాతానికి తగ్గిస్తాం" అనడం సరిపోదు. బదులుగా - "మొదటి సంవత్సరంలో 10 లక్షల ఉద్యోగాలు, రెండో సంవత్సరంలో 15 లక్షలు..." ఇలా నిర్దిష్టంగా చెప్పాలి. ప్రజలు ఇప్పుడు ఆదర్శాల కోసం కాకుండా, ఆచరణాత్మక ఫలితాల కోసం ఓటు వేస్తున్నారు.

**విద్యే నిరుద్యోగానికి శాశ్వత పరిష్కారం:**
ప్రస్తుతం భారత్‌లో నిరుద్యోగిత రేటు 8 శాతం దాటింది. యువత లో ఇది 20 శాతానికి పైనే ఉంది. దీనికి విరుగుడు - ఆర్టికల్ 21ఏ మరియు 46 అమలు చేయడమే. ప్రతి బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థికి "కేజీ టు పీజీ" (16 సంవత్సరాలు) నాణ్యమైన ఉచిత విద్య అందించాలి. కేరళలో అక్షరాస్యత 96 శాతం ఉండటం వల్ల ఆ రాష్ట్రం మానవాభివృద్ధి సూచికలో ముందుంది. ఇదే నమూనా దేశవ్యాప్తంగా అమలు చేస్తే, మనం నూతన ఆవిష్కర్తలను, పారిశ్రామికవేత్తలను సృష్టించగలం.

**చరిత్రలో ఉన్న వివాదాస్పద అంశాలు, వ్యాఖ్యలు సమాజాన్ని చీలుస్తున్నాయి:**
మనదేశంలో కులం, మతం పేరిట చరిత్రను తవ్వేవారు సమాజం లో సంఘర్షణలు సృష్టిస్తున్నారు. గత 10 ఏళ్లలో మతపరమైన హింసాత్మక సంఘటనలు 4 రెట్లు పెరిగాయి. బదులుగా, మనం వైజ్ఞానిక దృక్పథం, నూతన ఆవిష్కరణలు, ఉపాధి కల్పన (ఆర్టికల్ 41) పై దృష్టి పెట్టాలి. చైనా గత 30 ఏళ్లలో 80 కోట్ల మందిని పేదరికం నుండి బయటకు తీసుకొచ్చింది - అక్కడ చరిత్ర చర్చల కన్నా ఆర్థిక వృద్ధిని సాధించటమే ప్రధానం.

చివరిగా... గతాన్ని గౌరవించడం మంచిదే, కానీ దాన్నే జీవిత లక్ష్యంగా చేసుకోవడం ప్రమాదకరం. నేటి భారతదేశానికి వేల సంవత్సరాల చరిత్ర కన్నా - వచ్చే 5 ఏళ్ల ప్రణాళికే ఎక్కువ ముఖ్యం. ప్రజలు ఆకలితో ఉన్నారు, నిరుద్యోగంతో కృంగిపోతున్నా రు, వైద్య సౌకర్యాలు లేక చనిపోతున్నారు. ఈ సమస్యలకు స్పష్టమైన క్యాలెండర్ తో పరిష్కారాలు చూపించే పార్టీలకే ప్రజలు మద్దతు ఇస్తారు. టైం బౌండ్ కార్యక్రమాలతో కూడిన ప్రణాళికలు లేని ఆదర్శాలు ఎన్ని చెప్పినా ప్రయోజనం లేదు.ఎవరి కడుపులు నింపలేవు. ఇది గుర్తించి, రాజకీయ పార్టీలు మారాలి. అప్పుడే రాజ్యాంగం కలలు గన్న సంక్షేమ రాజ్యం సాకారమవుతుంది.



**డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్**
**9849328496.**

## గ్యాస్ చమక్కులు

మంచిరోజులొచ్చినయి
వంట కిపుడు సిద్ధము
గ్యాస్ లేని వంటలకై
మనం చేసే యుద్ధము
పాత రోజుల్లో మనకు
కార్డ్ తోనే రేషన్
వంటలకై వాడేది
గ్యాస్ స్టవ్ లో కిరోసిన్
పొగసూరిన బతుకుల్లో
సిద్ధమయ్యే వంట
బొగ్గులతో వంటతోని
రోజుకు ఒక తంట
వంట చెరుకు తోని వండే
భోజనం ఎంతో రుచి
పొయ్యి దగ్గర ఉన్నామంటే
ఒల్లంతా మసే మసి.
మడిగట్టుకు వండుకుంటే
అదే మహాభాగ్యము
మంట లేని వంటలైతె
మహా ఆరోగ్యము
ఇంతకంటే మంచి రోజులు
ఇంకెన్ని వచ్చుననో
దేశ ప్రజల బతుకుల్లో
సమస్యలెన్ని చచ్చునో...

**నెరువట్ల చైతన్య**
**9491470746**



# భూమికి ఊపిరాడటం లేదు

మానవ చరిత్రలో మనం అత్యంత సంపన్నమైన కాలంలో ఉన్నామని సంబరపడుతున్నాం. కానీ, అదే సమయంలో మనం అత్యంత ప్రమాదకరమైన శిథిలాల మీద నిలబడి ఉన్నామన్న నిజాన్ని విస్మరిస్తున్నాం. ఏప్రిల్ 22 - ధరిత్రి దినోత్సవం. ఇది కేవలం పచ్చని చెట్ల ఫోటోలు షేర్ చేయడానికో, ఉపన్యాసాలు దంచడానికో పరిమితం కాకూడదు. పకృతిపై మనం సాగిస్తున్న 'నిశ్శబ్ద యుద్ధం' గురించి ఆత్మవిమర్శ చేసుకోవాల్సిన సమయమిది. నిన్నటి వరకు మనం ప్రకృతిని 'వనరు'గా మాత్రమే చూశాం. కానీ నేడు అది 'బాధితురాలు'గా మారిపోయింది. అడవుల నరికివేత, అపరిమితమైన మైనింగ్, పారిశ్రామిక వ్యర్థాల విషకౌగిలిలో భూమి ఊపిరి సలపక విలవిలలాడుతోంది. సిమెంట్ అడవుల కోసం పచ్చని ప్రాణవాయువుని ఇచ్చే అడవులను బలిపీఠం ఎక్కిస్తున్నాం. కొండలను పిండి చేసి, భూమి గర్భాన్ని తోడేసి మనం నిర్మిస్తున్న భవంతులు.. ప్రకృతి ప్రళయాల ముందు పేకమేడలని ఉత్తరాఖండ్ నుండి నేటి అకాల వర్షాల వరకు నిరూపిస్తూనే ఉన్నాయి.

ప్రస్తుత సమాజం 'వాడి పారేసే' సంస్కృతికి బానిస అయింది. మనం వాడి పారేస్తున్న ప్లాస్టిక్ భూమి పొరల్లోకి చొచ్చుకుపోయి, నేలతల్లి సారాన్ని హరిస్తోంది. సముద్ర గర్భంలో తిమింగలాల కడుపులో ప్లాస్టిక్ వ్యర్థాలు దొరుకుతున్నాయంటే, మన విధ్వంసం ఎంత లోతుగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్లాస్టిక్ రహిత భూమి వైపు అడుగులు వేయడం ఇప్పుడు మనకు ఇష్టం కాదు, అది మన మనుగడకు సంబంధించిన 'అవసరం' అనేది గుర్తించాలి. గ్లోబల్ వార్మింగ్ అనేది ఇప్పుడు కేవలం పుస్తకాల్లోని పదం కాదు. అడవుల్లో కార్చిచ్చు, ఎడారిలా మారుతున్న సాగు భూములు, కరిగిపోతున్న హిమానీనదాలు మన కళ్ల ముందే ఉన్నాయి. ఉష్ణోగ్రతలు ఒక్క డిగ్రీ పెరిగినా, కోట్లాది మంది ప్రజలు నిరాశ్రయులయ్యే ప్రమాదం ఉంది. ప్రకృతి సమతుల్యతను దెబ్బతీస్తే, ఆ ప్రకృతి తిరగబడితే ఏ మానవ సాంకేతికత కూడా మనల్ని కాపాడలేదు అనేది సత్యం. అందుకే మనం భూమిని కాపాడటం అంటే భూమికి ఉపకారం చేయడం కాదు, మనల్ని మనం కాపాడుకోవడం. ప్రతి ఇంటిలో వాన నీటి సంరక్షణ, రసాయన ఎరువుల వాడకం తగ్గించడం, శిలాజ ఇంధనాల (పెట్రోల్, డీజిల్) పై ఆధారపడటం తగ్గించి సౌర శక్తి వైపు మళ్లడం వంటివి తక్షణమే జరగాలి. పర్యావరణ స్పృహ అనేది పాఠశాల సిలబస్‌లో మాత్రమే కాదు, ప్రతి వ్యక్తి జీవనశైలిలో భాగం కావాలి.

భూమి మనకు సర్వస్వాన్ని ఇస్తోంది. ప్రతిగా మనం ఇస్తున్నది కాలుష్యాన్ని, విధ్వంసాన్ని మాత్రమే. మన ముందున్నది తక్కువ సమయం. ఈ ధరిత్రి దినోత్సవం రోజున ప్రకృతిని రక్షించుకుంటామని చేసే ప్రతిజ్ఞ, ఆచరణలోకి మారాలి. లేదంటే, రాబోయే తరాలకు మనం ఇచ్చే వారసత్వం.. ఎండిపోయిన నదులు, విషతుల్యమైన గాలి, నిస్సారమైన భూమి మాత్రమే అవుతుంది. ప్రకృతిని ప్రేమిద్దాం.. భూమిని రక్షించుకుందాం..!



**కస్తూరి**
ప్రతినిధి - ససజ వనరుల పరిరక్షణ వేదిక
తెలంగాణ రాష్ట్రం

### మన ఎరుక మన అస్తిత్వం మన సంస్కృతి

# మన బతుకుకు.. మన భాష.. మన నేల

అస్తిత్వం అంటే మన ఉనికి మనం నివసిస్తున్న నేల. మనం మాట్లాడే భాష. మన వృత్తులు, మన బతుకులు. మన జీవితం. మన వనరులు. మన విద్య. మన సంస్కృతి. మన చరిత్ర. మన వారస త్వం. మన డిఎన్ ఏ. మన సాహిత్యం. మన కళలు. మన పండుగ లు. మన ఆచార వ్యవహారాలు. మన ప్రేమలు. మన అనుబంధాలు. మన్నవి వరుసలు. మన సెయింట్ మెంట్లు. మన విలువలు. మన ప్రోటో కాల్స్. మన పరిపాలన. మన విశ్వాసాలు. మన తత్వం. మన మానసిక మనో వికాసం. మన తిండి. మన అలవాట్లు. మన నదులు . మన పొలాలు. మన కొండలు గుట్టలు. మన పరిసరాల జంతువులు జల చాలా న్న పక్షులు పర్యావరణం . మన కుటుంబం మన కుల వ్యవస్థ. మన స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు.

పుట్టినప్పటి నుంచి తను మాట్లాడే భాష నేర్పుతుంది. కనుక మునకది మాతృభాష. మాతృ భాషలో భావ వ్యక్తీకరణ రూపొందు తుంది. కనక ప్రాథమిక స్థాయిలో మాతృభాషా విద్యా బోధన అవసరమవుతుంది.

రవీంద్రనాథ్ ఠాగూర్ మరియు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ వంటి వారు ప్రాథమిక స్థాయిలో బోధన మాతృభాషలోనే ఉండాలని బలంగా నొక్కి చెప్పారు.

**సాంస్కృతిక మూలాలు:** మాతృభాషలో చదువుకోవడం వల్ల పిల్లలకు వారి సంస్కృతి, సంప్రదాయాలతో బలమైన అనుబంధం ఏర్పడుతుంది.

**మన తెలంగాణ అస్తిత్వం:** నాలుగు వేల ఏళ్ల చారిత్రక ప్రస్థానం - ప్రకృతి, సంస్కృతి, జీవ వైవిధ్యం... కొనసాగుతున్నాయి.

అంతర్జాతీయ స్థాయిలో చూసినపుడుఅస్తిత్వం అంటే ఒక జాతి ప్రపంచ పటంలో తనను తాను ఎలా ఆవిష్కరించుకుంటుంది అనే గుర్తింపు. ప్రపంచీకరణ కాలంలో ప్రతి జాతి తన ప్రత్యేకతను కాపాడుకుంటూనే, ఇతర దేశాలతో సమానమైన గౌరవం కోరుకోవ డమే అంతర్జాతీయ అస్తిత్వం. ఇది కేవలం భౌగోళిక సరిహద్దుల గురించి మాత్రమే కాదు, మన భాష, సంస్కృతి ప్రపంచానికి ఏ విధంగా తోడ్పడుతున్నాయి అనే దానిపై ఆధారపడి ఉంటుంది.

తెలంగాణ తనదైన ప్రత్యేక భాషా మాండలికం, మాతృస్వామ్య సంస్కృతి మరియు పోరాట పటిమతో అంతర్జాతీయ స్థాయిలో గర్వంగా తల ఎత్తుకుంటోంది. ఆర్థిక, రాజకీయ మరియు సాంస్కృతిక సార్వభౌమాధికారమే అంతర్జాతీయ గుర్తింపుకు కొలమానం. మనం ప్రపంచ పౌరులుగా ఎదగాలి కానీ, మన మూలాలను మరచిపోకూడదు. మన అస్తిత్వం విశ్వవ్యాప్తం కావాలి.

తెలంగాణ జీవగడ్డ - నదీ జలాల సమృద్ధి తెలంగాణ గడ్డపై గోదావరి, కృష్ణా నదులు తమ జీవజలాలతో ఈ నేలను పునీతం చేస్తున్నాయి. వీటితో పాటు మానేరు, మంజీర, నచికుంద (మూసి), ప్రాణహిత, పెన్ గంగా వంటి ఉపనదులు ఈ నేలను సస్యశ్యామలం చేస్తున్నాయి. వేల ఏళ్లుగా ఈ నదీ తీరాల్లోనే గొప్ప నాగరికతలు వర్ధిల్లాయి. ఈ నదులు తెలంగాణ ప్రజల జీవనాడులు. వ్యవసాయం, సంస్కృతి మరియు వ్యాపారాలు ఈ నదుల చుట్టూనే కొనసాగాయి. మన అస్తిత్వం ఈ జలాలతో , ఈ భూమితో ముడిపడి ఉంది. ఈ నదీ జలాల పంపిణీలో మన వాటాను మనం కాపాడుకోవడం, తద్వారా సాగునీరు మరియు తాగునీరు ప్రతి పల్లెకూ చేరేలా చూడటం మన తక్షణ కర్తవ్యం. నదులే ఈ నేల సంపదకు మూలం. నీటి పంపిణీలో న్యాయమే మన అభివృద్ధికి ప్రాతిపదిక.



ప్రకృతి ఒడిలో - కొండలు, గుట్టలు మరియు అడవులు తెలంగాణ ప్రకృతి సుందరమైనది. ఇక్కడి చిక్కని అడవులు, ఎత్తైన కొండలు మరియు విలక్షణమైన గుట్టలు వందలాది పశు పక్ష్యాదులకు నిలయాలు. ఆదిలాబాద్ నుండి ఖమ్మం వరకు ఉన్న అరణ్య సంపద ఈ నేల యొక్క ఊపిరితిత్తులు. ఇక్కడ మన పూర్వీకులు ప్రకృతితో మమేకమై జీవించారు. పచ్చని అడవుల్లో స్వేచ్ఛగా విహరించే జంతువులు, పక్షులు మన జీవవైవిధ్యానికి మారుపేరు. ఈ ప్రకృతి సంపదను కాపాడుకోవడం అంటే మన అస్తిత్వాన్ని కాపాడుకోవడమే. అభివృద్ధి పేరిట పర్యావరణాన్ని నాశనం చేయడం కాకుండా, ప్రకృతిని గౌరవించే సుస్థిర అభివృద్ధి వైపు మనం అడుగులు వేయాలి. ఈ కొండలు, గుట్టలే మన సంస్కృతికి సాక్ష్యాలు. అడవిని నమ్ముకున్న బిడ్డల ఆత్మగౌరవాన్ని కాపాడటం మన బాధ్యత.

**జల విప్లవం - గొలుసుకట్టు చెరువుల వైభవం :** కాకతీయుల కాలం నుండి తెలంగాణలో అద్భుతమైన గొలుసుకట్టు చెరువుల వ్యవస్థ ఉంది. ఒక చెరువు నిండితే ఆ నీరు మరో చెరువులోకి వెళ్లేలా రూపొందించిన ఈ సాంకేతికత ప్రపంచానికే ఒక అద్భుతం. ఇవి కేవలం నీటి వనరులు మాత్రమే కాదు, గ్రామ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలు. చేపల పెంపకం నుండి వ్యవసాయం వరకు సమస్త జీవనం ఈ చెరువుల పైనే ఆధారపడి ఉంటుంది. వందలాది ఏళ్ల కిందట మన పూర్వీకులు వేసిన ఈ పునాది నేటికీ మనల్ని కాపాడుతోంది. ఈ చెరువుల పునరుద్ధరణ మరియు వాటి పరిరక్షణ మన అస్తిత్వ పునర్నిర్మాణంలో కీలకమైన భాగం. మన చెరువులు మన బతుకు దెరువులు. ఈ గొలుసుకట్టు వ్యవస్థను పునరుద్ధరించ డం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలి

ఆరోగ్య వనం - వందలాది ఔషధ మొక్కల నిలయం: తెలంగాణ అడవులు మరియు కొండలు అద్భుతమైన ఔషధ మొక్కల గని. మన గ్రామీణ వైద్యం ఈ మొక్కలపైనే ఆధారపడి వేల ఏళ్లుగా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతోంది. వందలాది రకాల ఆకులు, వేర్లు ప్రాణాంతక వ్యాధులను సైతం నయం చేసే శక్తిని కలిగి ఉన్నాయి. పశుపక్ష్యాదులే కాకుండా, మనిషి ఆరోగ్యాన్ని కాపాడే ఈ ప్రకృతి సంపద మన అస్తిత్వంలో భాగం. ఈ ఔషధ పరిజ్ఞానాన్ని శాస్త్రీయం గా డాక్యుమెంట్ చేసి, నూతన తరానికి అందించాలి. మన అడవుల్లో దొరికే ప్రతి మొక్కా ఒక సంజీవని లాంటిదే. ఈ ప్రకృతి వైద్యంపై పరిశోధనలు జరగాలి, మన వనమూలికల విశిష్టత ప్రపంచానికి తెలియాలి. జీవ వైవిధ్యం మన నేల ఇచ్చిన గొప్ప వరం. దీనిని కాపాడటం మన అందరి బాధ్యత.

**మాతృస్వామ్య సంస్కృతి - తెలంగాణ అస్తిత్వ పునాది:** తెలంగాణ అస్తిత్వానికి అసలైన ప్రాణం పోసింది ఇక్కడి మాతృస్వామ్య సంస్కృతి. ఆర్యుల రాకకు పూర్వం, ద్రావిడ సంస్కృతిలో స్త్రీయే కుటుంబానికి మూలస్తంభంగా ఉండేది. నేటికీ మన పల్లెల్లో కనిపించే గ్రామ దేవతల ఆరాధన-ఎల్లమ్మ, పోచమ్మ, మైసమ్మ-ఈ మాతృస్వామ్య వారసత్వానికి సజీవ సాక్ష్యాలు. ప్రకృతిని పూజించే 'బతుకమ్మ' పండుగ ప్రపంచంలోనే అరుదైన మాతృస్వామ్య వేడుక. పురుషాధిక్యత కంటే స్త్రీ శక్తిని, శ్రమ గౌరవాన్ని గుర్తించే ఈ సంస్కృతి మన అస్తిత్వానికి తాత్విక పునాదిని ఇచ్చింది. స్త్రీని నిర్ణయాధికారం కలిగిన శక్తిగా గుర్తించడం మన సంస్కృతిలోని ప్రత్యేకత. మాతృస్వామ్య విలువల పునరుద్ధరణ ద్వారానే లింగ సమానత్వం సాధ్యమవుతుంది. ఇది మన చారిత్రక వారసత్వం.

**మత సామరస్యం - గంగా-జమునా తెహజీబ్:** తెలంగాణ నేల మతసామరస్యానికి నిలయం. ఇక్కడ హిందూ-ముస్లింలు గంగా-యమునా నదుల వలె పెనవేసుకుని జీవించిన ఘనమైన చరిత్ర ఉంది. కుతుబ్ షాహీల కాలం నుండి ఈ 'గంగా-జమునా తెహజీబ్' వికసించింది. పీర్ల పండుగను హిందువులు, దసరాను ముస్లింలు పరస్పరం గౌరవించుకుంటూ జరుపుకోవడం తెలంగాణ ప్రత్యేకత. మతం పేరిట విద్వేషాలకు తావులేకుండా, మానవత్వమే పరమావధిగా ఇక్కడి ప్రజలు జీవించారు. ఉర్దూ మరియు తెలుగు భాషల కలయికతో ఏర్పడిన 'దక్కనీ' సంస్కృతి మన అస్తిత్వ వైవిధ్యానికి ప్రతీక. ఈ మత సామరస్యాన్ని కాపాడుకోవడం మన తక్షణ సామాజిక బాధ్యత. శాంతియుత సహజీవనమే తెలంగాణ ఆత్మ. మత విభజన రాజకీయాలకు ఇక్కడ చోటు లేదు.

**ప్రాచీన నాగరికత - నాలుగు వేల ఏళ్ల చరిత్ర:** తెలంగాణ అస్తిత్వం కేవలం కొన్ని వందల ఏళ్ల నాటిది కాదు, ఇది సుమారు 4000 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానం. నల్గొండ జిల్లా గుంద్రంపల్లి వంటి ప్రాంతాల్లో లభించిన 4000 ఏళ్ల నాటి రాతి గొడ్డళ్లు ఇక్కడి ప్రాచీన మానవుల ఆధునిక జీవనశైలికి నిదర్శనం. క్రీస్తు పూర్వం 2000 నాటికే తెలంగాణ గడ్డపై వ్యవసాయం, స్థిర నివాసాలు ఏర్పడ్డాయి. ఈ ప్రాచీన మూలాలే నేటి తెలంగాణ అస్తిత్వానికి అసలైన పునాదులు. మన అస్తిత్వం అంటే వేల ఏళ్ల నాటి ఈ నాగరికత వారసత్వం. మన పూర్వీకులు వేల ఏళ్ల క్రితమే నాగరిక జీవనానికి

## ఉపాధి చట్టాన్ని దెబ్బతీసే వి.బి.జీ.రామ్‌జీ చట్టాన్ని రద్దు చేయాలి



**కొండాపూర్, ఏప్రిల్ 21 (జనం సాక్షి) :** సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం నర్సింలు మాట్లాడుతూ గతంలో 2005లో జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని వామపక్షాల బలముతో కేంద్ర బిజెపి ప్రభుత్వం కొన్ని చెరతులతో ఉపాధి చట్టాన్ని తీసుకురావడ జరిగింది. అప్పటినుండి ఇప్పటివరకు పేద కూలీలకు గ్రామాలలో ఉపాధి కూలీలకు ఉపయోగపడుతున్నటువంటి పనిని ఇప్పుడు కేంద్ర ప్రభుత్వము అట్టి పనిని నీరుగార్చే ప్రయత్నం చేస్తా ఉంది కనుక ఉపాధిని గతంలో విధంగానే పాత పద్ధతిలోనే కొనసాగించాలి. ప్రతికూలికి రోజువారి వేతనం 800 రూపాయలు ఇవ్వాలి ప్రతి కుటుంబానికి 200 పని దినాలు కల్పించాలి. పని జరిగిన చోట ప్రమాదవశాత్తు మరణిస్తే పది లక్షల జీవిత బీమా మెడికల్ కిట్లు, పనిముట్లు ఇవ్వాలన్నారు.ఉపాధి కూలీల జోలికి వస్తే కేంద్ర ప్రభుత్వం గద్దె దించడం ఖాయమన్నారు.గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి విబి జి - రామ్ జీ స్కీమ్ ను తెచ్చి రాష్ట్రాలపై ఆర్థిక భారం మోపిందాని మండిపడ్డారు. 14 వారాల కూలీ డబ్బులను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఉపాధి హామీ చట్టాన్ని దెబ్బతీసే విబి జీ రామ్ జీ చట్టంనీ రద్దు చేయాలని కోరారు, ఫోటో క్యాప్చర్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని కార్పొరేట్ అనుకూల తిరుగుబాటు చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం కొండాపూర్ మండల కార్యదర్శి కే. రాజయ్య, మండల కమిటీ సభ్యులు బాబురావు, శారద, లక్ష్మి, యాదమ్మ, ఏసమ్మ, సువర్ణ, అమృతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జనగణన విధుల్లో నిర్లక్ష్యం వద్దు

- ఖచ్చితమైన డేటా సేకరణతోనే అభివృద్ధి సాధ్యం
- డైరెక్టర్ భారతి హోలికేరి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 21 (జనంసాక్షి) :** దేశ అభివృద్ధిలో జనగణన కీలక పాత్ర పోషిస్తుందని, ఈ ప్రక్రియలో ఎటువంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకూడదని డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ భారతి హోలికేరి, ఐఏఎస్ స్పష్టం చేశారు. మేడ్చల్ మండలం ఎల్లంపేట గ్రామంలోని భారత్ బైబిల్ కాలేజీలో నిర్వహించిన జనగణన శిక్షణ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ పథకాలు, వనరుల కేటాయింపు, భవిష్యత్తు ప్రణాళికల రూపకల్పనకు ఖచ్చితమైన గణాంకాలు అవసరమని తెలిపారు. జనగణన సేకరణలో ఎలాంటి తప్పులు జరగకుండా క్షేత్రస్థాయిలో పారదర్శకంగా, సమగ్రంగా వివరాలు నమోదు చేయాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండి ప్రతి వివరాన్ని నిశితంగా నమోదు చేయాలని సూచించారు. సెన్సస్ ప్రక్రియలో అనుసరించాల్సిన విధివిధానాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆమె పలు సూచనలు ఇచ్చారు. సిబ్బంది బాధ్యతతో పనిచేస్తేనే నాణ్యమైన డేటా లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్ రెడ్డి, ఎల్లంపేట మున్సిపల్ కమిషనర్ స్వామి, ఎలక్షన్ సెక్షన్ డిప్యూటీ తహసీల్దార్ జ్యోతి, మేడ్చల్ డిప్యూటీ తహసీల్దార్ అనుష, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవి దృష్ట్యా ఉపాధి కూలీలకు సౌకర్యాలు కల్పించాలి

- అడిషనల్ కలెక్టర్ శ్యాంప్రసాద్ లాల్



**ఉర్కొండ, ఏప్రిల్ 21 (జనం సాక్షి) :** ఉపాధి హామీలో పనిచేస్తున్న కూలీలకు పని ప్రదేశాల్లో తగిన సౌకర్యాలు కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ పేర్కొన్నారు మంగళవారం రోజు మండలంలోని రాచాలపల్లి గ్రామాన్ని సందర్శించారు. గ్రామాల్లో అమలవుతున్న సంక్షేమ పథకాల పురోగతిని పరిశీలించి లబ్దిదారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి లబ్ధిదారులతో ముచ్చటించారు. అనంతరం ఉపాధి హామీ పనుల తీరును, కూలీల హాజరు నమోదు, పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో 99 రోజుల ప్రణాళికలో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించి ఉపాధి కూలీలతో మాట్లాడారు. గ్రామంలోని నర్సరీని పరిశీలించారు.గ్రామంలోని ఫీడర్ చానల్ ను పరిశీలించారు.ఉపాధి హామీ కూలీలకు వేసవి దృశ్య అంబలిని పంపిణీ చేస్తున్నట్టు తెలుసుకొని సర్పంచ్ మహేష్ ను అదనపు కలెక్టర్ అభినందించారు. అనంతరం ఊరుకొండ పేటలోని శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి దేవాలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ సర్పంచ్ రషీద్, దేవాలయ సిబ్బంది అర్చకులు అదనపు కలెక్టర్‌కు శాలువా పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి, హౌసింగ్ డిఈ, ఏఈ, ఎంపీఓ ఏపీఓ, ఆయా గ్రామాల సర్పంచులు, గ్రామపంచాయతీ సెక్రటరీలు, ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

## తాత్కాలిక కండక్టర్ పోస్టులకు దరఖాస్తులు చేసుకోవాలి

- పదోతరగతి ఉత్తీర్ణత పొందిన అభ్యర్థులు

**కొల్చారం, ఏప్రిల్ 21 (జనం సాక్షి) :** టిజియస్ఆర్‌టిసి ఉద్యోగులు ప్రస్తుతం సమ్మె చేస్తున్న నేపథ్యంలో ప్రయాణికులకు ఇబ్బందులు కలవకుండా తాత్కాలిక ఏర్పాట్లు చేపట్టబడుతున్నాయని ఆర్టీసీ డిఎం సురేఖతెలిపారు. టిజిఎస్ఆర్‌టిసి సేవలను కొనసాగించేందుకు పదో తరగతి ఉత్తీర్ణత పొందిన అభ్యర్థులను తాత్కాలికంగా కండక్టర్లుగా నియమించడానికి దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయని ఆర్టీసీ డిఎం సురేఖ తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు పదవ తరగతి ఉత్తీర్ణత సాధించినవారైఉండాలి.ఆధార్ కార్డు మరియు రెండు పాస్పోర్ట్ సైజ్ ఫొటోస్ అభ్యర్థులు తమ బయోడేటా విద్యార్హత సర్టిఫికెట్తోమెదక్ డిపో కార్యాలయం వద్ద సంప్రదించాలని తెలిపారు. ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా సేవలందించడం టిజియస్ఆర్టిసి ముఖ్య లక్ష్యమని డిఎం సురేఖ తెలిపారు.

## చిన్నం చెరువు అలుగు నాలా సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తాం

- స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు

**నిజాంపేట్, ఏప్రిల్ 21 (జనం సాక్షి) :** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) దుండిగల్ సర్కిల్ పరిధి బౌరంపేట్ డివిజన్ పరిధిలోని మల్లంపేట్ చిన్నం చెరువు అలుగు నాలా సమస్యను పరిష్కరించేందుకు దాదాపు 9.80 కోట్ల రూపాయలతో నూతనంగా చేపట్టనున్న నాలా నిర్మాణ పనులతో తలెత్తనున్న సమస్యలను స్థానికులు స్థానిక ప్రజాప్రతినిధుల ద్వారా బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ , ఎమ్మెల్యే శంభీపూర్ రాజు దృష్టికి తీసుకురాగా మంగళవారం బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్సీ కేపీ. వివేకానంద్ , ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు వివిధ విభాగాల అధికారులతో క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ వరద నీటితో ముంపుకు గురవుతున్న కాలనీల ముంపు సమస్య - పరిష్కారంలపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ వరద నీటితో ముంపుకు గురవుతున్న ప్రాంతాల్లో తీవ్రతను తగ్గించే దిశగా చర్యలు చేపట్టి వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ప్రయోజనాలే తమ ప్రాధాన్యతనని, అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం చూపి సమస్యను పరిష్కరిస్తామన్నారు.ప్రతిపాదిత నాలా నిర్మాణం వల్ల ఎక్కువగా ఆస్తినష్టం జరిగే పరిస్థితి ఉన్నందున గ్రామం శివారు నుంచి కాకుండా పూర్వపు నాలా ద్వారానే నీటి ప్రవాహ దిశకు అనుగుణంగానే కాలువ నిర్మాణం చేపట్టి సమస్యను పరిష్కరించాలన్నారు. గ్రామస్తుల ఆందోళన మాకు తెలుసని ఈ సమస్యను ఉన్నతాధికారులతో చర్చించి సమస్యను అందరి ఆమోదంతో పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండీఏ లేక్స్, ఇరిగేషన్, మున్సిపల్, హైడ్రా విభాగాలకు చెందిన పలువురు అధికారులు, మాజీ కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, మాదాసు వెంకటేశం, అర్కల అనంతస్వామి, సర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి,శామీర్ పేట హన్మంత్ రావు, ఎంబరి ఆంజనేయులు, విష్ణువర్ధన్ రెడ్డి, నాచారం మురళీ యాదవ్, గ్రామస్తులు, పలు కాలనీల వాసులు తదితరులు పాల్గొన్నారు.

## చర్లపల్లి పారిశ్రామికవాడ సమగ్ర అభివృద్ధికి చర్యలు

- ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



**చర్లపల్లి, ఏప్రిల్ 21 (జనంసాక్షి) :** చర్లపల్లి పారిశ్రామికవాడలో అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే లక్షారెడ్డి చర్లపల్లి పారిశ్రామికవాడ సమగ్ర అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం చర్లపల్లి పారిశ్రామికవాడలోని చర్లపల్లి పారిశ్రామికవేత్తల సంఘంలో చర్లపల్లి ఐలా, సిఐని పాలక వర్గం సభ్యులతో కలసి పారిశ్రామికవాడలో చేపడుతున్న అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ఇటీవల చర్లపల్లి రైల్వే స్టేషన్ విస్తరించడంతో నిత్యం ఎంతో మంది ప్రయాణీకులు చర్లపల్లి పారిశ్రామికవాడ గుండా ప్రయానిస్తున్నారు. అలాగే పారిశ్రామికవాడలో పని చేసేందుకు వేలాది మంది కార్మికులు ప్రయానించే చక్రీపురం కూడలి నుంచి గణేష్ టెంపుల్ కమాన్ వరకు రోడ్డు విస్తారణతో పాటు పారిశ్రామికవాడలో డ్రైనేజీ సమస్య పరిక్షరం వంటి సమస్యలను పారిశ్రామికవేత్తలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకవచ్చారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులతో మాట్లాడి చర్లపల్లి రైల్వేస్టేషన్ కు వేల్లే రహదారి, చక్రీపురం నుంచి గణేష్ టెంపుల్ కమాన్ వరకు రోడ్డు విస్తారణ చేపడుతామని తెలిపారు. డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి కోసం నిధులు మంజురు చేయిస్తానని తెలిపారు. అలాగే త్వరలోనే మల్కాజ్గిరి ఎంపి ఈటెల రాజేందర్ ను పారిశ్రామికవాడకు తీసుకువచ్చి ఎంపీ నిధులతో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని తెలిపారసు. ఈకార్యక్రమంలో టిఫ్ చైర్మాన్ సుధీర్ రెడ్డి, ఐలా చైర్మన్ డాక్టర్ గోవిందరెడ్డి, సిఐఎ అధ్యక్షుడు డి. శ్రీనివాసరెడ్డి, కమిటి ప్రతినిదులు పిఎన్ మోహన్, తాటి శ్రీనివాన్, సుధాకర్ రెడ్డి, మాజీ చైర్మాన్ హరీష్ రెడ్డి, మిరుపాల గోపాల్రావు, వేంకటేశ్వర్ రెడ్డి , మంద సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రియ వ్యవసాయంతో అధిక లాభాలు

- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



**టేక్మాల్, ఏప్రిల్ 21 (జనం సాక్షి) :** సేంద్రియ వ్యవసాయంతో అధిక లాభాలు పొందవచ్చని, రైతులు సాంప్రదాయ పంటల నుంచి లాభసాటి కూరగాయల సాగు వైపు మళ్లాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం కూరగాయల పంటలకు సబ్సిడీలు అందిస్తున్నదని ఆమె తెలిపారు.మంగళవారం టేక్మాల్ మండలం చంద్రు తండాలో కలెక్టర్ పర్యటించి, 256 మంది రైతులు సాగుచేస్తున్న కూరగాయల పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులను అభినందించారు.కలెక్టర్ మాట్లాడుతూ.. రైతు కష్టాన్ని నమ్ముకుని పనిచేసే వాడని, రైతే దేశానికి వెన్నుముక అనే నినాదానికి చంద్రు తండా నిదర్శనమని పేర్కొన్నారు. సేంద్రియ వ్యవసాయం వైపు మొగ్గు చూపుతూ, లాభసాటి కూరగాయల సాగుతో రైతు కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందడం హర్షణీయమన్నారు.టమాటా, కాకర, చిక్కుడు, సొరకాయ వంటి కూరగాయలను సేంద్రియ ఎరువులతో పండించడం వల్ల పంటలు ఆరోగ్యవంతంగా పెరిగి, నాణ్యమైన ఉత్పత్తి లభిస్తోందని తెలిపారు. రైతులు స్వయంగా మార్కెట్‌కు వెళ్లి తమ పంటలను విక్రయిస్తూ మంచి లాభాలు పొందుతున్నారని చెప్పారు.ప్రభుత్వం ద్వారా సబ్సిడీతో స్ప్రింక్లర్లు అందజేస్తున్నామని, వ్యవసాయ అధికారులు రైతులకు అవసరమైన సాంకేతిక మార్గదర్శకాలు అందించడం ద్వారా ఆర్థికంగా బలోపేతం చేస్తున్నామని కలెక్టర్ వెల్లడించారు.మారుతున్న కాలానికి అనుగుణంగా వ్యవసాయంలో కొత్త పద్ధతులను అవలంబిస్తున్న రైతులు ఇప్పుడు లాభాల బాట పట్టారని, అనేక మంది సాగును లాభసాటి వ్యాపారంగా మార్చుకుంటున్నారని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా పంటల ప్రణాళిక రూపొందించి రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్, సర్పంచి స్రవంతి సర్దార్, మండల వ్యవసాయ అధికారి రాంప్రసాద్, ఏఈఓ వినోద్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ వారోత్సవాలను విజయవంతం చేయాలి

**గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 21 (జనం సాక్షి) :** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సంక్షేమ వారోత్సవాలను సంబంధిత అధికారులు విజయవంతం చేయాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఆదర్శ సురభి పిలుపునిచ్చారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న సంక్షేమ వారోత్సవాలపై మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సంబంధిత అధికారులతో సమావేశమై జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఆదర్శ సురభి మాట్లాడారు. వారోత్సవాలను విజయవంతం చేసేందుకు ప్రతి వసతిగృహంతో పాటు కస్తూర్బా పాఠశాలలు, గురుకుల విద్యాలయాల్లోనూ మండల, జిల్లా స్థాయి అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించాలని ఆదేశించారు. షెడ్యూల్ ప్రకారం ఆయా రోజుల్లో నిర్వహించే కార్యక్రమాలను సజావుగా నిర్వహించి పెద్ద ఎత్తున ప్రచారం కల్పించాలన్నారు. సంక్షేమ వసతి గృహాలు, గురుకులాలు, కస్తూర్బా విద్యాలయాల్లో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై ఈ వారోత్సవాల సందర్భంగా తనిఖీలు నిర్వహించాలన్నారు. ఈనెల 22న ఆయా వసతి గృహాలు, గురుకులాలు, కస్తూర్బా విద్యాలయాల్లో మైనర్ రిపైర్స్ ఏమైనా ఉంటే గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలన్నారు. 23న పేరెంట్ టీచర్స్ మీటింగ్, 24న విద్యార్థులకు నైపుణ్య అభివృద్ధిపై, ఉపాధి అవకాశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. 25న సమ్మర్ క్యాంపులో విద్యార్థులకు ఇచ్చే శిక్షణ పై అవగాహన



కలిగించాలన్నారు. చివరి రోజు ఈనెల 26న బడిబాట కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాలకు అదనంగా మాక్ పార్లమెంట్, అసెంబ్లీ వంటి ఇన్నోవేటివ్ కార్యక్రమాలతో వారోత్సవాలకు ప్రత్యేక గుర్తింపు వచ్చేలా సంబంధిత విద్యాలయాల యాజమాన్యాలు కృషి చేయాలన్నారు. ప్రతిరోజు నిర్వహించే కార్యక్రమాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లేలా తగు ప్రచారం కల్పించాలని ఈ సందర్భంగా ఇన్చార్జి కలెక్టర్ అధికారులకు సూచించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి నుషిత, బీసీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్ పాషా,డీఈవో విజయలక్ష్మి,ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు బాధితులకు న్యాయం చేయాలి

**పెబ్బేరు, ఏప్రిల్ 21 (జనం సాక్షి) :** మున్సిపాలిటీ పరిధిలో రోడ్డు వైండింగ్ లో ఇల్లు కోల్పోయిన బాధితులకు మంగళవారం బిఆర్ఎస్ పార్టీ రెండో రోజు మద్దతు ప్రకటించారు. ఇల్లు కోల్పోయిన వారిలో దీక్ష లో శ్రీధర్ రెడ్డి, బస్వరాజ్ గౌడ్, వెంకటేష్, జి హన్మంత్ రెడ్డి, జనార్దన్ గౌడ్, శ్యామ్ లాల్, పరందములు, వెంకట్ రావు, ఖాజా మైనాద్దీన్, బత్తుల భారతి కి పూలమాల వేయడం జరిగింది. బాధితులకు సత్వరమే న్యాయం చేయాలని టిఆర్ఎస్ పట్టణం అధ్యక్షులు, వల్లపు రెడ్డి దిలీప్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకులకు, ప్రభుత్వానికి ఇంతనన్న సోయి ఉందా! 42ి ఎండల్లో బాధితులు ధర్నాలు చేస్తుంటే కనీసం వాళ్ల గోడు వినరా అని ప్రశ్నించారు. రోడ్డు ఇరుకుగా ఉండటం తో, స్వచ్ఛందంగా ఇళ్లను ఇవ్వడం జరిగింది. ఇల్లు కోల్పోయి మూడు సంవత్సరాలు కావస్తున్న బాధితులకు ఎలాంటి న్యాయం చేయలేదని అన్నారు. ప్రభుత్వం ఇచ్చే 5 లక్షలు కూడా వాళ్లకు ఇచ్చి ఆదుకోవాలని, అలాగే అసంపూర్తిగా ఉన్న రోడ్డు డ్రైనేజీ ని పూర్తి చేయాలనీ మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పెబ్బేరు గ్రామ పంచాయతీ నుండి అప్గ్రేడ్ చేయించారు. మున్సిపాలిటీ కావడం అలాగే వనపర్తి కి ధీటుగా ప్రత్యేక నిధులు తెచ్చి, పెబ్బేరు పట్టణ అభివృద్ధికి కృషి చేయాలనుకున్నారు. అంతలోపే ఎన్నికలు రావడంతో ప్రభుత్వం మార్పు జరిగిందని గుర్తు చేశారు.ఏది ఏమైనా అభివృధికి ఆటంకాలు తేకుండా పాలక వర్గం అభివృద్ధి చేసి చూపించాలని అన్నారు అనంతరం టిడిపి నాయకులు మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమం లో



పట్టణ మండల అధ్యక్షులు వనం రాములు దిలీప్ రెడ్డి కర్రెస్వామి రాజశేఖర్ కౌన్సిలర్లు కరుణశ్రీ సాయినాథ్ శంకర్ నాయుడు శివప్రసాద్ రెడ్డి మన్యం సహదేవుడు సోషల్ మీడియ కన్వీనర్ వడ్డె రమేష్ పరమేష్ నాయి ఖాదీర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ కుషాయిగూడలో నాగర్‌కర్నూలు జిల్లా రైతుల ఆందోళన

**కాప్రా , ఏప్రిల్ 21 (జనం సాక్షి) :** పాలమూరు రంగారెడ్డి జిల్లా ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు కింద నాగర్ కర్నూల్, కొల్హాపూర్ కు చెందిన భూమి కోల్పోయిన రైతులకు సంబంధించిన సుమారు 250 కోట్లు కొట్టేసిన ఘటన సంచలనం సృష్టించింది. ఓం శ్రీ సాయిరాం ఫైనాన్స్ పేరుతో ఇట్యాల సాయిబాబా అనే ప్రధాన నిందితుడు ఇట్యాల ధనుంజయ్, ఇట్యాల బాలీశ్వర్, ఇట్యాల తుకారాం, నాగం కరుణాకర్ రెడ్డి, నాగం బుచ్చిరెడ్డి, రెవెల్లి జానకిరామ్ రెడ్డి, తాడురి శ్రీనివాస్ అనే వ్యక్తులతో కలిసి 250 కోట్ల భారీ కుంభకోణానికి పాల్పడ్డారని బాధిత రైతులు ఆరోపించారు. తక్కువ ధరలో భూములు ఇప్పిస్తానని, మంచి వడ్డీ ఇస్తామని నమ్మబలికి దాదాపు 25 గ్రామాలకు చెందిన 3000 మంది భూనిర్వాసితులు, రైతులకు సంబంధించిన సుమారు 250 కోట్ల నష్ట పరిహారం డబ్బులు కొల్లగొట్టారు. ఘరానా దొంగల చేతిలో మోసపోయాని గ్రహించిన రైతులు హై కోర్టును ఆశ్రయించారు. హైకోర్టు నిందితుల ఆస్తులు జప్తు చేసినట్లు సమాచారం. ఇందులో భాగంగా ధనుంజయ్ గుప్తా అనే నిందితుడు హైదరాబాద్ కుషాయిగూడ సుభాష్ నగర్ కాలనీలో ఉంటాడని తెలుసుకుని మంగళవారం 25 గ్రామాలకు చెందిన సుమారు 300 మంది బాధితులు నిందితుడి ఇంటిముందు బైఠాయించి మాకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ నిరసనకు దిగారు. ఈ సందర్భంగా బాధితులకు అండగా పాశం యాదగిరి నిలిచారు. ఆయన మాట్లాడుతూ భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేయాలని ఆర్.అండ్.ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని చట్టం ఉన్నా బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు తుంగలో తొక్కుతున్నాయని పాశం యాదగిరి ఆగ్రహం వ్యక్తం చేశారు. ధనుంజయ్ గుప్తా అనే నిందితుడిని అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇంత జరుగుతున్నా ప్రభుత్వం, పోలీసులు ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. ఇలాంటి



నిందితులను సంఘ బహిష్కరణ చేసి కాలనీ నుండి తరిమికొట్టాలని, సమాజం నుండి వెలివేయాలని డిమాండ్ చేశారు. బాధితులకు అండగా పౌరసమాజం నిలబడి అన్నివిధాలుగా న్యాయం చేయాలని అందరినీ మేలు కోల్పాలని పాశం యాదగిరి పిలుపునిచ్చారు.

# ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు సిద్ధం కండి

**సంగారెడ్డి టౌన్, ఏప్రిల్ 21 (జనం సాక్షి) :** ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికలకు సిద్ధం కావాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. మంగళవారం సంగారెడ్డి పట్టణంలోని ఓ ప్రైవేట్ హోటల్‌లో సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ సమావేశం . డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సమావేశానికి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మంత్రి తో పాటు జహీరాబాద్ ఎంపి సురేష్ షెట్కార్, మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు, పఠాన్ చెరు నియోజకవర్గ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ ప్రభుత్వం, పార్టీ కలిసి సమన్వయంతో ముందుకు వెళ్తేనే విజయం సాధిస్తామని అన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు గెలిచామని, మున్సిపల్ ఎన్నికల్లో సైతం అత్యధిక స్థానాలు కైవసం చేసుకున్నామన్నారు. అయినప్పటికీ జిల్లాలో ఇంకా నాయకుల మధ్య సమన్వయం రావాల్సిన అవసరం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎన్ని సంక్షేమ పథకాల ను చేపట్టినా, ఆ సందేశాన్ని, స్ఫూర్తి ని ప్రజల్లోకి తీసుకెళ్ళా ల్సిన బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తల పైనే ఉంటుందన్నారు. కార్యకర్తల కు సముచిత స్థానం ఇవ్వాలని సూచించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఇప్పటినుండే సన్నద్ధం కావాలి, పార్టీ నాయకుల మధ్య వర్గ పోరు ఉండొద్ద న్నారు. నాయకుల మధ్య అభిప్రాయ బేధాలు ఉండటం సహజమే.. కానీ వర్గ పోరు వల్ల పార్టీ కి నష్టం జరుగుతుందన్నారు. డెబ్బై వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని, ఇప్పటివరకు కేవలం ఆరోగ్య శాఖ లోనే దాదాపు ఇరవై వేల ఉద్యోగాలు ఇచ్చామని వివరించారు.లక్ష ఇరవై వేల కోట్ల రూపాయలు ను రైతు బంధు రూపం లో రైతులకు అందించామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమాన్ని గ్రామగ్రామాన విజయవంతంగా అమలవుతోందన్నారు. నలబై ఆరు లక్షల మంది మహిళలకు



ఆరోగ్య పరీక్షలు చేపట్టామని, దేశంలో ఎక్కడా లేనివిధంగా డిజిటల్ హెల్త్ కార్డ్ లు అందించేందుకు కృషి చేస్తున్నా మని తెలిపారు. జహీరాబాద్, నారాయణ్ ఖేడ్ ఆసుపత్రులలో మరో 50 పడకలు అదనంగా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. సంగారెడ్డి మెడికల్ కళాశాలలో భవిష్యత్తులో పీజీ సెంటర్ ఏర్పాటు చేస్తామన్నరు. సింగూరు ప్రాజెక్టును పర్యాటకంగా అభివృద్ధి చేస్తాం. 200 కోట్లతో సింగూరు ప్రాజెక్టు ను టూరిజం స్పాట్‌గా అభివృద్ధి చేస్తామన్నారు. విద్య, వైద్యం, సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ బాధ్యత అని ఆ దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ముందుకెళ్తోంది అని అన్నారు. మహిళా బిల్లు కు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ వ్యతిరేకం కాదని సెపరేట్‌గా బిల్లు పెడితే కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతిస్తుందన్నారు. డీలిమిటేషన్ ఉన్నా లేకున్నా మరోసారి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ఎలా ప్రజల్లోకి తీసుకెళ్తున్నాం, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎలా గెలిచాం, మన బలాబలాలు, లోపాల పై చర్చించుకోవాలి అన్నారు. వచ్చే ఎంపీటీసి, జెడ్పీటీసీ ఎన్నికల్లో ఎలా ముందుకు వెళ్లాలి అనే విషయం లో చర్చ జరగాలన్నారు. మూడేళ్ల కు పైగా మండలస్థాయిలో పనిచేసిన వారికి, జిల్లా స్థాయి లో పదవులు ఇచ్చి, వారి స్థానం లో మండలం లో కొత్తవారిని నియమించాలని సూచించారు. ప్రభుత్వం ఉన్నది కాబట్టి అభ్యర్థుల ఎంపిక లో పోటీ ఉందని, మన మధ్యే మనకే పోటీ వల్ల పార్టీకి నష్ట జరుగుతుందన్నారు. మొన్న పార్లమెంట్ లో జరిగిన పరిణామాల ను, ఎందుకు మహిళా బిల్లును కాంగ్రెస్ పార్టీ అడ్డుకుందో , మహిళా బిల్లు విషయంలో బీజేపీ కుట్ర లను సైతం పార్టీ పరంగా చర్చ జరగాలి, ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. జహీరాబాద్ ఎంపి సురేష్ షెట్కార్ మాట్లాడుతూ మొన్న జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు 70% మంది సర్పంచ్ లు గా గెలిచారన్నారు. నాయకుల మధ్య సమన్వయం ఉండాలి, అన్ని నియోజకవర్గాల్లో సమన్వయంతో పని చేయాలని పిలుపునిచ్చారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయని, సన్న బియ్యం, ఇందిరమ్మ గృహ పథకాల పట్ల ప్రజల్లో మంచి స్పందన వస్తోందన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ప్రభుత్వం రైతు బంధు ను కొనసాగిస్తుంది అని వివరించారు. రాష్ట్రంలో ప్రతీ ఒక్కరి డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ తయారు చేసే విప్లవాత్మక కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టబోతుందన్నారు.వచ్చే ఎన్నికల్లో నూ కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని తెలిపారు. నీలం మధు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ముందుకు తీసుకెళ్లాలని, రాష్ట్రం లో జరిగిన కుల గణన ఆధారంగా వచ్చే ఎన్నికల్లో అన్ని కులాల కు సమ ప్రాధాన్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్పర్సన్ సునీతా పాటిల్, పిసీసి ప్రధాన కార్యదర్శులు తోపాజి అనంత్ కిషన్, చిన్నా ముదిరాజ్, నాయకులు శశికళా యాదవ్ రెడ్డి, సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్ కూన వనితా సంతోష్, సదాశివపేట మున్సిపల్ చైర్మన్ అంజమ్మ సత్యనారయణ, కోహీర్, జోగిపేట మున్సిపల్ చైర్మన్ లు, జిల్లా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## విద్యతోపాటు సామాజిక అంశాల్లో విద్యార్థులకు అవగాహన కల్పించాలి

- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



**టేక్మాల్, ఏప్రిల్ 21 (జనం సాక్షి) :** విద్యతోపాటు సామాజిక అంశాలపై విద్యార్థిని, విద్యార్థులు అవగాహన కల్పించాలని కలెక్టర్ ప్రతిమా సింగ్ ఉపాధ్యాయులకు సూచించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 20 నుండి 26 వరకు సంక్షేమ వారోత్సవాలు ప్రారంభం అయిన నేపథ్యంలో రెండవ రోజు టేక్మాల్ మండల కేంద్రంలోని బీసీ హాస్టల్ లో ఎంపీడీవో,ఎంఈఓ తో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వసతి గృహంలోని స్టోర్ గది కిచెన్ షెడ్, డైనింగ్ హాల్, తరగతి గదులు, మరుగుదొడ్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారిస్తూ చర్యలు తీసుకోవాలన్నారు. సంక్షేమ పాఠశాలలో విద్యార్థుల యొక్క ప్రతిభను సృజనాత్మకతలను వెలికి తీయడం మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండేందుకు తీసుకోవలసిన చర్యలు వివిధ సబ్జెక్టులలో జ్ఞానాన్ని మరియు శీఘ్ర ఆలోచనా విధానాన్ని పరీక్షించడం కోసం క్విజ్ పోటీలు, బాలల హక్కుల, కార్యక్రమాలు, బాలల హక్కులు, విద్య మరియు ఆరోగ్య అవగాహనపై వీధి నాటకాలు, సామాజిక న్యాయం, విద్య మరియు పర్యావరణం – ఆంగ్లంలో మరియు తెలుగులో చర్చ ప్రసంగాలు సామాజిక న్యాయ, ప్రకృతి మరియు సంస్కృతి అంశాలపై సృజనాత్మక వ్యక్తీకరణ పై డ్రాయింగ్, పెయింటింగ్ తదితర అంశాలపై కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రియా యాయుద్దీన్, పంచాయితీ సెక్రెటరీ రాకేష్ , తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు

- జిల్లా కలెక్టర్ హైమావతి



**సిద్దిపేట బ్యూరో, ఏప్రిల్ 21 (జనంసాక్షి) :** జిల్లా కలెక్టర్ కే.హైమావతి ఐడిఓసి మినీ సమావేశ మందిరంలో జిల్లాలో నూతనంగా ఎంపికైన జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించి 2026–28 కాలానికి మీడియా అక్రిడేషన్ కార్డుల జారీపై చర్చించారు. ముందుగా జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ సభ్యులుగా ఎంపికైన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం జిల్లాలో జర్నలిస్టులకు మీడియా అక్రిడేషన్ జారీ కోసం ఆన్లైన్ లో చేసుకున్న అప్లికేషన్లను, ఆయా మీడియా సంస్థలు అందజేసిన జాబితాను, జీవో కాఫీని పరిశీలించి అర్హులైన జర్నలిస్టులకు నూతన అక్రిడేషన్ కార్డులను అందజేసేందుకు కమిటీ సభ్యులు సమాచార పౌర సంబంధాల శాఖ అధికారులతో కలిసి పరిశీలించాలని సూచించారు. ఈ సమావేశంలో డిపిఆర్ఓ రవికుమార్, సమాచార శాఖ డిఈ భూపాల్, కమిటీ సభ్యులు కలకుంట్ల రంగాచారి, కే మహిపాల్ రెడ్డి, వంగ రాజు, పైడిపల్లి అరుణ్ కుమార్, బి. వంశీధర్, కూతురు రాజిరెడ్డి, ఐతే శ్రీనివాస్, ఎం.గిరిబాబు, సమాచార శాఖ సీనియర్ అసిస్టెంట్ రాంబాబు, సిబ్బంది రాములు, మహేష్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు



**నంగునూరు, ఏప్రిల్ 21 (జనం సాక్షి) :** రైతులు పండించిన ధాన్యానికి ప్రభుత్వ మద్దతు అందించేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నామని నంగునూర్ మండల మార్కెట్ చైర్మన్ దేవులపల్లి యాదగిరి తెలిపారు. మండలంలో నంగునూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆద్వర్యంలో నంగునూర్, ఘనపూర్, కొండం రాజపల్లి,అక్కనపల్లి, సిద్దన్నపేట గ్రామాలలో తహసీల్దార్ ప్రవీణ్ రెడ్డి తో కలిసి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. కొనుగోలు కేంద్రంలో రైతుల కోసం ఏర్పాటు చేసిన టెంట్, నీటి వసతి పరిశీలించి.. అధికారులకు పలు సూచనలు చేశారు. ధాన్యం తేమ శాతం పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడారు. మండలవ్యాప్తంగా రైతుల సౌకర్యం కోసం ఐకేపీ, పీఏసీఎస్, మెప్మా ఇతర శాఖల ఆధ్వర్యంలో మొత్తం 24 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. సరైన తేమ వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆదేశించారు. ధాన్యం సేకరణ పై ఇప్పటికే మార్కెటింగ్, పౌర సరఫరాల శాఖ, జిల్లా వ్యవసాయ అధికారి, సహకార శాఖ అధికారి, రైస్ మిల్లర్లు, ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించామని గుర్తు చేశారు.కొనుగోలుకు కావలసిన ఎలక్ట్రానిక్ యంత్రాలు, గన్ని సంచులు అందుబాటులో ఉన్నాయని వివరించారు. వేసవి నేపథ్యంలో రైతుల కోసం టెంట్లు, నీటి వసతి, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్, సర్పంచ్లు సానదుల బాలపోచయ్య, ఘనపూరం సాయిలు, సంగు పురేందర్, సిలివేణి అరుణ బాయ్, పోతారాజు రేణుక రమేష్, ఉపసర్పంచులు ,శ్రీధర్ గౌడ్, రాగుల కృష్ణ, బాగు శ్రీకాంత్ యాదవ్, డైరెక్టర్లు, రాజేశ్వర్, ఐలయ్య,రంగారెడ్డి కాంగ్రెస్ నాయకులు,రాగుల కనకయ్య, తుపాకుల శ్రీనివాస్,శేఖర్ రెడ్డి, రాజి రెడ్డి,రాజినీకాంత్, మైసయ్య, బంగారు నర్సింలు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీ వలలో చిక్కిన నారాయణపేట ఆర్డీవో రాంచందర్ నాయక్

**నారాయణపేట జిల్లా బ్యూరో, ఏప్రిల్ 21 (జనం సాక్షి) :** నారాయణపేట రెవెన్యూ డివిజన్, జిల్లా రెవెన్యూ డివిజనల్ అధికారి ఏసీబీ డీఎస్పీ బాలకృష్ణ వలలో చిక్కుకున్నారు. మంగళవారం నారాయణపేట రెవెన్యూ డివిజన్ మరియు జిల్లా రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ అయిన ఏఓ పత్లవత్ రామచందర్, ఫిర్యాది అతని నలుగురు స్నేహితుల జనన ధృవీకరణ పత్రాల ఆలస్య నమోదుకు సంబంధించిన ఫైలు



ఆమోదం కోసం ఫిర్యాది నుండి రూ.25 మేలు డిమాండ్ చేసి, స్వీకరిస్తుం దగా మహబూబ్‌నగర్ రేంజ్ యూనిట్ ఏసీబీకి పట్టుబ డ్డాడు. ఏఓ సూచన మేరకు అతని స్వాధీనంలో ఉన్న లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్నారు. ఏఓ అక్రమ ప్రయోజనం పొందడానికి తన విధిని సక్రమంగా నిజాయితీ లేకుండా నిర్వర్తించాడనీ గుర్తించారు. అందువల్ల,ఏఓను అరెస్టు చేసి, హైదరాబాద్‌లోని నాంపల్లిలో గల ఎస్‌పిఈ, ఏసీబీ కేసుల మొదటి అదనపు ప్రత్యేక న్యాయ మూర్తి కోర్టు ముందు హాజరుపరచడం జరుగుతోందనీ తెలిపారు. కేసు విచారణలో ఉందనీ తెలిపారు.ఏదైనా ప్రభుత్వ అధికారి లంచం డిమాండ్ చేసిన సందర్భంలో,చట్ట ప్రకారం చర్యలు తీసుకోవ డానికి ప్రజలు ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ అయిన 1064ను సంప్రదించవలసిందిగా కోరడమైనది. ఏసీబీ తెలంగాణను వాట్సాప్ (9440446106), ఫేస్‌బుక్ (తెలంగాణ ఏసీబీ), మాజీ/పూర్వపు ట్విట్టర్ (ఏతెలంగాణ ఏసీబీ) వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా కూడా సంప్రదించవచ్చు అనితెలిపారు.తెలంగాణ ఏసీబీని సంప్రదించడానికి,అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో, ప్రముఖ బహిరంగ ప్రదేశాలలో ఏసీబీ క్యూఆర్ కోడ్ ప్రదర్శించబడు తుందన్నారు. బాధితుడు/ఫిర్యాదుదారుడి పేరువివ రాలు గోప్యంగా ఉంచబడతా యనీ తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి సహకరించండి..

**రామచంద్రపురం, ఏప్రిల్ 21 (జనం సాక్షి) :** రామచంద్రపురం డివిజన్ పరిధిలో బీహెచ్ఈఎల్ భూములకు సంబంధించిన సమస్యలపై వెంటనే చర్యలు తీసుకోవాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి యాజమాన్యాన్ని కోరారు. కాలయాపన చేస్తే ప్రజల వ్యతిరేకత తప్పదని



హెచ్చరించారు. మంగళవారం బీహెచ్ఈఎల్ ఈడీ శ్రీనివాస్, ఏజీఎం సురన్ ప్రసాద్‌లతో సమావేశమై పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఈఎస్ఐ చర్చి సమీపంలోని బీరప్ప గుడిని పరిశ్రమ భూమిలో ఉందని అధికారులు తొలగించడం అన్యాయమని తెలిపారు. పరిశ్రమ ఏర్పాటుకన్నా ముందే ఆ గుడి అక్కడ ఉన్నదని పేర్కొన్నారు. వెంటనే అదే స్థలంలో పునర్నిర్మాణం చేయకపోతే ప్రజల ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రజల భావోద్వేగాలకు సంబంధించిన విషయాల్లో జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. రాయసముద్రం చెరువు సుందరీకరణ పనులను అడ్డుకోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజోపయోగ కార్యక్రమాలకు సహకరించాల్సింది పోయి అడ్డంకులు సృష్టించడం సరికాదన్నారు. చెరువు అభివృద్ధి పనులకు ఎట్టి పరిస్థితుల్లోనూ అడ్డంకులు కల్పించవద్దని స్పష్టం చేశారు. ఈఎస్ఐ సమీపంలోని క్రిస్టియన్ స్మశానవాటికలో కేవలం బీహెచ్ఈఎల్ ఉద్యోగులకు మాత్రమే అనుమతి ఇస్తున్నారని స్థానికులు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. స్థానికులకు కూడా అంత్యక్రియలకు అనుమతి ఇవ్వాలని కోరారు. అలాగే హిందూ స్మశానవాటికలో మౌలిక వసతుల ఏర్పాటుకు అభ్యంతరాలు తెలపవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యలపై బుధవారం క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అక్రమంగా మట్టి తరలిస్తున్న 8 ట్రాక్టర్లు సీజ్



**పెద్దశంకరంపేట, ఏప్రిల్ 21 (జనం సాక్షి) :** పెద్ద శంకరంపేట లో అక్రమంగా మట్టిని తరలిస్తున్న ఎనిమిది ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు మంగళవారం పెద్ద శంకరంపేట తాసిల్దార్ ప్రభుదాస్ తెలిపారు. అక్రమంగా మట్టిని తరలిస్తున్న టాక్టర్లకు వాటా చట్టం ప్రకారం పెనాల్టీ వేయడం జరిగిందని పెనాల్టీ కట్టిన అనంతరం డాక్టర్లను రిలీజ్ చేయడం జరిగిందన్నారు.. పెద్ద శంకరంపేట నుండి మల్కాపూర్ వెళ్లే దారిలో స్థానిక జిపిఓ పురుషోత్తం రెడ్డి సమాచారం అందించడంతో డాక్టర్లను పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు వివరించారు. ఎవరైనా అక్రమంగా మట్టిని తరలిస్తే చట్టరీత్య అకరణ చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ పేర్కొన్నారు.

# కనిపించని కో 'ఆప్షన్ సందడి'..

- కో ఆప్షన్ ఎన్నికకు మరో రెండు రోజులు గడువు..
- హామీలకు మించిన ఆశవాహులు..
- సభ్యుల ఎన్నిక ఆయన కనుసన్నల్లో..

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 21 (జనం సాక్షి) :** గద్వాల మున్సిపల్ లో కో ఆప్షన్ ఈనెల 23 తేదీ సాయంత్రం నోటిఫికేషన్ ముగియనుంది. జోగులాంబ గద్వాల జిల్లా లో ఉన్న నాలుగు మునిసిపాలిటీల ఎన్నికల పర్వం ఎన్నికల చరిత్రను తిరగరాశాయి. అందులో గద్వాల మున్సిపల్ ఎన్నికల నామినేషన్ నుంచి కౌంటింగ్ దాకా అంతా కూడా ఎన్నికల ఎత్తుగడలు చూసిన మేధావి వర్గం ముక్కున వేలేసుకుంది. ఉమ్మడి పాలమూరు జిల్లాలో గద్వాల మున్సిపాలిటీ ఎన్నికల లో నువ్వా నేనా అన్న చందంగా అధికార పార్టీ కాంగ్రెస్,ప్రతిపక్ష పార్టీ బి ఆర్ ఎస్ హోరాహోరీగా తలపడ్డాయి. టిఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యే గెలిచిన బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తనకు తన నియోజకవర్గ అభివృద్ధి ముఖ్యమని అధికార కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలియజేస్తూ మునిసిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ అధిష్టానం నుంచి 37 మంది కౌన్సిలర్ గాను 36 సీట్లను తన వర్గానికి ఇప్పించుకుని గెలిపించుకొని గద్వాల మున్సిపల్ చైర్మన్ పదవిని ఒక సామాన్య మహిళకు కేటాయించడం తన రాజకీయ చతురతను చాటుకున్నారు. ఇక కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక మొదలైంది కానీ, మున్సిపల్ పరిధిలో కో ఆప్షన్ మరో రెండు రోజులలో గడువు ముగీయనుండగా ఎన్నిక సందడి కిశుమంతైన కూడా కనిపించడం లేదు. ఎన్నికల సమయంలో పలువురు మద్దతు అవసరం కావడంతో చాలా మందికి కో ఆప్షన్ సభ్యులుగా అవకాశం కల్పిస్తామని, చైర్పర్సన్ ఎన్నిక సమయంలో ఇద్దరు స్వతంత్ర కౌన్సిలర్లు మద్దతు కీలకం కావడంతో మీకు రెండు కో ఆప్షన్ పదవులు ఇస్తామనే వాగ్దానం చేశారని వారు ఆశవాహులుగా ఎదురుచూస్తున్నారు.

### ఎన్నికల నిబంధన...

ఎన్నికల్లో నమోదు చేసుకునే వ్యక్తి మునిసిపల్‌లో ఓటరుగా నమోదై ఉండాలి. మున్సిపల్ పర్సన్/వైస్ చైర్మన్/వార్డు సభ్యుడిగా ఐదేళ్లు పనిచేసి ఉండాలి.మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్లో మూడేళ్ల కాల వ్యవధిలో న్యాయవాదిగా లేదా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ/స్థానిక సంస్థల్లో గెజిటెడ్ పోస్టులో పనిచేసి విరమణ పొంది ఉండాలి. పురపాలనలో అనుభవం కలిగి ఉండాలి అనే నిబంధనలు ఉన్నాయి.

ఏది ఏమైనా గద్వాల నియోజకవర్గ ఎన్నికలైనా, స్థానిక సంస్థల ఎన్నికలైనా, మునిసిపల్ పురపోరైన ఈ ప్రాంతంలో చివరిరోజె వారు ఎన్నికల చిత్రం మార్చేస్తారని వెనకటి ఎన్నికల సరళిని చూస్తే అర్థమవుతుంది. మరో రెండు రోజులలో గద్వాల



మున్సిపల్ కో ఆప్షన్ నలుగురు సభ్యుల ఎన్నిక కూడా ఇదే తంతు కొనసాగుతుందని, అంతా ఆయన కను సన్నలలో ఎన్నిక చేయబడి, ఎన్నికల నిబంధన మేరకు తూచా అమలు చేస్తూ హడావిడి లేకుండా, హంగు ఆర్భాటం లేకుండా ఎన్నిక జరుగుతుందని అందుకే పట్టణంలో కో ఆప్షన్స్ సందడి కనిపించడం లేదని చర్చ జరుగుతా ఉన్నది.

నియోజకవర్గంలో తామె అసలైన కాంగ్రెస్ పార్టీ అని, గతంలో జరిగిన జనరల్ ఎలక్షన్లలో ఓడిపోయిన అభ్యర్థి తమ మద్దతుతో అంతర్గతంగా ఆరుగురు కౌన్సిలర్స్ గెలిచారు, స్థానిక సంస్థలలో అధిక శాతం తమ అభ్యర్థులే గెలిచారు,అంటూ ఉన్నా, మునిసిపల్ కో ఆప్షన్ సభ్యుల ఎన్నికలో వారి ప్రమేయం ఎంతవరకు ఉంటుందో వారి ప్రభావం ఏ మేరకు చూపుతుందోనని,బిఆర్ఎస్,బిజెపిలు జత కట్టనున్నాయని ఈ జత ఏ మేరకు ఫలితం ఫలిస్తుందో వేచి చూడాలని ఆశావాహులు అంటున్నారు.

## బీరంగూడ స్మశాన వాటికలో వసతులు కల్పించండి



**సంగారెడ్డి, ఏప్రిల్ 21 (జనం సాక్షి) :** బీరంగూడ డివిజన్‌లో స్మశాన వాటికలో వసతులు కల్పించాలని అలాగే శంబునికుంట అభివృద్ధి చేయాలనీ, నాలా తూము టాక్షణమే నిర్మంచాలని వీటితో పాటు గండీకుంతను అభివృద్ధి చేయాలని బీరంగూడ కమిటీ అధ్యక్షులు అదెల్లి రవీందర్ కోరారు. కమిటీ ఆధ్వర్యంలో అసిస్టెంట్ కమిషనర్ మనోహర్ కు సభ్యులు వినతి పత్రం సమర్పించారు.ఈసందర్బంగా అదెల్లి రవీందర్ మాట్లాడుతూ... బీరంగూడ స్మశాన వాటిక లో రోడ్లు, స్నానాలా గదులు నిర్మించాలని కోరారు. అలాగే పూల చెట్లు పెంచాలని నీటి సౌకర్యం కల్పించాలని అన్నారు. శంబునికుంట చుట్టూ వాకింగ్ ట్రాక్ నిర్మించాలని, మురికినిరు శంబుని కుంట లో పడకుండా చూడాలనిఅన్నారు. గుఱ్ఱెపుడెక్క తొలగించి శంభుని కుంటాను ఆహ్లాదంగా ఉండే విదంగా బోట్లు ఏర్పాటుచేసి అభివృద్ధి చేయాలన్నారు. శంబుని కుంట నాలా మరియు తూము తక్షణమే నిర్ణించి జయలక్ష్మి, ఇతర కలనీలలో నీరు రాకుండా చూడాలన్నారు. తక్షణమే పనులు ప్రారంభించాలని వినతి పత్రం సమర్పించారు. మల్లికార్జున హిల్స్ మరియు చుట్టూ కాలనిలా ప్రజలకు ఆహ్లాదంగా ఉండే విదంగా అభివృద్ధి చేయాలనీ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో బీరంగూడ కమిటీ ఉపాధక్షులు పిర్జపతి సత్యనారాయణ, నక్కల కిష్టయ్య, ప్రధాన కార్యదర్శి గుట్టమీది వీరేషశీ ,కార్యదర్శి దండు జ్ఞానేశ్వర్, కోశాధికారి బంటు శివ, కార్యవర్గ సభ్యులు కొతడి ప్రభాకర్, బంటు ప్రవీణ్, ఎడ్ల అశోక్ పాల్గొన్నారు.

## గుండ్రపల్లిలో 11 కేవీ విద్యుత్ వైర్ తెగిపడి భారీ అగ్నిప్రమాదం



**నెక్కొండ, ఏప్రిల్ 21 (జనం సాక్షి):** నెక్కొండ మండలం కేంద్రంలోని గుండ్రపల్లి గ్రామంలో మంగళవారం ఉదయం తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. గ్రామ పరిధిలో ఉన్న 11 కేవీ విద్యుత్ లైన్ ఒక్కసారిగా తెగిపడి పొలాలపై పడటంతో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఎండకాలం కావడంతో పంట పొలాల్లో ఎండిపోయిన కోతకు సిద్ధంగా ఉన్న మొక్కజొ న్న ,వరీ, గోధుమ గడ్డి, పంట అవశేషాలు ఉండటంతో మంటలు వేగంగా వ్యాపించాయి. స్థానికులు గమనించి వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించగా, వారు ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. ఏ మాత్రం ఆలస్యమైనా గ్రామం మొత్తం తగలబడి పోయేదని మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు.అయితే అప్పటికే కొంత వ్యవసాయ భూమి దగ్ధమై నష్టపోయినట్లు సమాచారం. విద్యుత్ శాఖ నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. తరచూ పాడైపోతున్న వైర్లు, నిర్వహణ లోపాలపై పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై సంబంధిత అధికారులు విచారణ చేపట్టి, పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం కల్పించాలని బాధిత రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## వర్షం కురిస్తే మక్క రైతులకు తీవ్ర నష్టం

- కొనుగోళ్లు వెంటనే చేపట్టాలని మార్కెట్ ఎదుట సీపీఎం ధర్నా



**పాలకుర్తి, ఏప్రిల్ 21(జనంసాక్షి) :** అకాల వర్షం కురిస్తే మక్కల రైతులకు తీవ్ర నష్టం వాటిల్లు తుందని సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యురాలు ఇర్రి ఆహేల్యా నేతృత్వంలో వ్యవసాయ మార్కెట్ ను సందర్శించి మక్కల రైతులతో కొద్ది సేపు వివరాలు అడిగి తెలుసుకొని ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 20 రోజుల నుంచి మక్కలను తీసుకొచ్చిన రైతులు కొనుగోళ్లు లేక, గన్నీ బ్యాగుల సరఫరా లేక లారీలు రాకపోవడంతో పడిగాపులు కాస్తున్న పరిస్థితి పాలకుర్తి మార్కెట్లో నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకులు, కొనుగోళు చేయకపోవడంలో జిల్లా అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా అర్థమవు తోందని విమర్శించారు. మార్కెట్లో ఇప్పటి వరకు 12 వేల క్వింటాలు మాత్రమే కొనుగోళ్లు చేశారని ఇంకా మార్కెట్లో 30 వేల క్వింటాళ్ల మక్కలు కుప్పలు పోసి ఉన్నాయని. రైతులు రాత్రి అయిందంటే ఆ కుప్పలపైనే నిద్రిస్తున్న పరిస్థితి కాంగ్రెస్ అసమర్ధ పాలనలో ఉందన్నారు. ఇప్పటికైన వెంటనే కొనుగోళ్లు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు మాచెర్ల సారయ్య, చిట్యాల సోమన్న, మాసంపల్లి నాగయ్య, సోమ అశోక్ బాబు, సోమ సత్యం, కాకర్ల రమేష్, యాకయ్య, చిన్న సోమయ్య, వెంకన్న, సోమనర్సయ్య, మాధవి, ఎల్లమ్మ. తదితరులు పాల్గొన్నారు.

## పవర్ లిఫ్ట్ ఛాంపియన్షిప్‌లో అఖిల ప్రతిభ

- ఏసిపి పున్నం రవీందర్ అభినందనలు



**నర్సంపేట ఏప్రిల్ 21 (జనం సాక్షి) :** తెలంగాణ క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ 2026 పోటీలలో నర్సంపేట చెందిన సారుగు అఖిల 76కిలోల విభాగంలో ప్రతిభను కనబరిచి రెండవ స్థానంలో నిలిచి సిల్వర్ మెడల్ సాధించరూ ఈ సందర్భంగా మంగళవారం నర్సంపేట ఏసిపి పున్నం రవీందర్ రెడ్డి అఖిలను అభినందించారు. ఈనెల 18,19 హైదరాబాదులోనే సనత్ నగర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో జరిగిన తెలంగాణ స్టేట్ సబ్ జూనియర్,జూనియర్,సీనియర్ విభాగాల లో బాలికలకు, బాలురులకు పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ పోటీలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. పోటీలో నర్సంపేటకు చెందిన సర్గు అఖిల 3డి యూనిసెక్స్ జిమ్ కోచ్ దేవేందర్ నాయక్ వద్ద శిక్షణ పొందుతుంది. ఈ ఈ సందర్భంగా వరంగల్ జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సెక్రటరీ సంఘాల కమల్,ఆమె అమేచూర్ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ మాజీ జిల్లా జాయింట్ సెక్రెటరీ కుంటమల్ల అరవింద్,గనిపాక రవితేజ అఖిలను అభినందించారు.

## పిడుగుపాటుకు ఎద్దు మృతి



**కుభీర్, ఏప్రిల్ 21 (జనంసాక్షి):** కుభీర్ మండలంలోని రంగశివిని తండాలో మంగళవారం ఉదయం చోటుచేసుకున్న పిడుగుపాటు ఘటనలో ఒక ఎద్దు అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ఘటనతో బాధితుడు రాథోడ్ పిరాజీ అనే రైతుకు సుమారు 70 వేల రూపాయల ఆస్తి నష్టం వాటిల్లింది. రైతు పిరాజీ తన రెండు ఎద్దులను ప్రతిరోజూ లాగే మంగళవారం ఉదయం తన వ్యవసాయ క్షేత్రంలోని ఒక చెట్టుకు కట్టేసి ఇంటికి వచ్చాడు. ఆ కొద్ది సేపటికే వాతావరణం మారి ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం మొదలైంది. ఒక్కసారిగా చెట్టుపై పిడుగు పడటంతో, అక్కడ కట్టేసి ఉన్న రెండు ఎద్దుల్లో ఒకటి తాడు తెంచుకొని ప్రాణభయంతో పరుగులు తీయగా, మరో ఎద్దుపై పిడుగు పడటంతో అది అక్కడికక్కడే మరణించింది. ఈ విషయం తెలిసిన వెంటనే గ్రామ సర్పంచ్ దేవుక బాయి విశాల్ స్పందించి, పశు వైద్యాధికారి విశ్వజిత్, రెవెన్యూ అధికారి శ్రీనివాస్‌లకు సమాచారం అందించారు. వారు ఘటనా స్థలానికి చేరుకుని మృతి చెందిన ఎద్దును పరిశీలించారు. మరణించిన ఎద్దు విలువ సుమారు రూ. 70,000 ఉంటుందని అంచనా వేశారు. బాధితుడికి న్యాయం జరిగేలా నివేదికలు సిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపిస్తామన్నారు.

## జాతీయస్థాయి ఒలంపియాడ్ పరీక్షల్లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

- 240 మంది విద్యార్థుల ఎంపిక
- లాప్ టాప్ , ట్యాబ్ లు గెలుచుకున్న విద్యార్థులు



**మహబూబాబాద్, ఏప్రిల్ 21(జనం సాక్షి):** : స్థానిక మహబూబాబాద్ జిల్లాలోని కృష్ణ కాలనీలో శ్రీ చైతన్య ఇ టెక్నో స్కూల్ విద్యార్థులు జాతీయస్థాయిలో నిర్వహించే ఒలంపియాడ్ పరీక్షల్లో సత్తా చాటి బహుమతులు, గోల్డ్ మెడల్స్, మెరిట్ సర్టిఫికెట్లు పొందారని ప్రిన్సిపాల్ మదార్ తెలియజేశారు. ప్రతి ఏటా నిర్వహించే ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్‌లో రెండవ లెవెల్‌లో జరిగిన పరీక్షల్లో 240 మంది విద్యార్థులు ఎంపికై బహుమతులు సాధించారు. గ్రాండ్ ప్రైజ్ గా లాప్ టాప్ ను ఫర్హానా 5వ తరగతి, మొదటి బహుమతిగా లెనోవో టాబ్ ను రిజ్వాన్ 8వ తరగతి, రెండో బహుమతిగా స్మార్ట్ వాచ్ లు గౌతం కృష్ణ 6వ తరగతి, లాస్య ప్రియ 5వ తరగతి విద్యార్థులు, మూడో బహుమతిగా రెడ్ బోల్ట్ బ్యాగులు మనుశ్రీ 9వ తరగతి, మీనాక్షి మూడవ తరగతి విద్యార్థులు, నాలుగో బహుమతిగా స్పోర్ట్స్ వాచ్ తన్వీర్ సుమయ 7వ తరగతి,వర్షిణి 4వ తరగతి, శ్రీహర్ష 10వ తరగతి విద్యార్థులు బహుమతులు గెలుచుకున్నారు. బహుమతులు గెలుపొందిన విద్యార్థులను, సిబ్బందిని శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డీజీఎం చేతన్ మాధుర్ లు ప్రత్యేకంగా అభినందించారు. అలాగే స్టేట్ కోఆర్డినేటర్ జయరాజు, జోనల్ కోఆర్డినేటర్లు కృష్ణారావు, పార్వతి, గౌతమి వారి హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ తబస్సుమ్,డీన్ నరేష్, సి బ్యాచ్ ఇంచార్జ్ మల్లేశం, అసోసియేట్ డీన్ పృథ్వి రాజ్,ప్రైమరీ ఇన్చార్జి ప్రవల్లిక,ఒలంపియాడ్ ఇన్చార్జి కళ్యాణి, కుమారస్వామి,ఏవో సుధాకర్, పీఈటీలు యాకయ్య, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## హాష్ అయిల్ స్మగ్లింగ్‌కు పాల్పడుతున్న

# అంతర్రాష్ట్ర ముఠా అరెస్టు



**వరంగల్ బ్యూరో, ఏప్రిల్ 21 (జనం సాక్షి) :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గతంలో ఎప్పుడు లేని తోలిసారిగా భారీ స్థాయిలో హాష్ ఆయిల్ (గంజాయి మొక్కల నుండి తీసిన నూనె) స్మగ్లింగ్‌కు పాల్పడుతున్న ముఠాలోని నలుగురు సభ్యులను వరంగల్ డ్రగ్ కంట్రోల్, క్యాట్ పార్టీ, ఇంతేజార్‌గంజ్ పోలీసులు సంయుక్తంగా కలసి అరెస్టు చేసారు. ఈ ముఠా నుండి పోలీసులు సుమారు 2 కోట్ల 50లక్షల విలువ గల హాష్ ఆయిల్‌తో రెండు సెల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.పోలీసులు అరెస్టు చేసిన వారిలో 1. హంటల్ సన్ను (23), సువ్వపల్లి గ్రామం,చిత్రకొండ మండలం, మల్కాన్‌గిరి జిల్లా,ఒడిషా రాష్ట్రం, 2.హంటల్ సన్యాసి (23), రేకపల్లి,,చిత్రకొండ మండలం, మల్కాన్‌గిరి జిల్లా,ఒడిషా రాష్ట్రం, 3. కందెల చిన్నబాబు (56), దారకొండ గ్రామం,గూడెం మండలం, అల్లూరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, 4.క ష్ణా హంటల్ (56),రేకపల్లి, చిత్రకొండ మండలం, మల్కాన్‌గిరి జిల్లా,ఒడిషా రాష్ట్రానికి చెందిన వారిని పోలీసులు అరెస్టు చేయగా, మరో నిందితుడు కిలో పాండు ప్రస్తుతం పరారీ వున్నాడు.ఈ అరెస్టుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ వివరాలను తెలియజేస్తూ పట్టుబడిన నిందితులందరు పరిచయస్తులు కాగా, ఇందులో ప్రధాన నిందితుడు హంటల్ సన్ను తన స్వగ్రామంలో గంజాయి మొక్కలను పెంచుతూ వాటిని మిగితా నిందితుల ద్వారా విక్రయించి సొమ్ము చేసుకుని జల్సాలకు చేసేవారు. కాని నిందితులకు గంజాయి విక్రయాలలతో వచ్చే డబ్బు వారి జల్సాలకు సరిపోకపోవడంతో ప్రధాన నిందితుడు గంజాయి మొక్కల నుండి హాష్ అయిల్‌ను తయారు చేసే మరో నిందితుడు ప్రస్తుతం పరారీలో వున్న కిలో పాండు నిందితుడితో పరిచయం కావడంతో, పాండు ఇచ్చిన సూచనల మేరకు ప్రధాన నిందితుడు మిగితా నిందితులతో కలసి గంజాయి మొక్కలను పెంపకం చేపట్టిన అనంతరం, నిందితుడు పాండు తీసుకవచ్చిన పరికరం ద్వారా ఈ ముఠా సభ్యులు గంజాయి మొక్కలను ద్వారా 40కిలోల హాష్ అయిల్‌ను సేకరించారు. ఈ విధంగాంగా తయారు చేసిన హాష్ అయిల్‌లో 20కిలోల హాష్ అయిల్‌ను పాండు తను తీసుకోగా, మిగితా 20కిలోల హాష్ అయిల్‌ను కిలో చోప్పున ప్యాకేట్లలో భద్రపర్చి పట్టుబడిన నిందితదులందరు ఐదు కిలోల చోప్పున హాష్ అయిల్‌ను తీసుకోని ముంబాయిలో విక్రయించేందుకు ఆంధ్రప్రదేశ్ తుని రైల్వే స్టేషన్ నుండి ఈ నెల 19 తేది అర్ధరాత్రి కోనార్క్ రైలులో బయలు దేరారు. వరంగల్ రైల్వేలో పోలీసుల తనిఖీలు నిర్వహిస్తున్నట్లుగా ముఠా అనుమానం రావడంతో ఈ ముఠా సభ్యులు వరంగల్ రైల్వే స్టేషన్‌లో నిన్నటి రోజు దిగిన నిందితులు ఈ రోజు ఉదయం ముంబాయి వేళ్ళేందుకు ఈ ముఠా సభ్యులు ఈ రోజు ఉదయం వరంగల్ బస్టాండ్ వద్ద వున్న రైల్వే గూడ్స్ షెడ్ పరిసరాల్లో అనుమాస్పదంగా తిరుగున్నాట్లుగా పోలీసులకు సమాచారం రావడంతో పోలీసులు వెళ్ళి నిందితులను అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా వారివద్ద హాష్ అయిల్‌ను గుర్తించిన పోలీసులు నిందితులను అరెస్టు చేసిన 20కిలోల హాష్ అయిల్‌ను స్వాధీనం చేసుకున్నారు.పెద్ద ఎత్తున హాష్ అయిల్‌తో పాటు నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సెంట్రల్ జోన్ డిసిపి దార కవిత, వరంగల్ ఏఎస్పీ శుభం, ఏసిపి లు జితేందర్ రెడ్డి, జానీ నర్సింహులు, డ్రగ్ కంట్రోల్ టీం ఇన్‌స్పెక్టర్ వై.సతీష్,ఇంతేజార్‌గంజ్ ఇన్‌స్పెక్టర్ షూకూర్, ఎస్.ఐలు సందీప్, తేజ ఆర్.ఎస్.ఐలు ఏ.పూర్ణ చందర్ రెడ్డి,కె.మనోజ్ రెడ్డి, ఎల్.లింగారావు,క్యాట్ పార్టీ ఏ.ఆర్.ఏ.ఎస్.ఐలు వి.సుబ్బిరామి రెడ్డి, హెడ్ కానిస్టేబుళ్ళు బాల రాజు, కె.శ్రీరాములు, యం.డి రబ్బానీ, ఆర్.రాజ్‌కుమార్‌తో పాటు ఇంతేజార్‌గంజ్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.

## ఉపాధి హామీ పథకం పనులను పూర్తి చేయాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి




**శాయంపేట, ఏప్రిల్ 21 (జనంసాక్షి) :** శాయంపేట మండలం లోని మైలారం గ్రామంలో ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న సంక్షేమ పథకాల వారోత్సవాల సందర్భంగా ఉపాధి హామీ పనులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీల హాజరు ,వివరాలకు సంబంధించిన మస్టర్ రోల్‌ను పరిశీలించి, ఎన్ఎంఎంఎస్ యాప్ ద్వారా హాజరు నమోదు విధానంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. కూలీలు పని ప్రదేశానికి ఎప్పుడు వస్తున్నారు, ఎంతసేపు పనిచేస్తున్నారు అనే విషయాలపై కూడా విచారణ చేశారు. కూలీలతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలు, సూచనలు తెలుసుకున్నారు. పనులు జరుగుతున్న ప్రదేశంలో కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. తవ్విన మట్టిని రైతులు తమ పొలాల్లో వినియోగించుకుంటున్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పని ప్రదేశాల్లో కూలీలకు నీడ, తాగునీటి సౌకర్యాలు తప్పనిసరిగా కల్పించాలని సూచించారు. వేసవికాలం దృష్ట్యా ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులకు, కూలీలకు సూచించారు.

### కూలీలకు ఓఆర్ఎస్, మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ

మైలారం గ్రామంలో ఉపాధి హామీ పనులకు హాజరైన కూలీలకు జిల్లా కలెక్టర్ స్వయంగా ఓఆర్ఎస్, మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. వేసవిలో ఆరోగ్యాన్ని కాపాడుకునే విధంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వారికి వివరించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నూనె దివ్య, డీఆర్డీవో శ్రీను, పరకాల ఆర్డీవో డాక్టర్ కన్నం నారాయణ, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, తహసిల్దార్ ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో ఫణి చంద్ర, ఇతర అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఈదురుగాలులతో వర్షం



**బోథ్, ఏప్రిల్ 21(జనంసాక్షి) :** మండలంలోని ప లు ప్రాంతాల్లో మంగళవారం ఉద యం ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది.బోథ్ నుండి మర్లపెల్లి వెళ్ళే మార్గంలో హెచ్పీ గ్యాస్ ఏజెన్సీ సమీపంలో భారీ వృక్షం నేలకూలింది దీంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది విద్యుత్ తీగలు సైతం తెగిపోవడంతో పాటు పలు గ్రామాల్లో ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసింది.

## కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాల అభివృద్ధి

- ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి



**నిర్మల్ రూరల్, ఏప్రిల్ 21 (జనం సాక్షి) :** కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాల అభివృద్ధి అని నిర్మల్ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి తెలిపారు. మంగళవారం నిర్మల్ గ్రామీణ మండలం కొండాపూర్ గ్రామంలో రూ.58 లక్షల కేంద్ర ప్రభుత్వ నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు.ఇందులో రూ.10 లక్షలతో ఎస్.హెచ్.జి.వి.ఓ భవన నిర్మాణానికీ,రూ. 10 లక్షలతో హెచ్.జి.వి.ఓ భవన వర్క్ షెడ్ నిర్మాణానికి,రూ.18 లక్షలతో ఎంపీపీ ఎస్ పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణానికి అలాగే రూ.20లక్షలతో జెడ్.పి.హెచ్ ఎస్ పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి,బిజెపి నాయకులు రావుల రాంనాథ్,వెంకట్ రెడ్డి, రాజేందర్, రణధీర్, గ్రామ సర్పంచ్ ఎర్రగోల్ల ముత్తవ్వ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు



**కాసిపేట ఏప్రిల్ 21 (జనంసాక్షి) :** రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ శాఖ అధికారి చల్ల ప్రభాకర్ అన్నారు. మండల స్థాయి టాస్క్ ఫోర్స్ బృందం తనిఖీలు నిర్వహించారు . ఈ బృందంలో మండల వ్యవసాయ అధికారి, తహశీల్దార్ మరియు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సభ్యులుగా పాల్గొన్నారు. కాసిపేట మరియు ముత్యంపల్లి గ్రామాలలో ఉన్న విత్తన దుకాణాలు మరియు గోదాములను తనిఖీ చేశారు. తనిఖీలలో విత్తన నిల్వలు, స్టాక్ రిజిస్టర్లు, విత్తన ఇన్వాయిసులు మరియు ఇతర సంబంధిత రికార్డులను సమగ్రంగా పరిశీలించారు. డీలర్లు రైతులకు నకిలీ పత్తి విత్తనాలు లేదా గ్లైఫోసేట్‌కు ప్రతిరోధకమైన విత్తనాలు విక్రయించినట్లయితే కఠిన చర్యలు తీసుకోబడతాయని, అవసరమైతే లైసెన్స్ రద్దు చేయబడుతుందని హెచ్చరించారు. విత్తనాలను కేవలం ఎమ్మార్పీ ధరలకు మాత్రమే విక్రయించాలని, రైతులకు విక్రయ సమయంలో తప్పనిసరిగా రశీదులు జారీ చేయాలని, ఇన్వాయిసులు మరియు ఇతర రికార్డులను సక్రమంగా నిర్వహించాలని డీలర్లకు సూచించారు. ఈ తనిఖీల్లో మండల వ్యవసాయ అధికారి చల్ల ప్రభాకర్ , తహశీల్దార్ డి సునీల్ కుమార్ మరియు కాసిపేట ఎస్సై ఆంజనేయులు పాల్గొన్నారు.

## మూడో రోజుకు భద్రకాళి అమ్మవారి బ్రహ్మోత్సవాలు

- మకర వాహనం, చంద్రవాహనంపై ఊరేగింపు



**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 21 (జనం సాక్షి) :** శ్రీ భద్రకాళీ దేవస్థానంలో శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలు ఈ రోజుతో మూడవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం 04-00లకు నిత్యాహ్నికం నిర్వహించి చతుస్థానార్చన జరిపి ఉదయం అమ్మవారిని మకర వాహనం పై సాయంకాలం చంద్రప్రభ వాహనం;పై ఊరేగింపు జరిపారు. భవసాగరంలో కొట్టుమిట్టాడుతున్న జీవులను కోరికలు పట్టి పీడిస్తూంటాయని మకర వాహనం మీద సేవిపంబడుతున్న అమ్మవారిని దర్శించడం వల్ల ఈ సంసార సాగరం నుండి తరింపబడతామని అలాగే మన మనస్సును ప్రేరేపిస్తాడు చంద్రుడు. చల్లదనానికి ప్రతీక చంద్రుడు. చంద్రప్రభవాహనం మీద సేవింపబడుతున్న అమ్మవారిని దర్శించడం వల్ల మనస్సుకు స్వాంతన లభిస్తుంది. స్వాంతచిత్తుడైన జీవుడికి సాధనలో సంపత్తి కలిగి ఇహపర సౌఖ్యాలతో వర్ధిల్లుతాడని ఆలయ ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు తెలిపారు. ఈ రోజు శంకర జయంతి సందర్భముగా ఉదయం ఉషకాలార్చన పూర్తయిన అనంతరం జగద్గురు శంకరా చార్య జయంతిని ఎంతో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈఓ రామల సునీత, ధర్మకర్తలు మయూరి రామేశ్వర్రావు, ఓరుగంటి పూర్ణచందర్, జారతి వెంకటేశ్వర్లు, అనంతుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాలకు ఉభయదాతలుగా హనుమకొండ జిల్లా నాయీ బ్రాహ్మణ సంఘం వారు వ్యవహరించారు. ఈ కార్యక్రమాలకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా మరియు మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్ నాగుర్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. పూజానంతరం అతిథులకు అమ్మవారి శేషవస్త్రములు బహూకరించారు. ఈ కార్యక్రమాలలో జిల్లా అధ్యక్షులు నాగవెల్లి సురేష్ కుమార్, ఉపాధ్యక్షులు కురిమిల్ల రమేష్, ప్రధాన కార్యదర్శి శ్రీరాముల రమేష్, కోశాధికారి శ్రీరాముల నరేందర్ మరియు సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అమ్మవారి అభిషేకం అనంతరం మహిళలు కుంకుమార్చనలు నిర్వహించారు తదుపరి ఆలయానికి విచ్చేసిన అశేష భక్త జనావళికి దాదాపు వెయ్యి మందికి నాయీ బ్రాహ్మణ కులసంఘం వారు అన్నప్రసాద వితరణ చేశారు.

## 22 లక్షలతో చెరువుల మరమ్మతులకు శంకుస్థాపన

- బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి



**లక్ష్మణ చందా, ఏప్రిల్ 21 (జనం సాక్షి) :** మండల కేంద్రంలో రూ.14 లక్షలతో ఊర చెరువు మరమ్మతులకు, రూ. 8 లక్షలతో పులి చెరువు మరమ్మతులకు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి మంగళవారం రోజున శంకుస్థాపన చేశారు. చెరువుల మరమ్మత్తుల నిధుల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి కి గ్రామ కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం గ్రామంలో మార్కండేయ స్వామి ఆలయం వార్షికోత్సవం సందర్భంగా మహేశ్వర్ రెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, మండల అధ్యక్షులు గాండ్ల చిన్నయ్య, నాయకులు అడ్వాల రమేష్, ముత్యం రెడ్డి,గ్రామ సర్పంచ్ ఓస కవిత రాజు, తదితరులు పాల్గొన్నారు.

## వర్ధన్నపేటలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**వర్ధన్నపేట, ఏప్రిల్ 20( జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల పరంపరలో భాగంగా గుప్పెట తండాలో నూతన కొనుగోలు కేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు. జాంబవ ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రానికి మున్సిపల్ చైర్‌పర్సన్ సారంగపాణి ముఖ్య అతిథిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ సారంగపాణి మాట్లాడుతూ, రైతులు తాము పండించిన పంటను దళారులకు అమ్మి నష్టపోకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం గ్రామ గ్రామాన కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తోందని తెలిపారు. నేరుగా ప్రభుత్వం ఎక్కడికక్కడ ధాన్యాన్ని సేకరించి రైతులకు కనీస మద్దతు ధరను అందిస్తోంది. జాంబవ ఉత్పత్తిదారుల సంఘం చైర్మన్ ఐత బ్రహ్మయ్య, డీడ్స్, సంస్థ చైర్మన్ సుల్తాన్, సెంటర్ ఇంచార్జి పాక సుధాకర్, ముఖ్య నాయకులు శ్రీనివాస్, మైబు, రాందాన్ మరియు పెద్ద సంఖ్యలో స్థానిక రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
22 ఏప్రిల్ 2026

# కొనుగోళ్లలో రైతులను ఇబ్బందులకు గురికానియొద్దు

- కొనుగోళ్లలో రైతులను ఇబ్బందులకు గురికానీయొద్దు
- కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా, పకడ్బందీగా జరగాలి
- కలెక్టర్ అంకిత్



**బూర్గంపహాడ్, ఏప్రిల్ 21 (జనంసాక్షి) :** పంట కొనుగోలుకు సంబంధించి రైతులను ఎలాంటి ఇబ్బందులకు గురికానీయొద్దని, కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా... పకడ్బందీగా జరగాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డును సందర్శించిన ఆయన ధాన్యం ఆరబోసిన రైతులతో మాట్లాడారు. అక్కడ నిల్వ ఉన్న ధాన్యాన్ని పరిశీలించి తేమశాతం గుర్తించే మీటర్ ద్వారా తనిఖీ చేశారు. ధాన్యం నాణ్యత ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ, పురోగతి, పెండింగ్ ధాన్యం వివరాలు తెలుసుకుని సన్న, దొడ్డురకం ధాన్యం కొనుగోలుకు వేర్వేరుగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. అక్కడ రైతులతో కలెక్టర్ స్వయంగా మాట్లాడి వారికి ఎదురయ్యే సమస్యలు తెలుసుకుని లైటింగ్, తాగునీటి వసతితో పాటు మౌలిక సదుపాయాలు తక్షణమే కల్పించేలా అధికారులను ఆదేశించారు. పీఆర్-126 దొడ్డురకం ధాన్యం నాణ్యతపై రైతులు కలెక్టరు పలు సందేహాలు వ్యక్తం చేయగా వ్యవసాయ అధికారులతో చర్చించి పిన్ పాయింట్ డ్యామేజ్ సమస్యపై పూర్తి వివరాలు సేకరించి ఉన్నతాధికారులతో చర్చించి చర్యలు తీసుకోవాలన్నారు. నాణ్యత ప్రమాణాల విషయంలో స్పష్టత తీసుకువచ్చి అన్నదాతలకు అన్యాయం, నష్టం కలగకుండా చూడాలన్నారు. ప్రతి రైతు నుంచి చివరి ధాన్యం గింజ వరకు కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టాలని, పంట కొనుగోలులో ఎవరూ నష్టపోకుండా కొనుగోలు ప్రక్రియ సమర్ధవంతంగా అమలుచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అనంతరం కొనుగోలు రిజిస్టర్, రశీదు పుస్తకాలు పరిశీలించి నమోదు విధానాన్ని పరిశీలించారు. కలెక్టర్ వెంట తహశీల్దార్ కేఆర్ కె ప్రసాద్, ఎంపీడీవో జమలారెడ్డి, మండల వ్యవసాయాధికారి శంకర్, బాబూరావు తదితరులు ఉన్నారు.

**- కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో ప్రభుత్వం నిర్వహించే సంక్షేమ వారంలో భాగంగా బూర్గంపహాడ్ లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ అంకిత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న సదుపాయాలు, విద్య కార్యక్రమాల అమలు, పాఠశాల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. పాఠశాలలో టాలెంట్ టెస్ట్, డ్రాయింగ్ పోటీలు పరిశీలించిన కలెక్టర్ విద్యార్థుల ప్రతిభను అభినందించారు. అనంతరం విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ వసతి, భోజనం, పాఠ్యపుస్తకాలు తదితర సదుపాయాల అమలుతీరును అడిగి తెలుసుకున్నారు. పాఠశాల మెనూ ప్రకారం పోషకాహారంతో కూడిన నాణ్యమైన భోజనం అందించే విషయంలో శ్రద్ధ వహించాలని సూచిస్తూ స్వయంగా వంటశాలను పరిశీలించారు. తాజా కూరగాయల వినియోగం, ఆహార తయారీ, వడ్డింపులో పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని, పాఠశాల పరిసరాల పరిశుభ్రత, తాగునీరు, మరుగుదొడ్ల సదుపాయాలపై ఆరా తీశారు.

## గ్రామపంచాయతీ సెక్రటరీలు విధులు సక్రమంగా నిర్వహించాలి

- డీపీవో సుధీర్ కుమార్



**పినపాక, ఏప్రిల్ 21 (జనం సాక్షి) :** గ్రామపంచాయతీలలో సెక్రటరీలు తమ విధులను సక్రమంగా నిర్వహించాలని జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో) సుధీర్ కుమార్ ఆదేశించారు. మంగళవారం ఆయన పినపాక మండలంలో ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఈ బయ్యారం గ్రామపంచాయతీ పరిధిలో రమాదేవి అనే మహిళ తన దుకాణం విషయంలో నష్టపోయానని చేసిన ఫిర్యాదుపై విచారణ నిర్వహించినట్లు తెలిపారు. అయితే ఆ విచారణకు దరఖాస్తుదారులు పూర్తిగా సహకరించలేదని ఆయన పేర్కొన్నారు. అనంతరం సీతంపేట, భూపాలపట్నం గ్రామపంచాయతీలను పరిశీలించి, అభివృద్ధి పనులు, రికార్డుల నిర్వహణపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వరరావు, గ్రామపంచాయతీ సెక్రటరీలు ఖాజా హుస్సేన్, తరుణ్, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడటమే కాంగ్రెస్ లక్ష్యం..

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**మిర్యాలగూడ, ఏప్రిల్ 21 (జనంసాక్షి) :** మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడటమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు మంగళవారం నాడు తన క్యాంపు కార్యాలయంలో వేములపల్లి మాడుగుల పల్లి మండలాలకు చెందిన 60 మంది లబ్ధిదారులకు 60 లక్షల 6960 రూపాయల కళ్యాణ లక్ష్మి షాధీ ముబారక్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డల పెళ్లిలకు ఆర్థిక భారం కాకూడదనే లక్ష్యంతో ఈ ప్రజా ప్రభుత్వం కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాల ద్వారా మహిళలకు 1,01116 రూపాయల ఆర్థిక సహాయం అందిస్తుందని అన్నారు. ఈ ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను పారదర్శకంగా పార్టీలకు అతీతంగా అర్హులందరికీ అందిస్తుందన్నారు ఈ కార్యక్రమంలో వేములపల్లి మాడుగులపల్లి మండలాల కాంగ్రెస్ నాయకులు సర్పంచులు వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

# అంతంకాని 'ఇసుక మాఫియా' ఆగడాలు

- అడ్డుకునేందుకు వెళ్లిన ఉపసర్పంచ్ పై దాడికి యత్నం
- అడ్డుకుంటే దాడులేనా..?
- పోలీసులకు సమాచారం ఇచ్చినా రాలేదని ఆవేదన

**బూర్గంపహాడ్, ఏప్రిల్ 21 (జనంసాక్షి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలంలో ఇసుక మాఫియా ఆగడాలు అంతులేకుండా ఉన్నాయి. అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిని అడ్డుకుంటూ అధికారి, ప్రజాప్రతినిధి అని తేడా లేకుండా ఇసుక మాఫియా దాడులకు తెగబడుతోంది. ఇటీవల కాలంలో రెవెన్యూశాఖకు చెందిన ఆర్ ఐ, ఓ పార్టీ నాయకుడిపై, ఇప్పుడు ఓ ప్రజాప్రతినిధిపై (సారపాక ఉపసర్పంచ్)పై దాడికి యత్నించిన సంఘటనలు ఉన్నాయి. అక్రమ ఇసుక రవాణాపై స్థానికంగా ప్రజలు పడుతున్న ఇబ్బందులను చూసి ఉపసర్పంచ్ అక్రమ ఇసుక రవాణాను అడ్డుకునేందుకు బ్రిడ్జి సమీపంలోని అనధికార ర్యాంపు ప్రదేశానికి వెళ్లగా ప్రజాప్రతినిధిపై ఇసుక మాఫియా దాడికి యత్నించిన సంఘటన సోమవారం రాత్రి చోటుచేసుకుంది. ఈ ఘటనతో మండలంలో ఇసుక మాఫియా ఏ మేరకు బరితెగిస్తుందో చెప్పనవసరంలేదన్న విధంగా మారింది. వివరాలిలా ఉన్నాయి. సారపాక బ్రిడ్జి సమీపంలోని అనధికార ర్యాంపు నుంచి 30 ట్రాక్టర్ల వరకు ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని తెలుసుకుని ఉపసర్పంచ్ కన్నెదారి రమేష్ రాత్రి 11 గంటల సమయంలో ఆ అక్రమ రవాణా అడ్డుకునే ప్రయత్నం చేశారు. అయితే ఆయనతో పాటు కొందరు మీడియా మిత్రులు కూడా కవరేజికి వెళ్లగా అప్పటికే ఉపసర్పంచ్ వచ్చిన విషయం తెలుసుకున్న ఇసుకమాఫియా తనపై కత్తులతో దాడికి యత్నించే ప్రయత్నం చేశారు. మీడియా ఉండటాన్ని గమనించి వెనక్కు తగ్గారు. ఈ విషయాన్ని పోలీసులు, రెవెన్యూశాఖ అధికారులకు తెలిపేందుకు ఆయన ఫోన్లు చేయగా ఎవరూ స్పందించలేదు. దీంతో ఆయన ఆగ్రహానికి గురై పాల్వంచ డీఎస్పీకి ఫోన్ చేసి సమాచారం అందించడంతో కొద్దిసేపటికి పోలీసులు వచ్చి అక్రమ రవాణా చేస్తున్న ఏడు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఉపసర్పంచ్ కన్నెదారి రమేష్ మాట్లాడుతూ తనపై దాడికి యత్నించిన ఇసుక మాఫియా వ్యక్తులపై పోలీసుస్టేషన్లో మంగళవారం ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తనపై దాడికి యత్నం చేసిన సమయంలో రక్షణ కోసం పోలీసులకు ఫోన్ చేసినా స్పందించలేదని, బాధ్యతాయుతమైన ప్రజాప్రతినిధిగా ఉన్న తాను ఫోన్ చేస్తేనే స్పందించని పోలీసులు సామాన్యులకు ఎలా న్యాయం చేస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దాడి విషయాన్ని ఎస్పీ దృష్టికి సైతం తీసుకువెళతానని ఉపసర్పంచ్ తెలిపారు. ఇదిలా ఉండగా ఇదే సారపాక ర్యాంపులో గతంలో ఆర్ఐగా పనిచేసిన ముత్తయ్యపై, నాగినేనిప్రోలు



రెడ్డిపాలెం గ్రామానికి చెందిన ఓ నాయకుడిపై ఇసుక మాఫియా దాడులకు ప్రయత్నించినట్లు పలు పత్రికల్లో వార్తలు సైతం వచ్చాయి. అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయాల్సిన అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడంతో ఇసుక మాఫియా దాడులు పరాకాష్టకు చేరుతున్నాయని, అటు పోలీసు, ఇటు రెవెన్యూశాఖ పనితీరుపై ప్రజలు మండిపడుతున్నారు.

## మహా కుంభాభిషేకం విజయవంతం చేయండి



**అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 21 (జనం సాక్షి) :** అన్నపురెడ్డిపల్లి లోని శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీ శ్రీ శ్రీ చిన్న జీయర్ స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో మే 6న జరగనున్న మహా కుంభాభిషేకం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పేర్కొన్నారు. మంగళవారం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ మే 1 నుంచి ఐదు రోజులపాటు సాగనున్న పూజా కార్యక్రమాలు భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలు కమిటీల ఏర్పాటు తదితర అంశాలపై గ్రామస్తులతో చర్చించారు. తొలుత ఎమ్మెల్యే ఆలయంలోని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ మాడవీధుల్లో 40 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సిసి రహదారుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బి స్వర్ణ, ఎంపీడీవో మహాలక్ష్మి, ఆలయ మేనేజర్ పివి రమణ, సర్పంచి లాకావత్ లక్ష్మి, శివాలయ చైర్మన్ మల్లెల నరసింహారావు, పర్స వెంకటేశ్వరరావు, కల్లోజు వెంకటేష్, వనమా గాంధీ, దోసపాటి రాంబాబు, రాము, శివ తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# బెల్లి లలిత విగ్రహానికి ఎమ్మెల్యే గ్రీన్ సిగ్నల్



**భువనగిరి, ఏప్రిల్ 21 (జనం సాక్షి) :** తెలంగాణ గానకోకిల, ప్రజాగాయని, ఉద్యమ గళం బెల్లి లలితక్క విగ్రహాన్ని భువనగిరి పట్టణంలో ఏర్పాటు చేయాలన్న డిమాండ్‌కు స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. విగ్రహ ఏర్పాటుకు ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. భువనగిరిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బెల్లి లలితక్క కుమారుడు సూర్యప్రకాశ్, విగ్రహ కమిటీ సమన్వయకర్త జన్ని వెన్నెలతో పాటు కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భువనగిరిలో విగ్రహ ఏర్పాటుకు తగిన స్థలం కేటాయించాలని, అవసరమైన సహకారం అందించాలని వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లో నింపిన బెల్లి లలితక్కకు భువనగిరిలో విగ్రహం ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమానికి తాము ఎప్పటి నుంచో సిద్ధంగా ఉన్నామని, స్థల సేకరణతో పాటు విగ్రహ ప్రతిష్ఠాపన పనులకు ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో భట్టు రామచంద్రయ్య, సామ మల్లారెడ్డి, పోత్నాక్ ప్రమోద్ కుమార్, పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు, బర్రె జహంగీర్, గుర్రాల శ్రీనివాస్, భువనగిరి శ్రీనివాస్ నేత, జాలిగం విఘ్నేష్, శ్రీనివాసాచార్యులు, మర్రిపల్లి శ్రీనివాసులు, రాసాల నర్సింహా, మర్రి పాండు, గుండెబోయిన సురేష్, చిలుకల రమేష్, మహేష్, గుంటి పవన్, శ్రీరాం మురళికృష్ణ, బడుగు ఉదయ్, చిక్కుల వెంకటేష్, రెడ్ల రేపాక సర్పంచ్ దేశ బోయిన, బాలస్వామి, రాసాల బాలస్వామి, రాసాల నరసింహ, ఏనుగు మల్లారెడ్డి, గుండబోయిన బాలకృష్ణ, కాశపాక మహేష్, ఏడు మేకల మహేష్, వర్రె నరసింహ ఓదరిబాలు, రామ్ రాజ్, భరత్, కొత్తపల్లి ఆనంద్, ఊదరి విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిపై కుప్పకూలిన వృక్షం

- భారీగా ఆస్తి నష్టం



**దేవరకొండ, ఏప్రిల్ 21 (జనం సాక్షి) :** దేవరకొండ పట్టణంలో మంగళవారం మధ్యాహ్నం నుండి ఎడతెరిపి లేకుండా ఈదురు గాలులతో భారీ వర్షం కురిసింది. దింతో పట్టణంలోని 13 వ వార్డుశ్రీశీ మహమ్మద్ అబ్దుల్ సమి ఇంటిపై గాలి వర్షం కారణంగా భారీ వృక్షం ఇంటి పై కుప్పకూలింది. ఒక్కసారిగా కుటుంబ సభ్యులు బయటికి వెళ్లడంతో పెను ప్రమాదం తప్పిందని ఊపిరి పీల్చుకున్నారు. అదృష్టవసత్తు ఎవరికి ఎటువంటి ప్రాణహాని జరగలేదు. కానీ భారీగా నష్టం జరిగింది. ప్రకృతి కారణంగా జరిగిన ఆస్తి నష్టానికి ప్రభుత్వం తరఫున అధికారులు స్పందించి విచారణ చేపట్టి ప్రభుత్వపరంగా ఆదుకోవాలని బాధితుడు కోరారు.

## కమ్యూనిటీ హెల్త్‌సెంటర్‌ను సందర్శించిన డిసిహెచ్ఓ రాజశేఖర్ గౌడ్



**కల్లూరు ఏప్రిల్ 21 (జనం సాక్షి) :** కల్లూరు లోని నూతన కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను డిసిహెచ్ఓ, ఖమ్మం ప్రధాన ఆసుపత్రి సూపర్డెంట్ కేశగాని రాజశేఖర్ గౌడ్ మంగళవారం సందర్శించారు. కల్లూరు పట్టణంలో తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యంలో10.50 కోట్ల రూపాయలతో నిర్మించిన 50 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను ఇటీవల డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అట్టహాసంగా ప్రారంభించడం జరిగింది. ఈ నేపథ్యంలో నూతన కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో ఇన్ వార్డులో రోగులకు అందుతున్న వైద్య సేవలను, ఔట్ పేషెంట్ల నమోదు వివరాలను, మందుల పంపిణీ, ల్యాబ్ సౌకర్యాలను, ఆపరేషన్ థియేటర్, మందుల స్టోర్ రూమ్, ఇంజక్షన్లు వ్యాక్సినేషన్ ప్రక్రియ, హాస్పటల్ వైద్య సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది, నర్సుల యొక్క పనితీరు తదితర అంశాలను డి సి హెచ్ ఓ రాజశేఖర్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో ఇన్ పేషెంట్లుగా జాయిన్ అయి వైద్య సేవలు పొందుతున్న పలువురు రోగుల వార్డులను సందర్శించి అందుతున్న వైద్య సేవలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. నూతన ఆసుపత్రి భవనంలో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు రోగులు డిసిహెచ్ఓ కు తెలిపారు.వైద్యులతో కలిసి ఆసుపత్రి ఆవరణ మొత్తం కలియతిరిగి పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే రోగుల కు అందిస్తున్న వైద్య సేవలు గురించి వైద్యులను అడిగి తెలుసుకుని ఆసుపత్రికి వివిధ రకాల అనారోగ్య సమస్యలతో వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఆస్పత్రి సిబ్బంది, అప్రమత్తంగా ఉంటూ తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, వైద్య సిబ్బంది పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డి సి హెచ్ ఓ తో పాటు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపర్డెంట్ డాక్టర్ బి రమేష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# నకిలీ ఆధార్, పాన్ కార్డులతో బ్యాంక్ సొమ్ముకు కన్నం

- దేవరకొండలో భారీ కేవైసీ మోసం
- దేవరకొండ ఎస్బిఐ బ్రాంచ్‌లో భారీ మోసం
- నలుగురు అరెస్ట్ రూపాయలు 2.42 కోట్లు స్వాధీనం

**నల్లగొండ ప్రతినిధి, ఏప్రిల్ 21 (జనం సాక్షి) :** నల్లగొండ జిల్లా దేవరకొండ పట్టణంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎసిబి బ్రాంచ్‌లో జరిగిన భారీ ఆర్థిక మోసం కేసును పోలీసులు ఛేదించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడితో పాటు నలుగురిని అరెస్ట్ చేసి, రూ. 2,42,10,000 నగదు, 6 స్మార్ట్ మొబైల్ ఫోన్లు, ఒక ల్యాప్‌టాప్‌ను స్వాధీనం చేసుకున్నారు.జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ తెలిపిన వివరాల ప్రకారం, ఈ నెల 13న బ్రాంచ్ మేనేజర్ ఫణీంద్ర నీలకంఠ వెంకట రాఘవపూడి ఇచ్చిన ఫిర్యాదు మేరకు దేవరకొండ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నిందితులు బ్యాంక్‌లోని ఇనాక్టివ్ ఖాతాలను లక్ష్యంగా చేసుకుని, నాన్-బ్రాంచ్ ఫ్రజ అప్డేట్ ప్రక్రియను దుర్వినియోగం చేసి మొత్తం రూ. 2,65,55,268ను అక్రమంగా బదిలీ చేసినట్లు గుర్తించారు.

**మోసం జరిగింది ఇలా :**

ప్రధాన నిందితుడు లెండల చక్రపాణి గత ఐదేళ్లుగా ఎస్బిఐలో కాంట్రాక్ట్ హౌస్‌కీపింగ్ ఉద్యోగిగా పనిచేస్తూ బ్యాంక్ కంప్యూటర్ వ్యవస్థలపై అవగాహన పెంచుకున్నాడు. ఈ పరిచయంతో సూర్యపేట బ్రాంచ్‌లో పనిచేస్తున్న బ్యాంక్ మేనేజర్ పుట్ట వెంకట రామాంజనేయులతో కలసి మోసానికి ప్రణాళిక రూపొందించాడు. రామాంజనేయులు తన అధికారాన్ని ఉపయోగించి ట్రాన్సాక్షన్లు లేని ఇనాక్టివ్ ఖాతాల వివరాలను సేకరించాడు. అనంతరం ఆ ఖాతాదారుల వ్యక్తిగత వివరాలతో నకిలీ ఆధార్,ాూచీ కార్డులు తయారు చేసి, బ్యాంక్ ఉద్యోగుల లాగిన్ వివరాలను గమనించి రద్దీ సమయాల్లో ఖాతాల్లోకి ప్రవేశించారు. ఖాతాలకు కొత్త మొబైల్ నంబర్లను అప్డేట్ చేసి,యెనో యాప్ ద్వారా కొత్త యూజర్ ఐడీలు సృష్టించి, ఆన్‌లైన్ ద్వారా డబ్బులను ఇతర ఖాతాలకు బదిలీ చేశారు.తరువాత, మిగిలిన నిందితులు కేతవత్ రాంలాల్, మారేపల్లి శివ తమ పరిచయాల ద్వారా ఇతరుల బ్యాంక్ ఖాతాలను కమిషన్ ఆశ చూపించి సేకరించి, వాటి ద్వారా నగదు విత్‌డ్రా చేసి పంచుకున్నారు. ముందుగా నిర్ణయించిన విధంగా 45% చక్రపాణి, రామాంజనేయులు, 10% రాంలాల్, శివ మధ్య పంచుకున్నట్లు విచారణలో వెల్లడైంది.

**మోసం వెలుగులోకి వచ్చింది ఇలా :**

హైదరాబాద్ కోటి బ్రాంచ్‌కు చెందిన ఖాతాదారుడు పల్లటి నరేందర్ ఖాతాలో అక్రమంగా ఫ్రజ అప్డేట్ జరగడంతో అతనికి ఇమెయిల్ అలర్ట్ రావడం జరిగింది. వెంటనే బ్యాంక్‌ను సంప్రదించడంతో ఈ భారీ మోసం వెలుగులోకి వచ్చింది.

**అరెస్ట్ అయిన నిందితులు :**

లెండల చక్రపాణి (హౌస్‌కీపింగ్ ఉద్యోగి, దేవరకొండ),పుట్ట




వెంకట రామాంజనేయులు (మేనేజర్, సూర్యపేట),కేతవత్ రాంలాల్ (రికవరీ ఏజెంట్, మిర్యాలగూడ),మారేపల్లి శివ (ఫోటోగ్రాఫర్, దేవరకొండ). స్వాధీనం చేసుకున్న వస్తువులు:నిందితుల వద్ద నుంచి రూ. 1,10,60,000 నగదు బెనిఫిషియరీ ఖాతాల నుంచి రూ. 1,31,50,000 రికవరీ,మొత్తం రూ. 2,42,10,000 నగదు, 6 స్మార్ట్ ఫోన్లు, ల్యాప్‌టాప్ ఈ కేసును డీఎస్పీ ఎం.వి. శ్రీనివాసరావు పర్యవేక్షణలో, ఇన్స్పెక్టర్ పీ. వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు సాంకేతిక, శాస్త్రీయ ఆధారాలతో దర్యాప్తు చేసి నిందితులను అరెస్ట్ చేశాయి. కేసును ఛేదించిన పోలీస్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు. బ్యాంకు ఖాతాదారులు తమ ఖాతాలో జరిగే మార్పులు కేవైసీ అప్డేట్లపై అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు.

## విపణి

# దశాబ్దాలుగా యాపిల్‌లోనే..

### టిమ్‌కుక్ ఆస్తి ఎంతో తెలుసా..?

**వాషింగ్టన్:**సీఈఓగా టెక్ దిగ్గజం యాపిల్‌ను 15 ఏళ్లుగా నడిపిస్తున్నారు. 2011లో బాధ్యతలు చేపట్టాక కంపెనీ షేరు విలువ 20 రెట్లు పెరిగింది. కంపెనీ విలువ నాలుగు ట్రిలియన్ డాలర్లకు చేరింది. ఈ లెక్కన ఆ సీఈఓ టిమ్‌కుక్ ఆస్తిపాస్తులు కూడా గట్టిగానే ఉంటాయనిపిస్తుంది కదా..!



ప్రపంచవ్యాప్తంగా యాపిల్‌ను అత్యంత విలువైన సంస్థగా మార్చే క్రమంలో టిమ్‌కుక్ ఆస్తులు కూడా పెరిగాయి. ఫోర్బ్స్ తాజా గణాంకాల ప్రకారం.. ఆయన ఆస్తుల నికర విలువ 2.9 బిలియన్ డాలర్లు (రూ.27వేలకోట్లు పైమాటే). ఆ మొత్తంలో ఎక్కువభాగం యాపిల్ స్టాక్స్ రూపంలోనే ఉంది. కుక్ వద్ద 30 లక్షల షేర్లు ఉన్నాయి. అయినా సరే కంపెనీ వాటాలో ఒక శాతానికంటే తక్కువ కావడం గమనార్హం .ఐబీఎంలో 12 ఏళ్లు పనిచేసిన అనంతరం 1998లో యాపిల్‌లో చేరిన టిమ్‌కుక్.. ప్రారంభంలో ఆపరేషన్స్ అండ్ సప్లయి చైన్ విభాగాల్లో పనిచేశారు. తర్వాత స్టీవ్‌జాబ్స్ ఆధ్వర్యంలో చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ స్థాయికి ఎదిగారు. అనారోగ్య కారణాలతో స్టీవ్‌జాబ్స్ వైదొలగడంతో 2011లో సీఈఓగా బాధ్యతలు చేపట్టారు.

**అంకెల్లో టిమ్‌కుక్ ఘనత..**

2025, సెప్టెంబర్‌తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో యాపిల్ 112 బిలియన్ డాలర్ల నికర ఆదాయాన్ని ఆర్జించింది. 2010 ఆదాయంతో పోలిస్తే 8 రెట్లు ఎక్కువ. ఈ సమయంలో అమెరికా- చైనా మధ్య ఉద్రిక్తతలు ఉన్నప్పటికీ.. లాభంలో 699 శాతం వృద్ధి కనిపించింది. యాపిల్ 23 దేశాల్లో 540కి పైగా స్టోర్లను నడుపుతోంది. టిమ్ వచ్చాకే 200 స్టోర్లను ఏర్పాటుచేశారు. అధిక సంఖ్యలో ఉత్పత్తులను తయారు చేయడం కాదు.. మార్పు తెచ్చేవాటిని రూపొందించడమే మన లక్ష్యం అని కుక్ చెప్తుంటారు. యాపిల్ జనవరి గణాంకాల ప్రకారం.. ప్రపంచవ్యాప్తంగా 2.5 బిలియన్ యాక్టివ్ డివైజ్‌లు ఉన్నాయి.


**పెరిగిన యాపిల్ షేర్లు..**

టిమ్ కుక్ వైదొలగనుండటంతో.. హార్డ్‌వేర్ ఇంజినీరింగ్ విభాగం సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా పనిచేస్తున్న జాన్ టర్నెస్ కొత్త సీఈఓగా రానున్నారు. ఇటీవలే యాపిల్ మార్కెట్ విలువను ఎన్విడియా దాటేసింది. ఇక తాజా ప్రకటనతో యాపిల్ షేర్ విలువ ఒక శాతానికి పైగా పెరిగింది

# యాపిల్ సీఈవోగా జాన్ టర్నెస్

టెక్ దిగ్గజం యాపిల్ తన నాయకత్వంలో భారీ మార్పులను ప్రకటించింది. ఎన్విడియాతో పోటీకి అనుగుణంగా కొత్త నాయకుడిని ఎంపిక చేసింది. 15 ఏళ్లుగా కంపెనీకి సీఈవోగా సేవలు అందించిన టిమ్ కుక్ (౧తిఎ అనీనీఎ) ఆ పదవి నుంచి వైదొలగనున్నారు. హార్డ్‌వేర్ ఇంజినీరింగ్ విభాగం సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా పనిచేస్తున్న జాన్ టర్నెస్‌కు కొత్త సీఈవోగా పగ్గాలు అప్పగించింది. సెప్టెంబర్ 1వ తేదీన ఆయన దీనిని స్వీకరించనున్నారు. ఇక ఇప్పటివరకు సీఈవో స్థానంలో ఉన్న టిమ్ కంపెనీ ఎగ్జిక్యూటీవ్ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు. సీఈవోగా కుక్ 2011లో బాధ్యతలు చేపట్టాక కంపెనీ షేరు విలువ 20 రెట్లు పెరిగి ఆర్థిక మహాశక్తిగా ఉదయించింది. ఇక జానీ స్రొజీని కంపెనీ చీఫ్ హార్డ్‌వేర్ ఆఫీసర్‌గా నియమించింది. ఇక గతంలో జాన్ టర్నెస్ నాయకత్వం వహించిన హార్డ్‌వేర్ ఇంజినీరింగ్ విభాగానికి సీనియర్ టామ్ మెరీబ్‌కు అప్పగించారు.





**ఎన్విడియాతో పోటీకి సై..**

ఈ నాయకత్వ మార్పుతో యాపిల్ ఆపరేషనల్-సప్లైచైన్ నైపుణ్యాల నుంచి హార్డ్‌వేర్, ఏఐ వైపు దృష్టి మరల్చినట్లైంది. ముఖ్యంగా చిప్ దిగ్గజం ఎన్విడియాతో టెక్నాలజీ, ఏఐ విభాగంలో పోరుకు సిద్ధమవుతోంది. ఇటీవలే ఎన్విడియా యాపిల్ మార్కెట్ విలువను దాటేసింది. 2001లో యాపిల్‌లో చేరిన టర్నెస్‌కు ఇప్పుడు వయసు 50 ఏళ్లు. ఆయన సుదీర్ఘకాలం కంపెనీని నడిపించవచ్చన్న అంచనాలున్నాయి. కంపెనీ కీలక ప్రాజెక్టులైన మ్యాక్, ఐపాడ్స్, ఎయిర్‌పాడ్స్ డిజైనింగ్, డెవలప్‌మెంట్‌లో కీలక పాత్ర పోషించారు. మ్యాక్ విక్రయాలను పుంజుకొనేలా చేసేందుకు 'ప్రో'ను తీసుకొచ్చారు.

## గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 5.25 | ₹ 5.27 |

**బంగారం ధరలు** (10 గ్రాములు)
హైదరాబాద్

| ₹ 1,42,800 (22 క్యారెట్లు) | ₹ 1,55,780 (24 క్యారెట్లు) |
|---|---|

**వెండి ధరలు (కేజీ)**
హైదరాబాద్
₹ 2,80,000

# తెలంగాణ గ్రామీణ బ్యాంక్ అద్భుత పనితీరు

- **2025-26 ఆర్థిక సంవత్సరంలో పన్ను తర్వాతి లాభం**
- **89.96% వృద్ధితో రూ.1,282.84 కోట్లకు చేరిక**

తెలంగాణ గ్రామీణ బ్యాంక్
TELANGANA GRAMEENA BANK
Scheduled Bank Owned by Government

**హైదరాబాద్, ఏప్రిల్ 21 (జనంసాక్షి):** మార్చి 31, 2026తో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బ్యాంక్ ఆడిట్ చేసిన ఆర్థిక ఫలితాలను తెలంగాణ గ్రామీణ బ్యాంక్ పాలక మండలి ఆమోదించింది. అన్ని కీలక ప్రమాణాలలోనూ బ్యాంక్ అత్యంత పటిష్టమైన పనితీరును కనబరిచింది. పన్ను తర్వాతి లాభం (పీఏటీ) గత ఏడాదితో పోలిస్తే (వైఓవై) 89.96% భారీ వృద్ధితో ?1,282.84 కోట్లకు చేరింది. మొత్తం డిపాజిట్లు 7.58% వృద్ధితో ?34,604.69 కోట్లకు చేరుకోగా, స్థూల రుణాల విలువ 12.11% పెరిగి ?46,547.81 కోట్లకు చేరింది. బ్యాంక్ మొత్తం వ్యాపారం ?81,152.50 కోట్లను అధిగమించి, 10.14% ఆరోగ్యకరమైన వృద్ధిని నమోదు చేసింది. నికర వడ్డీ మార్జిన్ 3.99% నుండి 4.33%కి మెరుగుపడగా, రుణాలపై రాబడి 9.83% వద్ద నిలిచింది. నిర్వహణ సామర్థ్యం కూడా గణనీయంగా మెరుగుపడింది. గత సంవత్సరంలో 45.38%గా ఉన్న వ్యయాల నిష్పత్తి భారీగా తగ్గి 39.47%కి చేరింది. బ్యాంక్ తన ఆస్తులపై రాబడిని (ఆర్ఓఏ) 2.13% వద్ద, ఈక్విటీపై రాబడిని (ఆర్ఓఈ) 14.10% వద్ద ఆరోగ్యకరమైన స్థాయిలో కొనసాగించింది.

**మూలధన పర్యాప్తత, ఆస్తుల నాణ్యత**

మార్చి 31, 2026 నాటికి బ్యాంక్ మూలధన పర్యాప్తత నిష్పత్తి (సీఆర్ఏఆర్) అత్యంత పటిష్టంగా 26.24% వద్ద నిలిచింది (గత సంవత్సరం ఇది 25.42%); ఇది నియంత్రణ సంస్థలు నిర్దేశించిన కనీస పరిమితి అయిన 9% కంటే చాలా ఎక్కువగా ఉంది. స్థూల నిరర్థక ఆస్తులు (జీఎన్ పీఏ) స్థూల రుణాలలో 1.98%కి మెరుగుపడ్డాయి (గత సంవత్సరం ఇది 2.10%గా ఉంది), కాగా నికర నిరర్థక ఆస్తులు (ఎన్ఎన్ పీఏ) నికర రుణాలలో 0.00% అనే అత్యంత ఆదర్శప్రాయమైన స్థాయి వద్ద కొనసాగాయి. ఈ ఫలితాలపై వ్యాఖ్యానిస్తూ చైర్మన్ కె.ప్రతాప రెడ్డి మాట్లాడుతూ "తెలంగాణ గ్రామీణ బ్యాంక్‌కు 2025-26 ఆర్థిక సంవత్సరం నిజంగా ఒక అద్భుతమైన సంవత్సరంగా నిలిచింది. మా పన్ను అనంతర లాభం దాదాపు రెట్టింపు అయ్యింది. 89.96% వృద్ధితో ?1,282.84 కోట్లకు చేరింది. వివేకవంతమైన రుణాల పంపిణీ, డిజిటల్ ఆవిష్కరణలు, తెలంగాణలోని సెమీ-అర్బన్, గ్రామీణ ప్రాంతాలలో మా మూలాలను బలోపేతం చేసుకోవడంపై మేము నిరంతరం దృష్టి సారించడం వల్లే ఈ వృద్ధి సాధ్యమైంది. గ్రామీణ తెలంగాణ ప్రాంతాలలో ఇప్పుడు మేము దాదాపు నాలుగో వంతు మార్కెట్ వాటాను కలిగి ఉన్నాము, ఇది నిజంగా ఈ ప్రాంతాలలో మమ్మల్ని అత్యంత ప్రాధాన్యత గల బ్యాంక్‌గా నిలబెట్టింది. నికర నిరర్థక ఆస్తులు (ఎన్ పీఏ) సున్నా వద్ద ఉండటం మరియు మా మూలధన పర్యాప్త నిష్పత్తి నియంత్రణ సంస్థల అవసరాల కంటే దాదాపు మూడు రెట్లు అధికంగా 26.24% వద్ద పటిష్టంగా ఉండటంతో, మా బ్యాలెన్స్ షీట్ గతంలో కంటే బలంగా ఉంది. తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు నిరంతరం మద్దతునిచ్చే సుస్థిర వృద్ధిని సాధించడానికి మేము పూర్తిగా కట్టుబడి ఉన్నాము" అని అన్నారు.



# రాత్రిపూటా భగభగలే..

## వేసవి తాపం.. వేడి రాత్రులతో వేగేదెలా!

**న్యూఢిల్లీ:**దేశంలో నానాటికీ వేసవి తాపం పెరుగుతోంది. గరిష్ఠ ఉష్ణోగ్రతలు పైపైకి ఎగబాకుతున్నాయి. ఈ సెగలు పగటి సమయానికే పరిమితం కావడంలేదు. చల్లగా ఉండాల్సిన రాత్రుళ్లు కూడా భగ్గుమంటున్నాయి. పగలంతా భానుడి సెగకు దిమ్మెరపోతున్న జనానికి సూర్యాస్తమయం తర్వాత కూడా ప్రాణాలు తెరిపినపడటంలేదు. కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా 6.4 డిగ్రీల సెల్సియస్ మేర అధికంగా నమోదవుతున్నాయి. అయినా పగటి సెగలతో పోలిస్తే 'వేడి రాత్రుల'ను ఎదుర్కోవడానికి దేశంలో సరైన కార్యాచరణ ఉండటంలేదన్న విమర్శలు ఉన్నాయి. ఈ ఏడాది ఎల్‌నినో వాతావరణ పోకడ ఉత్పన్నమయ్యే అవకాశం ఉందన్న అంచనాల నేపథ్యంలో అప్రమత్తత అవసరమని నిపుణులు హెచ్చరిస్తున్నారు.



**ఏమిటీ వేడి రాత్రి?**

రాత్రి ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా 4.5 డిగ్రీల సెల్సియస్ నుంచి 6.4 డిగ్రీల సెల్సియస్ మేర ఎక్కువగా ఉంటే దాన్ని వేడి రాత్రిగా పేర్కొంటున్నారు. 6.4 డిగ్రీల సెల్సియస్‌ను మించితే దాన్ని తీవ్రస్థాయి వేడి రాత్రిగా అభివర్ణిస్తున్నారు. వడగాల్పుల సీజన్‌లో ఈ పరిస్థితి ఎక్కువగా కనిపిస్తుంటుంది. కొన్నిరోజుల పాటు పగటివేళ గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల సెల్సియస్ దాటుతుంటాయి.ఆ తర్వాత కొద్దిరోజులపాటు 'వేడి రాత్రుల' పరిస్థితి ఉత్పన్నమవుతుంటుంది. 1980 నుంచి 2020 మధ్య కాలంలో దశాబ్దానికి 2-8 రోజుల చొప్పున వేడి రాత్రులు పెరిగినట్లు గత ఏడాది నిర్వహించిన ఒక అధ్యయనంలో వెల్లడైంది. ఈశాన్య, వాయవ్య, దక్షిణ భారత్‌లో ఈ పరిస్థితి ఎక్కువగా ఉంది. పెద్ద నగరాల్లో ఈ పరిస్థితి తీవ్రంగా ఉంది.

**ఇలా ఎందుకు?**


ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పులు, స్థానిక పట్టణీకరణ కలిసి రాత్రి ఉష్ణోగ్రతలను పెంచుతున్నాయి. పగటివేళ పుట్టుకొచ్చిన వేడి.. సూర్యాస్తమయం తర్వాత వాతావరణంలోకి వెళ్లిపోవాలి. అలా వెళ్లకుండా గ్రీన్‌హౌస్ వాయువులు అడ్డుకుంటున్నాయి. వేడిని ఒడిసిపట్టుకుంటున్నాయి. దీంతో రాత్రి సమయంలోనూ సెగలు కొనసాగుతున్నాయి. భారత నగరాల్లో 'అర్బన్ హీట్ ఐలాండ్ ఎఫెక్ట్'తో పరిస్థితి తీవ్రమవుతోంది. నగరాల్లో తారు రోడ్లు, కాంక్రీటు, గాజుతో చేసిన నిర్మాణాలు పగటి వేళలో వేడిని అధికంగా శోషించుకుంటున్నాయి. రాత్రివేళలో దీన్ని నెమ్మదిగా విడుదల చేస్తున్నాయి. ఇదే సమయంలో కిక్కిరిసిపోతున్న నిర్మాణాలు, ఎత్తయిన భవనాలు గాలి ప్రవాహానికి అడ్డంకిగా మారుతున్నాయి. వేడిని నేలకు దగ్గర్లోనే బంధించేస్తున్నాయి. గాల్లో పెరుగుతున్న తేమ.. పరిస్థితిని సంక్లిష్టం చేస్తోంది. తేమతో కూడిన గాలి వేడిని ఎక్కువగా ఒడిసిపడుతుంది. అధిక తేమ వల్ల ఏసీలపై ఆధారపడటం పెరుగుతుంది. దీనివల్ల వ్యర్థ వేడి వెలుపలికి వచ్చేస్తుంది. ఇది 'ఫీడ్‌బ్యాక్ లూప్'నకు దారితీస్తుంది. ఫలితంగా పట్టణ ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరుగుతాయి.


**శరీరంపై ఎలాంటి ప్రభావం?**

రాత్రివేళ ఒకింత చల్లగా ఉంటే శరీర ఉష్ణోగ్రతను నియంత్రించుకోవడానికి వీలవుతుంది. ప్రశాంతంగా నిద్రించొచ్చు. రాత్రుళ్లు వేడిగా ఉంటే.. పగటివేళ తీవ్ర సెగ బారినపడ్డ శరీరం కోలుకోవడానికి సమయం ఉండదు. గాల్లో తేమ పెరిగినప్పుడు పరిస్థితి మరింత సంక్లిష్టంగా మారుతుంది. శరీరానికి ప్రాథమిక కూలింగ్ యంత్రమైన.. చెమట వ్యవస్థ సమర్థతను ఇది తగ్గిస్తుంది. ఫలితంగా ఒళ్లు అంత సులువుగా చల్లబడదు. అంతిమంగా డీహైడ్రేషన్, నిద్రలో ఇబ్బందులు, గుండె, రక్తనాళ వ్యవస్థపై ఒత్తిడి, అధిక ఉష్ణోగ్రతలతో ముడిపడ్డ రుగ్మతలు ఉత్పన్నమవుతాయి. వృద్ధులు, చిన్నారులు; గుండె, శ్వాస సంబంధ సమస్యలున్నవారికి ఇది మరిన్ని ఇబ్బందులు కలిగిస్తుంది. అధిక ఉష్ణోగ్రత రాత్రులు ఎక్కువకాలం సాగితే తీవ్ర నిస్సత్తువ, చిరాకు పెరుగుతాయి.

**విరుగుడేంటి?**

శీతల పైకప్పులు .ఎండను పరావర్తనం చెందించే పేవ్‌మెంట్లు.చెట్లను పెంచడం
గాలి ఎక్కువగా ప్రసరించే కారిడార్లు





## ష్..గప్‌చుప్..

6 గంటల తర్వాత మూగబోయాయి. చివరి రోజు అన్ని పార్టీలు ముమ్మర ప్రచారం నిర్వహించాయి. తమిళనాడులోని మొత్తం 234 స్థానాలకు, బంగాల్‌లో తొలి విడతలో 152 సీట్లకు ఈ నెల 23న పోలింగ్ జరగనుంది. ఇందుకోసం ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేస్తోంది.

**తమిళనాడులో ముగిసిన ఎన్నికల ప్రచారం**

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ముగిసింది. ఆ రాష్ట్రంలో ఉన్న మొత్తం 234 శాసనసభ స్థానాలకు ఒకే విడతలో ఏప్రిల్ 23న పోలింగ్ జరగనుంది. మొత్తం 4 వేల 23 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. సుమారు 5.73 కోట్ల మంది ఈ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వయోవృద్ధులు, వికలాంగుల సౌకర్యార్థం ఎన్నికల సంఘం ఇప్పటికే ఇంటి నుంచే ఓటు వేసే సదుపాయాన్ని కల్పించింది. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించేందుకు, వేలాది పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. మే 4న ఓట్లు లెక్కించి ఎన్నికల ఫలితాలను ఎన్నికల సంఘం విడుదల చేయనుంది.

**బంగాల్ విడత పోలింగ్‌కు సర్వం సిద్ధం**

బంగాల్ శాసనసభ ఎన్నికల తొలి విడత పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. మొత్తం 152 అసెంబ్లీ నియోజకవర్గాల్లో హోరాహోరీగా సాగిన ఎన్నికల ప్రచారం ఈ సాయంత్రం ముగిసింది. ఈ నెల 23న రాష్ట్రవ్యాప్తంగా ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కానుంది. మొత్తం 1,478 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. 16 జిల్లాల్లో పోలింగ్ జరగనుంది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 6.82 కోట్ల మంది ఓటర్లు ఉండగా మొదటి విడత ఎన్నికల్లో సుమారు 3.5 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 40 వేలకుపైగా పోలింగ్ కేంద్రాలను ఎన్నికల సంఘం ఏర్పాటు చేసింది. దాదాపు 10 వేల 361 పోలింగ్ కేంద్రాలను పూర్తిగా మహిళా సిబ్బందితోనే నిర్వహించనున్నారు. వృద్ధులు, వికలాంగుల కోసం వీల్ చైర్లు, ప్రత్యేక క్యూ లైన్లను ఏర్పాటు చేశారు. ఎండ తీవ్రత దృష్ట్యా తాగునీరు, నీడ వంటి వసతులను కల్పించారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు వేలాది పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

# 100% ఇథనాల్ బ్లెండింగ్ సాధించాలి: నితిన్ గడ్కరీ

**న్యూఢిల్లీ:**భవిష్యత్‌లో 100 శాతం ఇథనాల్ బ్లెండింగ్ సాధించాలని కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ సూచించారు. పశ్చిమాసియా సంక్షోభంతో ఇంధన సరఫరాలో ఆటంకాలు ఎదుర్కొంటున్నామని గుర్తుచేశారు. ఇలాంటి సమస్యలను అధిగమించేందుకు ఇంధన రంగంలో స్వయం సమృద్ధి సాధించాల్సిన అవసరముందన్నారు. దిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "భారత్ ఇంధన రంగం 87 శాతం దిగుమతులపైనే ఆధారపడుతోంది. ఇందుకోసం ఏకంగా ఏటా రూ.22 లక్షల కోట్లను ఖర్చుచేస్తోంది. కాలుష్యాన్ని తగ్గించేందుకు ఇంధన ప్రత్యామ్నాయ ఉత్పత్తులపై దృష్టి సారించాలి. కేవలం ఇథనాల్‌తోనే కాకుండా చెత్త నుంచి హైడ్రోజన్ తయారీ వంటి వినూత్న పద్ధతులకు ప్రాధాన్యం ఇవ్వాలి. ముఖ్యంగా పెట్రోల్, డీజిల్‌తో నడిచే వాహనాల వినియోగం తగ్గించాలి" అని గడ్కరీ అన్నారు. పెట్రోల్ ఉత్పత్తుల్లో 20 శాతం ఇథనాల్ వాడకంపై సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న తప్పుడు ప్రచారాలను తోసిపుచ్చారు. అంతేకాకుండా ఆటోమొబైల్ కంపెనీలు వాహనాల ధరల మీదనే కాకుండా ఇథనాల్ వంటి ప్రత్యామ్నాయ ఇంధనాలకు అనుకూలంగా ఉండేలా నాణ్యమైన ఇంజన్ల తయారీపై దృష్టి సారించాలన్నారు.



# త్రిస్సూర్ బాణసంచా పరిశ్రమలో పేలుడు..

ఉండవచ్చని అధికారులు అంచనా వేశారు.సమీప ప్రాంతాల్లోనూ బాణసంచా నిల్వ కేంద్రాలు ఉండటం, వరుసగా పేలుడు జరగడంతో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడిందని రెస్క్యూ బృందాలు వెల్లడించాయి. అయితే, అధిక ఉష్ణోగ్రతలు ప్రమాదానికి ఓ కారణం కావచ్చని అనుమానిస్తున్నారు. బాణసంచా పేలుడు ఘటనపై ముఖ్యమంత్రి పినరయి విజయన్ తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సహాయక చర్యలు ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించేందుకు స్థానిక మెడికల్ కాలేజీలో ఏర్పాట్లు చేయాలని ఆరోగ్యశాఖ మంత్రి వీణా జార్జ్ అధికారులకు సూచించారు. తీవ్రంగా గాయాలైన బాధితులకు మెరుగైన చికిత్స అందించేందుకు ఇతర రాష్ట్రాల వైద్య నిపుణుల సాయం తీసుకోవాలని సూచించారు.

# ఇరాన్‌కు చైనా సైనిక సహాయం

టెహ్రాన్(జనంసాక్షి):ఐక్యరాజ్యసమితిలో యూఎస్ మాజీ రాయబారి, రిపబ్లికన్ నేత నిక్కీ హేలీ సంచలన ఆరోపణలు చేశారు. హర్మూజ్ జలసంధి వద్ద ఇరాన్ పతాకంతో ప్రయాణిస్తున్న 'తౌస్కా' అనే వాణిజ్య నౌకను ఇటీవల అమెరికా సీజ్ చేసిన సంగతి తెలిసిందే. ఆ నౌకలో క్షిపణి తయారీలో ఉపయోగించే రసాయనాలు ఉన్నాయని నిక్కీ హేలీ పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె ఎక్స్ వేదికగా ఓ పోస్టు పెట్టారు. ఇటీవల హర్మూజ్ జలసంధిలో అమెరికా స్వాధీనం చేసుకొన్న నౌక చైనా నుంచి ఇరాన్‌కు వెళుతుందని నిక్కీ హేలీ పేర్కొన్నారు. క్షిపణి తయారీలో వినియోగించే రసాయ నాలను అందులో తరలిస్తున్నట్లు ఆరోపించారు. నౌకను ఆపాలని యూఎస్ దళాలు అనేకసార్లు హెచ్చరించినా, అది పట్టించు కోలేదన్నారు. దీంతో యుద్ధంలో ఇరాన్‌కు చైనా సైనిక సాయం అందిస్తోందనే విషయాన్ని తోసిపుచ్చలేమని వ్యాఖ్యానించారు.

**నౌకను తక్షణమే విడుదల చేయండి..**

అమెరికా తమ వాణిజ్య నౌకను సీజ్ చేయడంపై ఇరాన్ విదేశాంగ శాఖ తీవ్రంగా మండిపడింది. నౌకను, అందులోని సిబ్బందిని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేసింది. ఇది వెంటనే జరగకపోతే.. తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఓ ప్రకటనలో అమెరికాను హెచ్చరించింది. ఈ ఆపరేషన్‌లో సిబ్బందిని, వారి కుటుంబాలను బెదిరించి అమెరికా దళాలు.. బందీలుగా చేసుకున్నాయని ఆరోపించింది. అంతర్జాతీయ సంస్థలు వెంటనే ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని, నౌకను, అందులోని సిబ్బంది క్షేమంగా విడుదలయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరింది. జాతీయ ప్రయోజనాలను, తమ పౌరుల హక్కులను కాపాడుకొనేందుకు ఇరాన్ అన్ని మార్గాలను వాడుతుందని వెల్లడించింది.

# రేవంత్ రెడ్డి రాహువు ... కేసీఆర్ కేతువు

- కేసీఆర్, రేవంత్ రెడ్డిలపై నిప్పులు చెరిగిన కేంద్ర మంత్రి బండి సంజయ్
- కరీంనగర్ రేకుర్తిలో చెరువు పునరుజ్జీవ పనులకు శంకుస్థాపన చేసిన కేంద్ర మంత్రి.
- కరీంనగర్ లో ఇకపై గల్లీగల్లీలో రోడ్లు నిర్మిస్తామని ప్రకటించిన బండి సంజయ్.



కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 21 (జనంసాక్షి) :

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాహువు అయితే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కేతువు అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అభివర్ణించారు. నువ్వు చావాలంటే నువ్వు చావాలంటూ ఒకరికొకరు పైకి తిట్టుకుంటూ ఇద్దరూ కలిసి తెలంగాణ ప్రజలను చంపుకుతింటున్నారని మండిపడ్డారు. కాళేశ్వరంసహా కేసీఆర్ కుటుంబం చేసిన అవినీతిని కప్పిపుచ్చేందుకు రేవంత్ రెడ్డి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని చెప్పారు. కాళేశ్వరంలో రూ.లక్ష కోట్ల అవినీతి జరిగిందని గత ఎన్నికల్లో చెప్పిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక రూ.9 వేల కోట్లకే పరిమితమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీ నిర్మాణాలపైనే విచారణ జరపాలని సీబీఐకి లేఖ రాయడమే ఇందుకు నిదర్శనమన్నారు. కేసీఆర్ అవినీతి బయటపడాలంటే రూ.లక్ష కోట్ల కాళేశ్వరం నిర్మాణంపై విచారణ జరపాల్సి ఉందన్నారు. రేవంత్ రెడ్డి మాత్రం కేసీఆర్ ను కాపాడాలనే ఉద్దేశంతోనే డిజైన్ లోపాలతో నిర్మించిన మేడగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీలపై మాత్రమే సీబీఐ విచారణ కోరుతున్నారని, రేవంత్ కు దమ్ముంటే లక్ష కోట్ల రూపాయల కాళేశ్వరం అవినీతిపై విచారణ కోరుతూ సీబీఐకి లేఖ రాయాలని సవాల్ విసిరారు. మంగళవారం రోజు కరీంనగర్ లోని రేకుర్తి చెరువు సుందరీకరణ పనులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ శంకుస్థాపన చేశారు. అనంతరం మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, కార్పొరేటర్లు గుగ్గిళ్ల రమేశ్, బోయినిపల్లి ప్రవీణ్ రావు, బండ రమణారెడ్డి తదితరులతో మీడియాతో రేవంత్ రెడ్డి, కేసీఆర్ లపై నిప్పులు చెరిగారు. కరీంనగర్ కార్పొరేషన్ అభివృద్ధిలో భాగంగా అమ్రుత్ 2 పథకంలో భాగంగా 3 చెరువుల పునరుజ్జీవం కోసం 5 కోట్ల 82 లక్షల రూపాయల నిధులను కేంద్రం మంజూరు చేసిందని, అందులో భాగంగా 1 కోటి 98 లక్షల రూపాయలతో మంగళవారం రోజు రేకుర్తి చెరువు పునరుజ్జీవ పనులకు శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందని, డ్రైనేజీ నీరు చెరువులోకి రాకుండా చర్యలు తీసుకోవడంతోపాటు రేకుర్తి చెరువును అందంగా తీర్చిదిద్ది కరీంనగర్ ప్రజలు కుటుంబాలతో కలిసి వచ్చి సేద తీరేలా మినీ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని, దీంతోపాటు కరీంనగర్ గల్లీలోని రోడ్లను నిర్మించాలని నిర్ణయించామని, రాజకీయాలకు అతీతంగా కరీంనగర్ లోని గుంతలు పడ్డ అన్ని గల్లీల్లో రోడ్లను నిర్మిస్తామన్నారు. కాళేశ్వరం విషయంలో లక్ష కోట్ల రూపాయల స్కాం జరిగిందని గత ఎన్నికల్లో పదేపదే చెప్పిన రేవంత్ రెడ్డి, సీఎం అయ్యాక అన్నారం, సుందిళ్ల, మేడిగడ్డ బ్యారేజీ అక్రమాల పైనే విచారణ జరపాలని సీబీఐకి లేఖ రాశారు. నిజానికి వాటి విలువ రూ.9 వేల కోట్లు మాత్రమే అని డిజైన్ లోపాలవల్లే ఆయా బ్యారేజీలు డ్యామేజీ అయ్యాయని అందరికీ తెలుసుని అయినా లక్ష కోట్ల ధనం వృథాపైనా, అవినీతిపైన సీబీఐ విచారణ జరపాలని ఎందుకు కోరడం లేదు? కేసీఆర్ కుటుంబాన్ని కాపాడటానికే రేవంత్ రెడ్డి చాలా తెలివిగా 9 వేల కోట్లపైనే విచారణ జరపాలని సీబీఐ లేఖ రాస్తున్నారు. మోటార్ల కొనుగోలులోనే పెద్ద అవినీతి చేశారు. కేసీఆర్, రేవంత్ రెడ్డి వ్యవహారంపై కాళేశ్వరం విషయంలో వీళ్లు ఆడుతున్న డ్రామాలపై తెలంగాణ ప్రజలకు త్వరలోనే లేఖ రాస్తామన్నారు. జీవన్ రెడ్డి విషయంలో కాంగ్రెస్ పార్టీ ద్వంద విధానాలను పాటిస్తోందని, జీవన్ రెడ్డిని పార్టీలో చేర్చుకోవడం ఇష్టం లేక అలిగి ఢిల్లీ పోయారని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారని, వాళ్లే బీజేపీతో బీఆర్ఎస్ పొత్తు కోసం పోయారని అంటున్నారు. అన్నీ అబద్దాలే బీఆర్ఎస్ తో బీజేపీ పొత్తే ఉండదని, బీఆర్ఎస్ తో పొత్తు పెట్టుకున్న చరిత్ర కాంగ్రెస్ దే అని భవిష్యత్తులో జరిగేది అదే. బీజేపీ ఎన్నడూ బీఆర్ఎస్ తో పొత్తు పెట్టుకునే ప్రసక్తే లేదని, ఎంపీ, ఎమ్మెల్యే ఎన్నికలొస్తే బీజేపీ గెలుస్తదన్నారు. తేజస్వీ సూర్య వ్యాఖ్యలను కాంగ్రెస్, బీఆర్ఎస్ వక్రీకరించాయని, తెలంగాణ ఉద్యమకారులను దేశ భక్తులతో పోల్చారని తేజస్వీ నాతో చెప్పారని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు.

## ఎట్టకేలకు గోపి నగర్ డ్రైనేజీ సమస్యకు పరిష్కారం



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 21 (జనంసాక్షి) :** శేరిలింగంపల్లి డివిజన్ గోపినగర్ పరిధిలోని భూగర్భ డ్రైనేజీ సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. డ్రైనేజీ సమస్య తీరడంతో గోపి నగర్ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు మంగళవారం డివిజన్ సీనియర్ నాయకులు చింతకింది రవీందర్ గౌడ్ గోపి నగర్ పరిధి ఇంటి నెంబర్ 10-95/14 నుండి 10-95/75/1 వరకు నెలకొని ఉన్న భూగర్భ డ్రైనేజీ సమస్యను అధికారులు పరిష్కరిస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికులతో కలిసి రవీందర్ గౌడ్ మాట్లాడుతూ గోపి నగర్ లో సుదీర్ఘకాలంగా భూగర్భ డ్రైనేజీ సమస్య నెలకొని ఉందని, కాలనీవాసులు ఈ సమస్య ద్వారా అనేక ఇబ్బందులను ఎదుర్కోవడం జరిగిందని గుర్తు చేశారు. ప్రస్తుతం అధికారులు చేపట్టిన కార్యక్రమం ద్వారా గోపి నగర్ గల్లీలో అనేక సంవత్సరాలుగా కొనసాగుతున్న డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడం హర్షనీయమన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ పరిధి గోపినగర్ ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించడానికి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ, తాజామాజీ కార్పొరేటర్ రాగం నాగేంద ర్ యాదవ్ పూర్తి సహాయ సహకారాలు అందించారని, అధికారులతో సమన్వయం కొనసాగిస్తూ డ్రైనేజీ సమస్య పరిష్కారానికి మార్గం సుగమం చేయడం సంతోషించదగ్గ విషయమని, ఎందుకు వారు ఇరువురికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం డివిజన్ కు మంజూరైన నిధులతో గోపి నగర్ పరిధి భూగర్భనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించినట్టేనని రవీందర్ గౌడ్ భరోసాని వ్యక్తం చేశారు. భూగర్భ డ్రైనేజీ సమస్యతో పాటు ఇతర సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాల విషయంలో స్థానికులు తన దృష్టికి తీసుకొని వస్తే తప్పకుండా ఎమ్మెల్యే, ప్రభుత్వ ఉన్నతాధికారుల సహకారంతో వాటి పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని రవీందర్ గౌడ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు దేవులపల్లి శ్రీకాంత్, నూకల నర్సింహులు, ఎండి ఆలీ, అర్జున్, కుమార్, శివ, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## డిసిసి జిల్లా కాంగ్రెస్ కమిటీలో కీలక పదవులు

**గన్నేరువరం, ఏప్రిల్ 21(జనంసాక్షి):** గన్నేరువరం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు డిసిసి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీలో కీలక పదవులు దక్కించుకున్నారు. చొక్కారావుపల్లె గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గన్నేరువరం మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియామకం అయ్యారు. అలాగే జిల్లా అధికార ప్రతినిధిగా పారువెల్ల గ్రామానికి చెందిన అలువాల కోటి, గోపాల్ పూర్ గ్రామానికి చెందిన గొంటి సంతోష్ జిల్లా కార్యదర్శిగా నియామకమయ్యారు. నూతనంగా ఎన్నికైన వారికి గన్నేరువరం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మాతంగి అనిల్, గ్రామ శాఖ అధ్యక్షుడు చింతల శ్రీధర్ రెడ్డి, గౌడ సంఘం మండల అధ్యక్షుడు బుర్ర తిరుపతి గౌడ్, మార్గం మల్లేశం, తిప్పర్తి పరిపూర్ణ చారి, దేశరాజ్ అనిల్ గన్నేరువరం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వివిధ గ్రామాల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.





## వసతి గృహాలను పరిశుభ్రంగా ఉంచాలి

### చొప్పదండిలో వసతి గృహమును ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ చిత్రా మిశ్రా

**చొప్పదండి, ఏప్రిల్ 21 (జనం సాక్షి):** విద్యార్థుల భద్రతకు, ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ వసతిగృహాలను పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ చిత్రా మిశ్రా సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం చొప్పదండిలోని ఎస్సీ సంక్షేమ శాఖ వసతి గృహాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంటగది, మరుగుదొడ్లు, డార్మెటరీ హాల్, భోజనశాల పరిశీలించారు. మెనూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. సిబ్బంది హాస్టల్లోనే ఉండాలని.. నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డిపిఓ జగదీశ్వర్, తహసిల్దార్ నవీన్ కుమార్, వార్డెన్ కుమారస్వామి తదితరులు ఉన్నారు.



## చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

**కోట్ పల్లి ఏప్రిల్ 21 (జనం సాక్షి):** చెరువులో చేపలకు వేట కోసం వెళ్ళిన ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన కోట్ పల్లి గ్రామంలో జరిగింది పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మంగళవారం రోజు ఉదయం కోట్ పల్లి గ్రామానికి చెందినటువంటి చాపల రాములు (42) అతని కొడుకు శరత్ తో కలిసి కోట్ పల్లి చెరువుకు చేపలు పట్టడానికి వెళ్లారు. అక్కడ రాములు చెరువులోకి దిగి చేపలు పడుతుండగా అదే సమయంలో కొడుకు శరత్ ఒడ్డున కూర్చున్నాడు తర్వాత కొద్దిసేపటికి రాములు చేపలు పడుతూ తన కాళ్లకు చేపలు పట్టే వాళ్ళ చుట్టుకోవడంతో నీటిలో మునుగుతుండగా అతని దూరంలో ఉన్న అతడి తమ్ముడు చాపల వెంకటేశం రాముల కోసం వెతకగా దొరకకపోవడంతో ఇంటికి వచ్చి కుటుంబ సభ్యులకు విషయం తెలిపి తర్వాత రాములు కోసం వెతకగా అతడు చనిపోయి దొరికినాడు ఇట్టి విషయం గురించి రాములు భార్య చాపల అరుణ ఫిర్యాదు మేరకు కోట్ పల్లి ఎస్ఐ శైలజ కేసు నమోదు చేసి డెడ్ బాడీ పోస్టుమార్టం నిమిత్తం మర్పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది.



# మహిళ పిఎస్‌లో అవినీతి జలగలు

### స్టేషన్ బెయిల్ కోసం లంచం డిమాండ్

- లంచం తీసుకున్నారనే ఫిర్యాదు మేరకు సిఐఎస్ఐపై ఏసీబీ అధికారుల విచారణ
- మహిళా పోలీస్ స్టేషన్ పై ఏసీబీ దాడులు
- రంగారెడ్డి జిల్లా ఏసీబీ రేంజ్ డిఎస్పి ఆనంద్ కుమార్

వికారాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 21 (జనం సాక్షి): సాటి మహిళలకు సహాయంగా నిలబడేది పోయి అవతలోళ్లు ఆరి పోయినాసరే.. ఆస్తులు కూడబెట్టుకోవడమే లక్ష్యంగా పనిచేస్తున్న అధికారులపై నజర్ వేసి చాక చక్యంగా వలవేసి పట్టుకుంటున్నారు. అందులో భాగంగానే వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఏసీబీ దాడులు జరిగాయి. ఏసీబీ అధికారులు జరిపిన దాడుల్లో మహిళ పోలీస్ స్టేషన్ సిఐ ఎస్ఐ పట్టుబడ్డారు. ఈ సంఘటన మంగళవారం జరిగింది. పట్టణంలోని మహిళా పోలీస్ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న సీఐ సరోజ ఎస్సై రాణి ఏసీబీ అధికారులకు అందిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టినట్లు రంగారెడ్డి జిల్లా రేంజ్ ఎసిబి డిఎస్పి ఆనంద్ కుమార్ వెల్లడించారు. తాండూర్ పట్టణానికి చెందిన ఒక వరకట్నం కేసులో ఆరు కుటుంబ సభ్యులకు స్టేషన్ బెయిల్ ఇవ్వడానికి సిఐ సరోజ ఎస్సై రాణి 60 వేల రూపాయల లంచం డిమాండ్ చేయగా 40 వేల రూపాయలు నిందితుల నుంచి 20వేల లంచం తీసుకున్నట్లు విచారణలో తేలిందని తెలియజేశారు. మహిళా పోలీస్ స్టేషన్ సీఐ సరోజ పై అనేక అవినీతి ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయమై ఏసీబీ అధికారులు కొన్ని గంటల పాటు సమగ్ర విచారణ జరిపారు. మహిళా సిఐ సరోజ కు సంబంధించిన ఆస్తులపై ఆరా తీస్తున్నారు. వీరిపై కేసు నమోదు చేసి ఏసీబీ కోర్టులో హాజరు పరుస్తున్నట్లు తెలుస్తోంది.

**లంచం అడిగితే ఎసిబికి పట్టిస్తా...**



కొందరు వ్యక్తులు కలిసి తమ కుటుంబ సభ్యులపై 498 ఏ సెక్షన్ కింద ఆరుగురుపై మహిళ పిఎస్ వికారాబాద్ లో కేసు నమోదు చేయించినట్లు కౌన్సిలర్ ఇ ర్షాద్ ఒక ప్రకటనలో తెలియజేశారు. వికారాబాద్ మహిళ పీఎస్ సిఐ సరోజ ఎస్సై రాణి ఆరుగురు కుటుంబ సభ్యులకు స్టేషన్ బెయిల్ ఇవ్వడానికి ఒక్కొక్కరికి పదివేల చొప్పున 60000 డిమాండ్ చేసినట్లు తెలియజేశారు. చట్టంపై గౌరవంతో తనకు జరిగిన అన్యాయం గురించి ఏసీబీ అధికారులను ఆశ్రయిస్తే సీఐఎస్ఐ లంచం తీసుకుంటుండగా అధికారులు పట్టుకున్నట్లు తెలియజేశారు. అధికారులు ఎవరైనా లంచం అడిగితే ధైర్యంతో ఏసీబీ అధికారులను ఆశ్రయిస్తే న్యాయం జరుగుతుందని తెలిపారు. ధైర్యంతో ముందడుగు వేస్తే చట్టం తోడుగా ఉంటుందని ప్రజలు గమనించాలని కోరారు.

### ఐఐటీ - జేఈఈ (మెయిన్స్) - 2026 ఫలితాలలో

# 'అల్ఫోర్స్'కు ర్యాంకుల పంట







**ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి.**

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 21 (జనంసాక్షి) :**

సోమవారం రోజు ప్రకటించబడిన ఐఐటీ - జేఈఈ (మెయిన్స్) - 2026 ఫలితాలలో మా అల్ఫోర్స్ విద్యార్థులు వివిధ క్యాటగిరీలలో జాతీయస్థాయి అత్యుత్తమ ర్యాంకులు సాధించారని తెలుపుటకు సంతోషిస్తున్నామని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి.నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... మా కళాశాలలలో చదువుచున్న విద్యార్థిని విద్యార్థులు ఎం.శ్రీపార్థీష్ 29వ ర్యాంకుతో అత్యున్నత స్థానంలో నిలువగా, సి.హెచ్. లక్ష్మీహాసిని 116వ ర్యాంకు, సి.హెచ్. పూర్ణచంద్ 138, ఎస్. వర్షినిరెడ్డి 211, ఎన్. రత్నప్రకాశ్ 239, పి. అక్షయ 250, ఎ. కీర్తన 274, యు. సిద్దీశ్వర్ 459, కె. ధనుష్ 556, కె.నచికేత్ 593, బి. లిఖిత్సాయి 737, యమ్. వశిష్ట 884, కె. ప్రజ్ఞాన్ 991, రెడ్డి శ్రీకర్ 1000వ ర్యాంకులు సాధించి అల్ఫోర్స్ కీర్తిని మరింత ఇనుమడింపజేశారని తెలిపారు. 1000 లోపు 14 ర్యాంకులు, 2000 లోపు 18 ర్యాంకులు, 5000 లోపు 35 ర్యాంకులు సాధించగా, 450 మంది విద్యార్థులు ఐఐటీ (అడ్వాన్స్) పరీక్షకు అర్హత సాధించడం విశేషం అని రాబోయే ఐఐటీ (అడ్వాన్స్) పరీక్ష వ్రాయుటకు ఎంపికైన విద్యార్థులకు అత్యుత్తమ అధ్యాపక బృందముచే కోచింగ్ ఇవ్వబడును. పటిష్ట ప్రణాళికతో విద్యా భోధన, నిరంతర పర్యవేక్షణ, విద్యార్థుల పట్టుదల అహర్నిషల కృషివల్ల అల్ఫోర్స్ ఇంతటి ఘన విజయం సాధించగలిగిందని ఈ సంధర్భముగా తెలిపారు. రాబోయే ఐఐటీ (అడ్వాన్స్) పరీక్షలో మా అల్ఫోర్స్ విద్యార్థులు అత్యున్నత మార్కులు సాధించి ప్రతిష్టాత్మక ఐఐటీ లలో సీట్లు సాధిస్తారని విశ్వసిస్తున్నానని ఆల్ఫోర్స్ చైర్మన్ తెలిపారు.

ప్రతి సంవత్సరము ఐఐటీ, నీట్,ఇఎసెట్ పోటీ పరీక్షలలో అల్ఫోర్స్ విద్యార్థులు రాణిస్తున్నందుకు నాకెంతో ఆనందంగా ఉందని ఐఐటీ - జెఈఈ (మెయిన్) - 2026 ఫలితాలలో జాతీయస్థాయి, అత్యున్నత ర్యాంకులు సాధించిన మా అల్ఫోర్స్ చిన్నారులను, వారి తల్లిదండ్రులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని, ఇంతటి ఘన విజయమునకు తోడ్పడిన మా అధ్యాపక, అధ్యాపకేతర బృందానికి ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి. నరేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## నలుగురు నుంచి రక్షణ కల్పించాలి

### ఎమ్మెల్యే మక్కాన్సింగ్‌కు అంగన్వాడీల ఫిర్యాదు

**గోదావరిఖని, జనంసాక్షి :** అంగన్ వాడీ రామగుండం ప్రాజెక్టులో యూనియన్ పేరిట నలుగురు లీడర్ల వేధింపుల నుంచి తమకు రక్షణ కల్పించాలని సుమారు 50 మంది టీచర్లు, ఆయాలు రామగుండం ఎమ్మెల్యే రాజ్ మక్కాన్ సింగ్‌ను కోరారు. మంగళవారం ఎమ్మెల్యేకు కలిసి లిఖిత పూర్వక పిర్యాదు చేశారు. సస్పెన్షన్‌కు గురైన స్వర్ణలత, మరో ముగ్గురు లీడర్లు కొండ తిరుమల, వెంకట రమణ, మినాహాజ్‌లు ఈ సస్పెన్షన్ విషయంలో (తమకు మద్దతు ఇవ్వాలని) గత పది రోజులుగా టీచర్లను, ఆయాలను బెదిరిస్తున్నారన్నారని, భయ భ్రాంతులకు గురి చేస్తున్నారని, లీడర్లు చెప్పిందే వేదమని, అధికారులు సైతం మా మాట వినాలని అంటున్నారని ఎమ్మెల్యేకు ఇచ్చిన పిర్యాదులో పేర్కొన్నారు. తమ అవేదనను జిల్లా కలెక్టర్‌కు మొర పెట్టుకుందామని వెళితే, అక్కడ మా మీద మాటల దాడి చేశారని, భయ పేట్టారని వారు పిర్యాదులో వివరించారు. తమకు అ నలుగురు నుంచి రక్షణ కల్పించాలని ఎమ్మెల్యే మక్కాన్ సింగ్‌ను కోరారు.

## ఏప్రిల్ 25న జాబ్ మేళా నిర్వహణ

### జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు

**పెద్దపల్లి,ఏప్రిల్ 21(జనంసాక్షి) :** జిల్లా లోని నిరుద్యోగ యువకులకు మెడ్ ప్లస్ కంపెనీలో ఉద్యోగాలు కల్పించుటకు ఏప్రిల్ 25న శనివారం రోజున రూమ్ నెంబర్ 233 నూతన కలెక్టర్ భవన సముదాయంలో గల జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మెడ్ ప్లస్ కంపెనీలో 40 ఫార్మాసిస్టు , 50 ఆడిట్ అసిస్టెంట్, 201 సెక్యూరిటీ గార్డు పోస్ట్‌లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఆసక్తి ఉన్న వారు ఏప్రిల్ 25న ఉదయం 11 గంటల సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో రూం నెంబర్.233 నూతన కలెక్టర్ భవన సముదాయంలో, పెద్దకాల్వల పెద్దపల్లి మొదటి అంతస్థులో వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 8985336947, 8121262441 ఫోన్ నెంబర్‌లో నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు ఆ ప్రకటనలో తెలిపారు.

### ఐఐటీ - జేఈఈ (మెయిన్స్) 2026 ఫలితాలలో

# జాతీయ స్థాయిలో శ్రీ చైతన్య విద్యాసంస్థల ప్రభంజనం





**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 21 (జనంసాక్షి) :**

సోమవారం రోజు ప్రకటించబడిన ఐఐటీ - జేఈఈ మెయిన్స్ - 2026 ఫలితాలలో జాతీయ స్థాయిలో మా శ్రీ చైతన్య విద్యార్థులు అద్భుత ర్యాంకులు సాధించారని శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ... వివిధ కేటగిరిలో సాధించిన మా శ్రీచైతన్య అణిముత్యాలు వరుసగా యం. సిరిచందన 143, టి. సాయి సిరి 164, యం. శ్రీసంజన 1008, కె. అభినవ్ 1141, కె. నిఖిల్ 2010, వి. కీర్తన 5699, సిహెచ్. కీర్తన 7074, యం. శ్రీరాంరెడ్డి 14515, భూక్య శ్రీవిద్య 15870, గుర్లవత్ యోగేశ్వర్ 17557, గుర్లవత్ పల్లవి 19745, ఆల్ ఇండియా ర్యాంకులు సాధించినందుకు అభినందనలు తెలిపారు. జెఈఈ - మెయిన్స్ పరీక్షకు హాజరు అయిన వారిలో 50% మంది విద్యార్థినీ, విద్యార్థులు ఐ.ఐ.టి అడ్వాన్స్ పరీక్షకు అర్హత సాధించడంలో శ్రీచైతన్య మరో సంచలనం సృష్టించింది. అనునిత్యం పర్యవేక్షణ జే.ఈ.ఈ మెయిన్స్ పరీక్ష నిర్వహించే వరకు శ్రీచైతన్య విద్యార్థులలో ఆత్మస్థైర్యం నింపడం వలన నేడు ఇంతటి ఘన విజయం సాధించగలిగామని తెలిపారు. శ్రీ చైతన్య విద్యార్థులు ఐఐటి, మెయిన్స్లో సీట్లు సాధించడంలో తమ సత్తా చాటారు. రాబోయే అడ్వాన్స్ పరీక్షలో జాతీయ స్థాయిలో మా శ్రీచైతన్య విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించి ప్రతిష్టాత్మక ఐఐటిలో సీట్లు సాధిస్తారని విశ్వసిస్తున్నామని, మెయిన్స్ -2026 లో అత్యున్నత ర్యాంకులు సాధించిన మా శ్రీ చైతన్య ఆణిముత్యాలను, వారి తల్లిదండ్రులను మనస్ఫూర్తిగా చైర్మన్ రమేశ్ రెడ్డి అభినందించారు. ప్రతి ముగ్గురిలో ఇద్దరిని అడ్వాన్స్ కు క్వాలిఫై అయ్యేలా తీర్చిదిద్దిన ఘనత శ్రీచైతన్యదే అని ఈ విజయ సాధనకు ప్రత్యక్షంగా, పరోక్షంగా తోడ్పడిన మా శ్రీచైతన్య ఆధ్యాపక బృందానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య కళాశాలల డైరెక్టర్ కర్ర సరేందర్ రెడ్డి, డీన్ జగన్ మోహన్ రెడ్డి, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్, ఎజియం శ్రీనివాస్, అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## పేద ప్రజలకు ఇందిరమ్మ రాజ్యంతోనే మేలు

### రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**చందుర్తి ( జనం సాక్షి ):** పేద ప్రజలకు ఇందిరమ్మ రాజ్యంతోనే మేలు జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం రైతు వేదికలో అర్హులైన 90 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వంలో సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళ లాగా పని చేస్తుందన్నారు. పేద ప్రజలకు కేవలం ఇందిరమ్మ రాజ్యంలో మాత్రమే సంక్షేమ పథకాలు అందుతాయని గతంలో ఇందిరాగాంధీ దేశంలో పేద ప్రజలకు ఉపయోగపడే ఎన్నో పనులను ప్రారంభించారన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఆడవారికి ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పించారని, రాష్ట్రంలో ఇప్పటి వరకు 10 వేల కోట్ల విలువ గల 3 వేల కోట్ల ఆర్టీసీ ఉచిత ప్రయాణాలు జరిగాయని పేర్కొన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్నం బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు ఆనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రారంభించిన ఉచిత విద్యుత్ నేటికి కొనసాగుతుందన్నారు. కొందరు పలు సందర్భాల్లో మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం పోవాలని పిల్లి శాపనార్థాలు పెడుతున్నారని కానీ ప్రజల ఆశీర్వాదం లభించి మరో మారు రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడుతుందన్నారు. రాజన్న ఆలయాన్ని 150 కోట్లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో విస్తరణ అభివృద్ధి చేస్తున్నారని రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేయడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నారని పేర్కొన్నారు. త్వరలోనే ఆశిరెడ్డి పల్లి కొచ్చేరువుకు నీటిని విడుదల చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అధికారులు, కార్యకర్తలు, లబ్దిదారులు పాల్గొన్నారు.

# మన ఊరు - మన భద్రత - మన బాధ్యత

### జిల్లా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య



**బోధన్, ఏప్రిల్ 21 ( జనంసాక్షి ) :** అరైవ్ అలైవ్ - 2026"లో రోడ్ సేఫ్టీ, సైబర్ క్రైమ్ ప్రివెన్షన్, డ్రగ్స్ నియంత్రణ, సీసీటీవీ కెమెరాల ఏర్పాట్ల పై గ్రామ సర్పంచ్ లకు మరియు కౌన్సిలర్ లకు అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని బోధన్ డివిజన్ పరిధిలో కొత్తగా ఎన్నికైనటువంటి గ్రామ సర్పంచులు లతో మరియు కౌన్సిలర్ లతో మన ఊరు - మన భద్రత - మన బాధ్యత అనే కార్యక్రమాన్ని నిజామాబాద్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బోధన్ లోని లయన్స్ క్లబ్ నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య హాజరు అయ్యారు. ఈ సందర్భముగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, గౌరవనీయులు తెలంగాణ రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు అరేవ్ అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరు గుతుంది. ప్రమాదాలకు గురికాకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని ఉద్దేశంతో ఈ యొక్క కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతగా నిర్వహించాలనేటువంటి ఉద్దేశంతో నిర్వహించడం జరుగుతుంది. ప్రపంచంలో ఒక్క యాక్సిడెంట్ జరుగకుండా ఉన్న దేశం ప్రస్తుతం ఫిన్లాండ్ దేశం అని అన్నారు. ఆరోగ్యంపై శ్రద్ధ, ట్రాఫిక్ నియమాల కట్టుదిట్టమైన పద్ధతుల ద్వారానే ప్రమాదాలను నివారించవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలలో అవగాహన పెరిగి, రోడ్డు ప్రమాదాల నివారణకు, డ్రగ్స్ మీద యువతకు ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని తెలిపారు. 2020 సంవత్సరంలో కరోనా ఫేస్ 1 ఫేస్ 2లో నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా దాదాపు 200 మంది మృతి చెందారని అదే 2025 సంవత్సరంలో రోడ్డు ప్రమాదాల వలన దాదాపు 302 మంది మృతి చెందారని, జిల్లా వ్యాప్తంగా 47 మంది హత్య గావింపబడ్డారని తెలియజేశారు. కావున రోడ్డు ప్రమాదాల వలన ఎక్కువ మంది చనిపోతున్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు రోడ్డు ప్రమాదాలు జరగకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని ట్రాఫిక్ నిబంధన తూ.చా తప్పకుండా పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఏసిపి శ్రీ శ్రీనివాస్, సైబర్ క్రైమ్ ఏసీపీ వెంకటేశ్వరరావు, ట్రాఫిక్ ఏసిపి మస్తాన్ అలీ, బోధన్ మున్సిపల్ చైర్మన్ తూము పద్మ శరత్ రెడ్డి, వైస్ చైర్మన్ ఇలియాస్, బోధన్ టౌన్ ఎస్.హెచ్. ఓ వెంకటనారాయణ, బోధన్ రూరల్ సిఐ విజయబాబు, రుద్రూర్ సిఐ శ్రీకృష్ణ, బోధన్ ఎంవిఐ శ్రీనివాస్, ఎన్.ఎస్.సి ఎగ్జిక్యూటివ్ మెంబర్ సాంబశివరావు, ఎన్.ఎస్.ఈ మెంబర్స్ దుష్యంత్, కొడాలి కిషోర్, బోధన్ రూరల్ ఎస్సై మచ్చేందర్, బోధన్ టౌన్ ఎస్ఐ మనోజ్, రెంజల్ ఎస్సై చంద్రమోహన్, కోటగిరి ఎస్సై సునీల్, సర్పంచులు, కౌన్సిలర్లు, వార్డు మెంబర్లు, ప్రజలు మరియు పోలీస్ కళా బృందం సభ్యులు పాల్గొన్నారు.

# కేసీఆర్ చావును ఎవరు కోరుకోలేదు

- అసెంబ్లీకి వచ్చి అన్ని అంశాలపై చర్చించాలని ఆహ్వానించిన స్పందించని కేసీఆర్
- రేవంత్ సర్కార్ ఎందుకు పోవాలి? ప్రజలు మార్పు కోరుకున్నారు
- ఎస్సీ, బీసీ వర్గీకరణ బిల్లులపై కేసీఆర్ సలహాలు ఇవ్వాలి : మంత్రి అడ్లూరి



**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 21 (జనంసాక్షి):** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చావును ఎవరూ కోరుకోలేదని, గౌరవంగా అసెంబ్లీకి వచ్చి అన్ని అంశాలపై చర్చలో పాల్గొని సలహాలు, సూచనలు ఇవ్వాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు. కరీంనగర్ నగరంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అర్బన్ బ్యాంకు చైర్మన్ కర్ర రాజశేఖర్ తో పాటు పలువురు నేతలతో కలిసి ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, జగిత్యాలలో బీఆర్ఎస్ పార్టీ ఈనెల 20న నిర్వహించిన సభలో మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండించారు. ఎస్సీ, బీసీ వర్గీకరణ బిల్లుల సందర్భంగా అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొని సలహాలు ఇవ్వాలని గౌరవంగా ఆహ్వానించినప్పటికీ కేసీఆర్ రాలేదని అన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు రైతుబంధు నిధులు టింగు టింగుమని పడ్డాయని కేసీఆర్ అన్నారని, కానీ 2023లో చివర రైతుబంధు వేసినప్పుడు హైదరాబాద్ చుట్టూ ఉన్న ఔటర్ రింగ్ రోడ్డును అగ్గువకు కుదువబెట్టి డబ్బులు జమ చేశారని మంత్రి ఆరోపించారు. బీఆర్ఎస్ పాలనలో చేసిన అప్పులకు ప్రతినెల రూ.6 వేల కోట్ల వడ్డీ చెల్లిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ సంక్షోభంలో ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ నాయకులు ఏకవచనంతో సంబోధిస్తున్నారని, ఇదేనా సీనియర్ శాసనసభ్యులు కొత్తగా ఎన్నికైన వారికి నేర్పించే మర్యాద అని మండిపడ్డారు.

2014, 2018లో ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడం, దళితులకు మూడు ఎకరాల భూమి, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు వంటి హామీలు మోసం చేశారని ఆరోపించారు. అసెంబ్లీలో 64 మంది కాంగ్రెస్ సభ్యుల్లో 40 మంది కొత్తగా ఎన్నికైన వారని, సీనియర్ సభ్యుల నుంచి మర్యాదలు నేర్చుకోవాలని అనుకుంటే బీఆర్ఎస్ నాయకులు ఏకవచనంతో మాట్లాడుతున్నారని విమర్శించారు. రేవంత్ రెడ్డి సర్కార్ ఎందుకు పోవాలని బీఆర్ఎస్ నాయకులు కోరుకుంటున్నారని ప్రశ్నించారు. ప్రజలు మార్పు కోరుకుని ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారని, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యం, ఉచిత కరెంటు వంటి హామీలు అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ మీడియా సమావేశంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్, మాజీ ఎంపీపీ పడితెపెల్లి కిషన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దుబ్బాసి బుచ్చయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు పులుమళ్ళ మనోహర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు రోమాల రమేష్, బైరెడ్డి సంపత్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.





# కమిషనర్ ఆదేశాలు బేఖాతర్

### నోటీసుల పేరుతో అక్రమ వసూలు

**మల్కాజిగిరి ఏప్రిల్ 21(జనంసాక్షి) :** నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న అక్రమ నిర్మాణాన్ని అడ్డుకోవాల్సిన అధికారులే దానికి అండగా నిలుస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఉన్నతాధికారుల ఆదేశాలను సైతం బుట్టదాఖలు చేస్తూ, అధికారులు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. మౌలాలి సర్కిల్ పరిధిలోని వినాయక నగర్ 100 ఫీట్ల ప్రధాన రహదారిపై ఓ వ్యక్తి రెసిడెన్షియల్ అనుమతులు తీసుకుని, నిబంధనలకు విరుద్ధంగా కమర్షియల్ బిల్డింగ్ నిర్మిస్తున్నారు. కనీస సెట్ బ్యాక్‌లు వదలకుండా చేపట్టిన ఈ నిర్మాణంపై స్థానికులు నిర్మాణ దశలోనే టౌన్ ప్లానింగ్ అధికారి సంగీత, ఏసీపీ బాల శ్రీనివాస్‌లకు ఫిర్యాదు చేశారు. అయితే, వారుస్పందించకపోవడంతో బాధితులు మల్కాజిగిరి జోనల్ కమిషనర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి ని ఆశ్రయించారు. గత రెండు వారాలుగా కమిషనర్‌కు ఫిర్యాదులు అందజేస్తున్నారు. బాధితుల ఫిర్యాదుపై స్పందించిన జోనల్ కమిషనర్ సంచిత్ గాంగ్వార్ నిర్మాణాన్ని పరిశీలించి వెంటనే సీజ్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. కానీ, టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం కమిషనర్ ఆదేశాలను పట్టించుకోకుండా నిర్మాణదారుడికి వత్తాసు పలుకుతున్నారు. అక్రమ కట్టడాన్ని అడ్డుకోవాల్సింది పోయి, త్వరగా పని పూర్తి చేసుకోవాలని సలహాలు ఇస్తూ, నోటీసుల పేరుతో తూతూమంత్రంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. కమిషనర్ ఆదేశాలనే ధిక్కరిస్తున్న కింది స్థాయి అధికారుల అంతర్యం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. అక్రమ నిర్మాణదారులకు సహకరిస్తూ, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై తక్షణమే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



## అక్రమ పట్టను రద్దు చేయాలని నిరాహార దీక్ష

**మల్లాపూర్ ఏప్రిల్ 21 (జనంసాక్షి) :** మల్లాపూర్ మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం నాయిబ్రాహ్మణ సంఘ సభ్యులు సంగెం గ్రామ శివారులోని సర్వే నం. 82/1 నందు విస్తీర్ణం 1-00 భూమిని మంగలరపు గంగారాం తండ్రి పెద్దులు నివాసం మొగిలిపేట్ ప్రమేయం లేకుండా మంగలరపు గంగారాం మరణించినారని తెలుపుతూ శ్రీమతి గాండ్ల రాజేశ్వరి భర్త రాజం నివాసం ఓబులాపూర్ పేరా అక్రమ పట్టా మార్పిడి చేసినారని అట్టి అక్రమ పట్టాను రద్దు చేయుటకు కోరుతూ నాయిబ్రాహ్మణ సంఘ సభ్యులు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టగా తహశీల్దార్, మల్లాపూర్ నాయిబ్రాహ్మణ సంఘ సభ్యులు ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న ప్రదేశంనకు వెళ్లి నాయి బ్రాహ్మణ సంఘ సభ్యులు ఆరోపిస్తున్న సంగెం గ్రామ శివారులోని సర్వే నం. 82/1 విస్తీర్ణం 1-00 గల అక్రమ పట్టాను రద్దు పరుచుటకు గాను అప్పిలేట్ అధికారి అయిన గౌరవ రెవెన్యూ డివిజనల్ అధికారి, మెట్ పల్లి వద్ద ఆర్జీ సమర్పించాలని తెలుపుతూ ఇట్టి విషయములో సర్వే నం. 82/1 విస్తీర్ణం 1-00 యొక్క పూర్తి స్థాయి విచారణ నివేదికను పైఅధికారులకు పంపుతూ ఆర్జీదారులకు మరియు ఆరోపణదారులకు ఇరువురికి ప్రస్తుతము ఉన్నటువంటి సర్వే నం. 82/1 యొక్క పట్టాను రద్దు పరుచుటకు నోటిసులు జారి చేయిస్తానని హామీ ఇస్తూ ఆమరణ నిరాహార దీక్ష విరమింపచేయించారు, ఇట్టి కార్యక్రమములో తహశీల్దార్ కే రామ చందర్ , మల్లాపూర్, మండల సబ్-ఇన్స్ పెక్టర్ ఆఫ్ పోలీస్ అనిల్ , మల్లాపూర్ మరియు గిర్దావర్ - రాజేష్ 1, అశోక్ 2 మల్లాపూర్ గలు పాల్గోన్నారు.

# పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించే పోస్టర్ ఆవిష్కరణ



**నిజామాబాద్ సిటీ ఏప్రిల్ 21 జనం సాక్షి:** పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు రూపొందించిన ప్రత్యేక పోస్టర్‌ను జిల్లా అదనపు కలెక్టర్ శ్రీ ఎస్. కిరణ్ కుమార్ గారు ఈరోజు కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. ఈ నెల 22 ఏప్రిల్ న ధరిత్రీ దినోత్సవం సందర్భం గా.. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గారు మాట్లాడుతూ, పర్యావరణ సంరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. చెట్ల పెంపకం, నీటి సంరక్షణ, ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు వంటి అంశాల్లో ప్రతి ఒక్కరూ చైతన్యంతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, హరిత వాతావరణాన్ని అందించేందుకు సమాజంలోని అన్ని వర్గాలు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ చాంబర్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. పోస్టర్‌లో పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన ముఖ్య అంశాలు, సందేశాలు, అలాగే సేంద్రీయ ఎరువుల వినియోగం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం వంటి సూచనలు ప్రతిబింబించబడ్డాయి. ఈ పోస్టర్‌ను జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, గ్రామ పంచాయతీలు, పట్టణ స్థానిక సంస్థల వద్ద ప్రదర్శించి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ గారు ఆదేశించారు. కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టి ప్రజల్లో చైతన్యం పెంచేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా సైన్స్ అధికారి కే గంగా కిషన్ తదితరులు పాల్గొన్నారు

# మత్తు పదార్థాల నిరోధానికి విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు

- జిల్లా స్థాయి మాదక ద్రవ్యాల నిరోధక స్థాయి సమావేశంలో కలెక్టర్, సీపీ



**నిజామాబాద్ సిటీ ఏప్రిల్ 21 జనం సాక్షి:** మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నిరోధానికి విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం అదనపు కలెక్టర్ అధ్యక్షతన మత్తు పదార్థాల నిరోధక కమిటీ జిల్లా స్థాయి సమావేశం జరుగగా, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. మత్తు పదార్థాల నియంత్రణకు చేపట్టిన చర్యలపై చర్చించి, ఇకపై అవలంభించాల్సిన విధానాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. మాదక ద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాల గురించి ప్రజలలో అవగాహన పెంపొందించేందుకు సామాజిక మాధ్యమాలతో పాటు అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. కల్తీ కల్లు తయారీ కోసం వినియోగించే అల్ప్రాజోలంను కట్టడి చేసేందుకు గట్టి నిఘా ఉంచాలన్నారు. క్లోరోఫాం, డైజోఫాం, ఆల్ప్రాజోలం వంటి వాటిని వినియోగిస్తూ తయారు చేసిన కల్తీ కల్లు సేవిస్తుండడం వల్ల అనేక మంది అనారోగ్యాల బారిన పడుతున్నారని, దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రజలు ఎవరు కూడా కల్తీ కల్లు బారిన పడకుండా గ్రామగ్రామాన అవగాహన కల్పించాలని సూచించారు. నిరంతర దాడులు కొనసాగిస్తూనే, మత్తు పదార్థాల పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందిస్తూ వారిని చైతన్యపర్చాల్సిన అవసరం ఉందని అన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నిరోధక కమిటీలను బలోపేతం చేస్తూ పూర్తి స్థాయిలో అవి పని చేసేలా చూడాలని విద్యా శాఖ అధికారులకు సూచించారు. మత్తు పదార్థాల నిర్మూలన కోసం ప్రభుత్వం కూడా ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ అనేక చర్యలు చేపడుతోందని కలెక్టర్ గుర్తు చేశారు. ఎక్కడైనా గంజాయి, క్లోరల్ హైడ్రేట్, డైజోఫామ్, అల్ప్రాజోలం వంటి వాటి రవాణా, విక్రయాలు జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే సంబంధిత శాఖల అధికారులకు సమాచారం అందించాలని, టోల్ ఫ్రీ నెంబర్ 1908 కు కూడా ఫోన్ చేసి సమాచారం తెలియజేయవచ్చని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని అన్నారు. ఈ సమావేశంలో యాంటీ నార్కోటిక్స్ బ్యూరో నిజామాబాద్ జోన్ ఏసీపీ సోమనాథం, ఏ.సీ.పీ ప్రకాష్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ మల్లారెడ్డి, జిల్లా ఔషధ నియంత్రణ అధికారిణి శ్రీలత, డీఐఈఓ రవికుమార్, ఎం.వీ.ఐ శ్రీనివాస్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ భాస్కర్, సైకియాట్రిస్ట్ డాక్టర్ రవితేజ పాల్గొన్నారు.

## మండల తాసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన జి.శ్రీనివాస్

**మల్యాల :** మండల నూతన తహసీల్దార్‌గా మంగళవారం జి.శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు. ఆర్ఐ తిరుపతి రాణి అధికారులు ఎమ్మా ర్వోకు శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మార్వో శ్రీనివాస్ కథలపూర్ మండలం నుండి బదిలీపై వచ్చి మల్యాల తహసిల్దార్‌గా నియమితులయ్యా రు. మండల తహశీల్దార్‌గా విధులు నిర్వర్తిస్తున్న ఎం.కిరణ్ కుమార్ బదిలీపై నిజామాబాద్ జిల్లాకి వెళ్ళారు



## బిఆర్ఎస్ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు రాజీనామా

**గంభీరావుపేట ఏప్రిల్ 21(జనం సాక్షి);** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంకు చెందిన తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ సభ్యురాలు, బిఆర్ఎస్ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు సంకేపల్లి సుమలత శర్మ, తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు సంకేపల్లి సుధాకర్ శర్మ బిఆర్ఎస్ పార్టీకి మరియు ప్రాథమిక సభ్యత్వానికి మంగళవారం రోజు రాజీనామా చేశారు, వారు మాట్లాడుతూ.. బి ఆర్ఎస్ పార్టీ కొరకు పార్టీ ఆవిర్భావం నుండి దాదాపు 25 సంవత్సరాల పార్టీ అభివృద్ధికి తెలంగాణ ఉద్యమం నుండి చురుకుగా పాల్గొని దాదాపు ఉద్యమ సమయంలో 33 కేసులు పైగా ఎదుర్కొని పార్టీకి ఎనలేని సేవలు అందించామని కానీ ఆ పార్టీలో మాకు సరియైన గుర్తింపు అందలేదని ఆర్థికంగా మానసికంగా నష్టపోయామని, ఎటువంటి ఆదరణ లభించకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు,

## అత్తాపూర్ వార్డు కార్యాలయంలో సీనియర్ సిటిజన్ కార్డుల పంపిణీ



**రాజేంద్రనగర్,ఏప్రిల్21(జనంసాక్షి) :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అత్తాపూర్ వార్డ్ కార్యాలయంలో సీనియర్ సిటిజన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మొత్తం 20 మంది వృద్ధులకు ఆసరా కార్డులు అందజేశారు. అత్తాపూర్ డిప్యూటీ కమిషనర్ మల్లయ్య ఆదేశాల మేరకు ఈ పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమానికి డీసీ, డీపీఓ సర్, సిఓ,వీఆర్పిలు హాజరై లబ్ధిదా రులకు కార్డులు అందజేశారు. వృద్ధులకు ప్రభుత్వ సేవలు సులభంగా అందే లా ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని అధికారులు తెలిపారు.

# హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్బి అధికారుల నిర్లక్ష్యం

### నీటి సమస్యలపై బీఆర్ఎస్ నేతల ఆగ్రహం



**రాజేంద్రనగర్,ఏప్రిల్21(జనంసాక్షి)**
జిహెచ్ఎంసి బండ్లగూడ జాగీర్
జలమండలి కార్యాలయానికి వెళ్లిన టిఆర్ఎస్ నేతలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సోమవారం బీఆర్ఎస్ అధ్యక్షుడు రావుల కోళ్ళ నాగరాజు కార్యాలయ సమయాల్లోనే మేనేజర్ నరేష్ అందుబాటులో లేకపోవడంతో, వారు తమ వినతిపత్రాన్ని ఖాళీ కుర్చీకి సమర్పించారు. గత నాలుగు రోజులుగా మేనేజర్‌కు పలుమార్లు ఫోన్ చేసినప్పటికీ ఎలాంటి స్పందన లేకపోవడం పట్ల నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. పీరం చెరు, బైరాగిగూడ, గంథంగూడ, హైదర్ షాకోట్ ప్రాంతాల్లో తీవ్రమైన నీటి ఎద్దడి కొనసాగుతుండగా, సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.
ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నప్పటికీ అధికారులు స్పందించకపోవడం దురదృష్టకరమని, ఇది కాంగ్రెస్ ప్రభుత్వంలో పరిపాలనలో అలసత్వానికి నిదర్శనమని విమర్శించారు. తక్షణమే సమస్యను పరిష్కరించి, నీటి సరఫరాను సక్రమంగా అందించాలని, లేనిపక్షంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

**నీటి ఎద్దడి సమస్యలను పరిష్కరిస్తాం : మేనేజర్ నరేష్**

నీటి ఎద్దడి సమస్యలపై స్పందించిన జలమండలి మేనేజర్, కిస్మత్పురా రోడ్డు మార్గంలో దెబ్బతిన్న పైప్‌లైన్ వాల్వ్ పనులను అత్యవసరంగా మరమ్మతులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ పనులు పూర్తయిన తర్వాత నీటి సరఫరా పరిస్థితి కొంత మెరుగుపడుతుందని వెల్లడించారు. పలు ప్రాంతాల్లో ఉన్న సమస్యలను గుర్తించి, వాటిని దశలవారీగా పరిష్కరించే చర్యలు ప్రారంభించినట్లు మేనేజర్ పేర్కొన్నారు. పైప్‌లైన్ లీకేజీలు, తక్కువ ప్రెజర్, సరఫరాలో అంతరాయాలు వంటి సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించేందుకు క్రింది స్థాయి అధికారులు, సిబ్బంది పర్యవేక్షణలో ఉన్నారని తెలిపారు.

# కేసుల దర్యాప్తులో అలసత్వం వద్దు

- బోయినపల్లి పీఎస్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ మహేష్ బి.గితే
- శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యమివ్వాలి

**బోయినపల్లి, ఏప్రిల్ 21( జనం సాక్షి) :** పోలీసు స్టేషన్‌కు వచ్చే బాధితులకు త్వరితగతిన న్యాయం అందించాలని, కేసుల దర్యాప్తులో ఎటువంటి అలసత్వం ప్రదర్శించవద్దని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన బోయిన పల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో ని రికార్డులు, రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిబ్బందికి పలు సూచనలు చేశారు. స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లు, పాత నేరస్తుల కదలికలపై నిరంత రం నిఘా ఉంచాలని ఎస్పీ సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిం చే వారిపై కఠినంగా వ్యవహరించాలని, గంజాయి విక్రయాలు, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా అరికట్టాలని ఆదేశించారు. నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని, ప్రజలు, వ్యాపారస్తుల భాగస్వామ్యంతో మరిన్ని కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాల న్నారు. విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా గ్రామాలను సందర్శిస్తూ ప్రజలతో మమేకం కావాలని అన్నారు. గుర్తుతెలియని వ్యక్తులకు ఓటీపీలు చెప్పవద్దని, అనుమానాస్పద లింకులను క్లిక్ చేయవద్దని ప్రజలకు వివరించా లన్నారు. రోడ్డు భద్రత: హెల్మెట్, సీటు బెల్టు ప్రాధాన్యతను వివరిస్తూనే.. మైనర్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే అనర్థాలపై యువతకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివా సులు, సీఐ శ్రీనివాస్, ఎస్ఐ రమాకాంత్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## డయాబెటిస్ రోగుల్లో కాళ్లకు రక్తప్రసరణ తగ్గడంపై అవగాహన అత్యవసరం

### పి.ఎ.డి. సమస్య తీవ్రంగా ఉంటే చిన్న గాయాలు కూడా పుండ్లుగా మారే ప్రమాదం

### సకాలంలో చికిత్సతో కాలు కోల్పోయే ప్రమాదాన్ని నివారించవచ్చు



**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 21 (జనంసాక్షి):** డయాబెటిస్ రోగుల్లో కాళ్లకు రక్తప్రసరణ తగ్గడం (పి.ఎ.డి.) సమస్య వేగంగా పెరుగుతోందని యశోద హాస్పిటల్స్ సికింద్రాబాద్ యూనిట్ సీనియర్ కన్సల్టెంట్ వాస్కులర్ సర్జన్, ఎండోవాస్కులర్ సర్జన్ డా. బి. ప్రభాకర్ తెలిపారు. కరీంనగర్‌లో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో డా. ప్రభాకర్ మాట్లాడుతూ, డయాబెటిస్ ఉన్నవారిలో పెరిఫరల్ ఆర్టెరియల్ డిసీజ్ (పి.ఎ.డి.) సమస్య తీవ్రంగా ఉంటుందని వివరించారు. కాళ్లు, పాదాలకు వెళ్లే రక్తనాళాలు ఇరుకుగా లేదా మూసుకుపోవడం వల్ల రక్తప్రసరణ తగ్గిపోతుందని తెలిపారు. డయాబెటిస్ రోగుల్లో ఈ సమస్య ఎక్కువగా ఉండి, చిన్న గాయాలు కూడా మానకుండా పుండ్లుగా మారే ప్రమాదం ఉందన్నారు. నరాల సమస్య కారణంగా కొందరిలో నొప్పి కూడా తెలియకపోవచ్చని హెచ్చరించారు. నడిచేటప్పుడు కాళ్లలో నొప్పి, కాళ్లు త్వరగా అలసిపోవడం, పాదాలు చల్లగా ఉండటం, మానని గాయాలు, వేళ్లు నల్లబడటం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. సకాలంలో కాళ్ల రక్తపోటు పరీక్ష, డాప్లర్ స్కాన్ వంటి పరీక్షలు చేయించుకోవడం ద్వారా సమస్యను ముందే గుర్తించి చికిత్స చేయవచ్చన్నారు.
డయాబెటిస్ రోగులు రక్త చక్కెరను కట్టుదిట్టంగా నియంత్రించుకోవాలని, పొగతాగడం పూర్తిగా మానాలని సూచించారు. అవసరమైతే మందులు, యాంజియోప్లాస్టీ వంటి చికిత్సలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రతి రోజు పాదాలను పరిశీలించడం, గాయాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్య సలహా తీసుకోవడం చాలా ముఖ్యమని చెప్పారు. ముందస్తు అవగాహన, సకాలంలో చికిత్సతో కాలు కోల్పోయే ప్రమాదాన్ని పూర్తిగా నివారించవచ్చని డా. ప్రభాకర్ స్పష్టం చేశారు.
ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా వాసులకు ప్రతి నెల మూడవ మంగళవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు యశోద మెడికల్ సెంటర్‌లో ఓపీడీలు నిర్వహించబడుతున్నాయని పేర్కొన్నారు. ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. ప్రభాకర్‌తో పాటు యశోద హాస్పిటల్స్ మార్కెటింగ్ సిబ్బంది నవీన్ చక్రవర్తి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో జూదం గుట్టు రట్టు

### 17 మంది అరెస్ట్, రూ.6.74 లక్షలు స్వాధీనం



**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 21 ( జనం సాక్షి) :** కరీంనగర్ నగరంలోని 3 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జూదం నిర్వహిస్తున్న గుట్టును పోలీసులు బట్టబయలు చేశారు. సుభాష్ నగర్‌లోని సింగిరెడ్డి భాస్కర్ రెడ్డి ఇంటిలో కొంతమంది వ్యక్తులు డబ్బులు పెట్టి మూడు కార్డులతో జూదం ఆడుతున్నారని విశ్వసనీయ సమాచారం అందడంతో పోలీసులు దాడి చేపట్టారు. టౌన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ అనుమతితో సబ్ ఇన్స్పెక్టర్ బి. చెరాలు ఆధ్వర్యంలో పోలీసులు ఇంటిని చుట్టుముట్టి తనిఖీలు నిర్వహించగా, రెండు టేబుళ్లపై మూడు కార్డులతో జూదం ఆడుతున్నట్లు గుర్తించారు. ఈ ఘటనలో మొత్తం 17 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. వారిలో సిరిపురం నాగభూషణం (ఎ 1) జూదం నిర్వహిస్తూ కామన్ గేమింగ్ హౌస్ నడుపుతున్నట్లు విచారణలో వెల్లడైంది. అరెస్ట్ అయిన వారు: సిరిపురం నాగభూషణం (ఎ 1), చింతల రవీందర్, బండ రత్నాకర్ రెడ్డి, గోదాల రాజిరెడ్డి, జంగ దేవేందర్ రెడ్డి, దొంతుల భరత్, ముష్కం ఉపేందర్, తల్లపల్లి తిరుపతి, రవికంటి సందీప్, మేచినేని శ్రీనివాస్ రావు, కేతిరెడ్డి జగన్ మోహన్ రెడ్డి, ముష్కం ఎల్లయ్య, తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, అలువోజు సంపూర్ణ చారి, బొట్టు రవీందర్, వడ్డి కవి కుమార్ రెడ్డి, గడ్డం విద్యాసాగర్. నిందితుల వద్ద నుండి రూ.6,74,280 నగదు, 16 మొబైల్ ఫోన్లు, 104 ప్లేయింగ్ కార్డులు, 2 బైకులు, 2 కార్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఎ 1 నుండి ఎ 17 వరకు నిందితులపై కేసు నమోదు చేసి, దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఇన్స్పెక్టర్ జి. తిరుమల్ తెలిపారు.



# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

### చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 21 (జనంసాక్షి) :** వేములవాడ అర్బన్ మండలం అనుపురంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రంని మంగళవారం ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాడ్లడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని,రైతులు పండించిన పంటల చివరి గింజ వరకు కొనుగోలు చేస్తమన్నారు.రాష్ట్రంలో సిఎం రేవంత్ రెడ్డి రైతులకు పెద్ద పీట వేస్తున్నారని,రైతులకు నాణ్యమైన విద్యుత్,ఎరువులు,మేలైన వంగడాలను ప్రభుత్వం తరుపున అందిస్తున్నమన్నారు. రాష్ట్రంలో రైతులకు ఏక కాలంలో రుణమాఫీ చేశమని,సన్న వడ్లు పండించే రైతులకు రూ 500 బోనస్ ఇస్తున్నమన్నారు. అత్యవసరం అయితే జిల్లా కేంద్రంలో గోదాములు వినియోగించుకుంటమని, రైతులు ఎలాంటి అందులన చెందవద్దన్నారు. మిల్లర్లు ప్రభుత్వానికి సహకరించలన్నారు.రైతును రాజు చేయాలని వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆనాడు ఉచిత కరెంటు ప్రారంభించారని, రైతులు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సభ్యులు, సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు,రైతులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
22 ఏప్రిల్ 2026



## ఫార్మాసిటీ భూముల్లో సాగు కుదరదు

- రైతులను హెచ్చరించిన అధికారులు
- క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన

**రంగారెడ్డి, ఏప్రిల్ 21 (జనంసాక్షి) :** ఫార్మాసిటీ భూములకు సంబంధించి రంగారెడ్డి జిల్లా యంత్రాంగం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ ప్రాజెక్టు కోసం భూమిలిచ్చిన రైతులు ఇకపై అక్కడ వ్యవసాయం చేయకూడదని స్పష్టం చేసింది. ఈ మేరకు అధికారుల బృందం క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు అవగాహన కల్పించింది. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం డివిజన్ పరిధిలోని ఫార్మాసిటీ కోసం సేకరించిన భూములను ఆర్డీవో అనంతరెడ్డి శనివారం స్వయంగా పరిశీలించారు. నానక్ నగర్, మేడిపల్లి, కుర్మిద్ద, తాటిపర్తి గ్రామాల్లో పర్యటించిన ఆయన.. అక్కడి అసైన్డ్ భూముల స్థితిగతులను అంచనా వేశారు. జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి జారీ చేసిన తాజా ఆదేశాలను ఈ సందర్భంగా రైతులకు వివరించారు.

గతంలోనే ఫార్మాసిటీ నిర్మాణం కోసం ప్రభుత్వం సుమారు 14 వేల ఎకరాలకు పైగా భూమిని సేకరించింది. ఈ భూములకు సంబంధించి రైతులకు ఇప్పటికే పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించడం జరిగిందని ఆర్డీవో గుర్తుచేశారు. ప్రభుత్వం నుంచి పరిహారం అందుకున్న రైతులు, రాబోయే వర్షాకాలం సీజన్‌లో సేకరించిన భూముల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ విత్తనాలు వేయకూడదని, ఎలాంటి పంటలు సాగు చేయవద్దని ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నష్టపరిహారం పొందిన తర్వాత ఆ భూమిపై హక్కులు ప్రభుత్వానికే ఉంటాయని, కాబట్టి అక్కడ వ్యవసాయ కార్యకలాపాలు నిర్వహించడం నిబంధనలకు విరుద్ధమని అధికారులు పేర్కొన్నారు. రైతులు అధికారుల సూచనలను పాటించి ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. ఈ పర్యటనలో స్థానిక తహశీల్దార్ అయ్యప్పతో పాటు ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. హైదరాబాద్ శివార్లలో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ఫార్మాసిటీ ప్రాజెక్టుపై గత కొంతకాలంగా అనిశ్చితి నెలకొన్నప్పటికీ.. భూముల స్వాధీనం విషయంలో ప్రభుత్వం పక్కాగా వ్యవహరిస్తోంది. గతంలో భూసేకరణ సమయంలో కొన్ని గ్రామాల రైతులు అభ్యంతరాలు వ్యక్తం చేసినప్పటికీ.. మెజారిటీ రైతులకు పరిహారం అందించి భూమిని స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం ఈ భూములను అభివృద్ధి పనులకు సిద్ధం చేస్తున్న తరుణంలో.. అక్కడ మళ్లీ సాగు చేపడితే పనులకు ఆటంకం కలుగుతుందనే ఉద్దేశంతో జిల్లా యంత్రాంగం ఈ నిర్ణయం తీసుకుంది. రైతులు ఎవరైనా ఆదేశాలు ధిక్కరించి సాగు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది.

## ప్రకాశ్‌రాజ్‌పై కరాటే కళ్యాణి ఫిర్యాదు

**హైదరాబాద్, ఏప్రిల్ 21 (జనంసాక్షి) :** నటుడు ప్రకాష్ రాజ్ పవిత్రమైన రామాయణంపై చేసిన వ్యాఖ్యలు పెద్ద దుమారం రేపుతున్నాయి. ప్రకాష్ రాజ్ చేసిన వ్యాఖ్యలు హిందువుల మనోభావాలను దెబ్బతీశాయని ఆరోపిస్తూ నటి, బీజేపీ నాయకురాలు కరాటే కళ్యాణి హైదరాబాద్ లోని పంజాగుట్ట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇటీవల కోజికోడ్‌లో జరిగిన కేరళ లిటరేచర్ ఫెస్టివల్‌లో ప్రకాష్ రాజ్ ప్రసంగిస్తూ.. రామాయణాన్ని వింతగా విశ్లేషించారు. ఒక చిన్నారుల నాటకాన్ని ఉటంకిస్తూ.. శ్రీరాముడు, లక్ష్మణుడు ఉత్తరాది నుండి వచ్చిన వలస కూలీలని, వారు దక్షిణాదికి వచ్చి రావణుడి తోటలో పండ్లు దొంగిలించారని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. అంతేకాకుండా, దీనికి జీఎస్టీ ని ముడిపెడుతూ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా అవుతున్నాయి. పవిత్ర ఇతిహాసాన్ని వక్రీకరించి, మతపరమైన సామరస్యాన్ని దెబ్బతీసేలా ఆయన ప్రసంగం ఉందని కళ్యాణి తన ఫిర్యాదులో పేర్కొన్నారు. కరాటే కళ్యాణి



పంజాగుట్ట ఇన్‌స్పెక్టర్ ఎం. రామకృష్ణను కలిసి ఫిర్యాదును అందజేశారు. ప్రకాష్ రాజ్‌పై భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ 196 , 299 , 353 , ఐటీ చట్టం సెక్షన్ 67 కింద ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఆమె కోరారు. రామాయణం అనేది కోట్ల మంది భారతీయుల విశ్వాసం. దానిని వక్రీకరించి మాట్లాడటం దుర్మార్గమైన చర్య అని ఆమె మండిపడ్డారు. వివాదాస్పద వీడియోలను వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తూ, సాక్ష్యాధారాలను పోలీసులకు సమర్పించారు. మత విశ్వాసాలను అవమానించేలా, మతాల మధ్య విద్వేషాలు పెంచేలా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## పెట్రోల్ బంక్ దగ్గర అగ్నిప్రమాదం

- లారీలో చెలరేగిన మంటలు



**గోదావరిఖని, ఏప్రిల్ 21 (జనంసాక్షి) :** గోదావరిఖనిలో అగ్ని ప్రమాదం జరిగింది.. పెట్రోల్ బంక్ దగ్గర ఆగి ఉన్న లారీలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మంగళవారం (జరిగిన ఈ ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి.. గోదావరిఖనిలోని గంగా నగర్ పెట్రోల్ బంక్ దగ్గర అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. గత కొన్నిరోజులుగా పెట్రోల్ బంక్ దగ్గర ఆగి ఉన్న లారీలో మంటలు చెలరేగాయి. భారీగా మంటలు ఎగిసి పడటంతో విద్యుత్ తీగలకు కూడా మంటలు వ్యాపించాయి. లారీలో ఒక్కసారిగా మంటలు చెలరేగడం, పక్కనే పెట్రోల్ బంక్ కూడా ఉండటంతో భయాందోళనకు గురయ్యారు స్థానికులు. స్థానికుల సమాచారంతో ఘటనాస్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పేశారు. ఫైర్ సిబ్బంది సకాలంలో స్పందించడంతో పెను ప్రమాదం తప్పిందని అంటున్నారు స్థానికులు. ఈ ఘటనలో ప్రాణనష్టమేమీ జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు. ఆగి ఉన్న లారీకి సంబంధించిన వివరాలు, ప్రమాదానికి గల కారణాలపై విచారణ చేపట్టారు.

## తమిళనాడు తీరప్రాంతానికి వర్షహెచ్చరిక



**చెన్నై, ఏప్రిల్21 (జనంసాక్షి) :** తమిళనాడు రాష్ట్రంలోని దక్షిణ జిల్లాల తీరప్రాంతాల్లో మోస్తరు వర్షం కురిసే అవకాశముంది. ఈ మేరకు చెన్నై ప్రాంతీయ వాతావరణ పరిశోధన కేంద్రం విడుదల చేసిన ప్రకటనలో వివరాలిలా ఉన్నాయి... ఉత్తర కర్ణాటక నుంచి రాష్ట్రం మీదుగా మన్నార్‌వలైకుడ వరకు ఉపరితల ఆవర్తనం నెలకొంది. ఈ కారణం గా, పశ్చిమ కనుమల సరిహద్దు జిల్లాలు, దక్షిణ జిల్లాల సముద్రతీరప్రాంతాల్లో మంగళ, బుధవారా ల్లో మోస్తరు వర్షం కురిసే అవకాశముంది. తూణరాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాలు, పుదుచ్చేరి, కారైక్కాల్ ప్రాంతాల్లో పొడి వాతావరణం నెలకొంటుంది. రాష్ట్రంలోని అంతర్ జిల్లాల్లో ఈ నెల 23వ తేది వరకు ఉష్ణోగ్రతలు 3 డిగ్రీల వరకు పెరిగే అవకాశముంది. రాజధాని నగరం చెన్నైలో రానున్న 48 గంటల వరకు ఆకాశం మేఘావృతంగా ఉంటూ గరిష్ట ఉష్ణోగ్రత 37 డిగ్రీలు, కనిష్ట ఉష్ణోగ్రత 27 డిగ్రీల సెల్సియ్‌సగా నమోదయ్యే అవకాశముందని వాతావరణ కేంద్రం తెలిపింది.

# 27న బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

### తెలంగాణ భవన్‌లోనే సమావేశాలు

- తాజా రాజకీయ పరిణాలపై చర్చించే ఛాన్స్



**హైదరాబాద్, ఏప్రిల్ 21 (జనంసాక్షి) :** భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవం, రజతోత్సవాల ముగింపు కార్యక్రమాలకు సిద్ధం అవుతోంది. ఇందులో భాగంగా ఈ నెల 27వ తేదీన హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కీలక సమావేశం నిర్వహించాలని నిర్ణయించింది. ఈ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు పార్టీ హైకమాండ్ భారీ ఏర్పాట్లు చేస్తోంది. 27వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు తెలంగాణ భవన్‌లో రజతోత్సవ సంబరాల ముగింపు సమావేశం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ సమావేశంలో పార్టీ భవిష్యత్తు వ్యూహాలు, సంస్థాగతంగా పార్టీని బలపరిచే అంశాలపై గులాబీ బాస్ మార్గనిర్దేశర చేయనున్నారు. తెలం గాణ రాజకీ యాల్లో ప్రస్తుతం కొత్త సమీకరణాలు ఏర్పడుతున్న నేప థ్యంలో ఈ సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది. గత ఎన్నికల ఫలితాల తర్వాత బీఆర్ఎస్ తన వ్యూహాన్ని పునర్నిర్మించుకునే దిశగా అడుగులు వేస్తోంది. పార్టీ అధినేత కేసీఆర్ నాయకత్వంలో జరిగే ఈ సమావేశం భవిష్యత్తు ఎన్నికల వ్యూహాలు, ప్రజల్లో తిరిగి బలం పెంపొందించుకోవడం, పార్టీ కార్యక్రమాలను వేగవంతం చేయడంపై దృష్టి సారించనుంది. బీఆర్ఎస్ ప్రస్తుతం తన సంస్థాగత నిర్మాణాన్ని మరింత పటిష్ఠం చేయడానికి ప్రయత్నిస్తోంది. గ్రామ స్థాయి నాయకత్వం నుంచి రాష్ట్ర స్థాయి వరకు సమన్వయం పెంచడం, యువతను ఆకర్షించడం, పాత సభ్యత్వాలను తిరిగి క్రియాశీలం చేయడం వంటి అంశాలు ఈ సమావేశంలో ప్రధానంగా చర్చకు రానునట్లు సమాచారం. ఈ నెల 27వ తేదీన తెలంగాణ భవన్‌లో జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ ముగింపు సమావేశం పార్టీ భవిష్యత్తు దిశను నిర్ణయించే కీలక ఘట్టమని కేడర్ భావిస్తోంది. కేసీఆర్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశం ద్వారా గులాబీ పార్టీ తన రాజకీయ వ్యూహాలను పునరుద్ధరించుకునే అవకాశం ఉంది. ఈ సమావేశంలో బీఆర్ఎస్ సంస్థాగత నిర్మాణంపై గులాబీ కేడర్‌కు కేసీఆర్ దిశానిర్దేశం చేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పార్టీ యంత్రాంగాన్ని మరింత బలోపేతం చేయడం, కొత్త కమిటీల ఏర్పాటు, నాయకత్వ బాధ్యతల పునర్వ్యవస్థీకరణపై చర్చ జరిగే అవకాశం ఉంది. అలాగే సభ్యత్వాల పునరుద్ధరణ కార్యక్రమంపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు తెలుస్తోంది. పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా కొత్త వ్యూహాలు రూపొందించనున్నట్లు సమాచారం. ఈ సమావేశానికి బీఆర్ఎస్ కీలక నేతలు హాజరుకానున్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ మాజీ చైర్మన్లు, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్లు పాల్గొననున్నారు. ఈ సమావేశం ద్వారా పార్టీ అంతర్గత సమన్వయాన్ని బలోపేతం చేయడమే కాకుండా, రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై కేసీఆర్ సమగ్ర సమీక్ష చేయనున్నారు.

## అప్పుడు కేసీఆర్‌కు.. ఇప్పుడు రేవంత్‌కు..

### ఏటీఎంలా మారిన కాళేశ్వరం ప్రాజెక్ట్

- రేవంత్ రాహువు, కేసీఆర్ కేతువు అంటూ బండి విమర్శలు



**హైదరాబాద్, ఏప్రిల్ 21 (జనంసాక్షి) :** కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై సీఎం రేవంత్‌రెడ్డి మాట మార్చారని కేంద్ర మంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో జరిగిన స్కామ్ రూ.లక్ష కోట్లా? రూ.9వేల కోట్లా? అని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబంలో ఒక్కరిపై అయినా ప్రభుత్వం చర్యలు తీసుకుందా అని నిలదీశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ రాహువు, కేసీఆర్ కేతువు అంటూ వ్యాఖ్యానించారు. కేసీఆర్, రేవంత్ భాషను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు. గతంలో బీఆర్ఎస్‌కు.. ఇప్పుడు కాంగ్రెస్‌కు కాళేశ్వరం ఏటీఎంలా మారిందని కేంద్ర మంత్రి ఆరోపించారు. కేంద్రానికి రేవంత్‌రెడ్డి రాసిన లేఖలో ఏముందని అడిగారు. రూ. 9వేల కోట్ల అవినీతిపై దర్యాప్తు జరపాలని సీఎం రేవంత్ అంటున్నారని.. మరి లక్ష కోట్ల స్కామ్ గురించి ఎందుకు లేఖ రాయలేదని ప్రశ్నించారు. రేవంత్ రాసిన లేఖలను కరపత్రాల రూపంలో ఇంటింటికీ పంచుతామన్నారు. మాజీ మంత్రి హరీశ్ రావు ఢిల్లీ టూర్‌పై ఒక్కొక్కరూ ఒక్కోలా మాట్లాడుతున్నారని కేంద్ర మంత్రి తెలిపారు. మహిళలు ఉన్నతస్థాయికి వెళ్లాలన్నదే ప్రధాని మోదీ లక్ష్యమని కేంద్ర మంత్రి తెలిపారు. మహిళా బిల్లును కాంగ్రెస్ అడ్డుకోవడం మూర్ఖత్వమని మండిపడ్డారు. ఇందిరా, సోనియా, ప్రియాంక గాంధీకి పదవులు ఇస్తే మొత్తం మహిళలకు పదవులు వచ్చినట్టు భావిస్తున్నారన్నారు. విపక్షాల కుటుంబాల్లోని మహిళలకు పదవులు వస్తే సరిపోతుందా అని ప్రశ్నించారు. మహిళా రిజర్వేషన్ బిల్లు వీగితే.. సీఎం రేవంత్ సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ ప్లేస్‌లో కూర్చోవాలని రేవంత్ రెడ్డి ఆలోచిస్తున్నారంటూ కేంద్ర మంత్రి వ్యాఖ్యానించారు. మహిళా బిల్లు వీగిపోవడానికి స్టాలిన్, రేవంత్ రెడ్డినే కారణమని ఆరోపించారు. బీజేపీ, బీఆర్ఎస్ ఎప్పటికీ కలవవని.. కలిసి పోటీ చేయమని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు.

## పాలమూరు-రంగారెడ్డిపై అవాస్తవాల ప్రకటన

- 95శాతం ప్రాజెక్టు పూర్తయినట్లు రుజువు చేస్తే రాజీనామా
- మంత్రి వాకిటి శ్రీహరి

**హైదరాబాద్, ఏప్రిల్ 21 (జనంసాక్షి) :** పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్‌కు సంబంధించి బీఆర్ఎస్ నేతలకు మంత్రి వాకిటి శ్రీహరి సవాల్ విసిరారు. మంగళవారం మంత్రి మాట్లాడుతూ... పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ 95 శాతం పూర్తి అయినట్లు నిరూపిస్తే స్పీకర్ ఫార్మాట్‌లో రాజీనామా చేస్తానని అన్నారు. నిరూపిస్తే ఇక్కడి నుంచి వెళ్లి ఇప్పుడే రాజీనామాకు సిద్ధమని మంత్రి స్పష్టం చేశారు. అంతేకాదు రాజకీయాలకు దూరంగా ఉంటానని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ ఇంకా భ్రమల్లో ఉన్నారని.. ఆయన మాటలకు విశ్వసనీయత లేదని మంత్రి వ్యాఖ్యానించారు. ప్రజల్లో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంపై పూర్తి విశ్వాసం ఉందని మంత్రి తెలిపారు. పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల ఫలితాలే అందుకు నిదర్శనమని మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు.

## రీల్స్ మోజులో బిల్డింగ్‌పై నుంచి పడ్డ బాలుడు

### చికిత్స పొందుతూ మృతి

**హైదరాబాద్, ఏప్రిల్ 21 (జనంసాక్షి) :** గంటలు తరబడి రీల్స్ స్క్రోల్ చేస్తూ టైం వేస్ట్ చేసేవారు కొందరైతే... రీల్స్ కోసం రిస్క్ చేసి ప్రాణాల మీదకు తెచుకునేవారు మరికొందరు. రీల్స్ కోసం రిస్క్ చేసి మరో బాలుడు ప్రాణాలు వదిలాడు. హైదరాబాద్ లో దారుణం జరిగింది. సోషల్ మీడియాలో రీల్స్ చేస్తూ బిల్డింగ్ పై నుంచి జారిపడి బాలుడు మృతి చెందాడు. ఏప్రిల్ 5న జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇందుకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి... హైదరాబాద్ లోని నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లాపూర్ గాంధీ బొమ్మ బస్తీకి చెందిన 14 ఏళ్ళ బాలుడు మితున్ రీల్స్ చేస్తూ బిల్డింగ్ పైనుంచి పడి మృతి చెందాడు. ఏప్రిల్ 5న జరిగిన ఈ ఘటనలో తీవ్రంగా గాయపడ్డ మిథున్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ రెండు రోజుల క్రితం మృతి చెందాడు. మితున్ బిల్డింగ్ మీద నుంచి కిందపడుతున్న దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డయ్యాయి.

## మహిళా బిల్లు వీగడానికి కాంగ్రెస్ కారణం

### రాహుల్ తీరుపై మండిపడ్డ ఎంపీ అరుణ



**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 21 (జనంసాక్షి) :** లోక్‌సభలో ఇటీవలే మహిళల రిజర్వేషన్ బిల్లు వీగిపోవడానికి కాంగ్రెస్ ప్రధాన ముద్దాయి అని మాజీ మంత్రి, బీజేపీ ఎంపీ డీకే అరుణ అన్నారు. విపక్షాలతో కలసి మహిళా బిల్లును అడ్డుకుని సాధించేదేంటని అన్నారు. బిల్లు వీగిపోవడంతో అధికార ఎన్డీయే పార్టీలు.. ప్రతిపక్షాలపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నాయి. ప్రతిపక్ష పార్టీలకు మహిళలు అంటే చిన్నచూపని, చట్టసభల్లోకి మహిళలు రావడం అంటే ఇష్టం లేదంటూ ఎన్డీయే పార్టీల నేతలు ఆరోపిస్తున్నారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా విపక్షాలు కుట్రపూరితంగా అడ్డుకున్నాయని ఎంపీ డీకే అరుణ తెలిపారు. దేశాన్ని ఉత్తర, దక్షిణ భారతదేశం పేరుతో విడగొట్టే చర్యలకు పూనుకుంటున్నాయని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ పార్లమెంటులో హుందాగా వ్యవహరించలేదని, మహిళా రిజర్వేషన్ వల్ల ప్రధాని మోదీకి మంచి పేరు వస్తుందనే అడ్డుకున్నారంటూ ఎంపీ అరుణ మండిపడ్డారు. 'రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కింది. మహిళలను అవమానపరిచిన కాంగ్రెస్ పార్టీకి సమయం వచ్చినప్పుడు బుద్ధిచెప్పాలి. జీడీపీ ప్రకారం డీలిమిటేషన్ చేయాలంటున్న సీఎం రేవంత్ రెడ్డి.. హైదరాబాద్‌లో అధికంగా సీట్లు పెరగాలనే ఉద్దేశమా అని అన్నారు. డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందనేది కేవలం అపోహనే అన్నారు. ఈనెల 24న గవర్నర్ శివప్రతాప్ శుక్లా మహబూబ్ నగర్‌లో పర్యటించనున్నారు. 'ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్'లో గెలుపొందిన క్రీడాకారులకు గవర్నర్ బహుమతులు ప్రదానం చేస్తారు' అని ఎంపీ అరుణ వెల్లడించారు. ఆయన పర్యటనకు ప్రజలు హాజరు కావాలన్నారు.

# తమిళ భవిష్యత్ కోసం ఎన్‌డీఏకు ఓటేయండి

### పూర్వవైభవం రావాలంటే మార్పు రావాలి

- మోడీ నేతృతత్వంలో దేశానికి సమర్థ నాయకత్వం
- ఎన్‌డీఏ నేతలతో చంద్రబాబు మీడియా సమావేశం




**చెన్నై, ఏప్రిల్21 (జనంసాక్షి) :** తమిళ ప్రజల భవిష్యత్తు కోసం తానే స్వయంగా చెన్నైకి వచ్చినట్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. దేశాభివృద్ధి కోసం ప్రధాని నరేంద్ర మోదీ ముందు చూపుతో ఆలోచిస్తారని.. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏకు ఓటు వేయాలని ఆయన కోరారు. తమిళనాడుకు పూర్వ వైభవం రావాలంటే ఎన్డీయే కూటమిని గెలిపించాలి. దేశానికి నరేంద్ర మోదీ వంటి సమర్థ నాయకత్వం ఉంది. సరైన సమయంలో మంచి ఆలోచన చేయాలని తమిళనాడు ప్రజలను కోరుతున్నా. సమర్థులను ఎన్నుకుంటే బంగారు భవిష్యత్తు ఉంటుందని చంద్రబాబు అన్నారు. ఒకప్పుడు దేశంలో చెన్నై కీలక స్థానంలో ఉందని.. ఇప్పుడు పరిస్థితి మారిందన్నారు. నగర అభివృద్ధి గణనీయంగా మందగించిందని, చెన్నై ఎయిర్‌పోర్టు పరిస్థితి సంతృప్తికరంగా లేదన్నారు. బెంగళూరు, హైదరాబాద్ వేగంగా అభివృద్ధి చెందాయని.. ఐటీ, మౌలిక వసతులు, పెట్టుబడుల విషయంలో ముందున్నాయని ముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. తమిళనాడులో సీఎం చంద్రబాబు పర్యటన రెండో రోజు కొనసాగుతోంది. ఎన్డీఏకి మద్దతు కోరుతూ చెన్నైలో చంద్రబాబు మీడియా సమావేశం నిర్వహించారు. మీడియా సమావేశంలో కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్, రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, తమిళనాడు ఎన్‌డిఏ నేతలు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..'తమిళనాడుకు గొప్ప చరిత్ర, సాంస్కృతిక వారసత్వం ఉంది. ఒకప్పుడు చెన్నై ప్రధాన కేంద్రంగా సినీ పరిశ్రమ, ఉద్యోగ అవకాశాలు విస్తారంగా ఉండేవి. నా వివాహం కూడా ఇక్కడే జరిగింది. ఈ నగరంతో నాకు ప్రత్యేక అనుబంధం ఉంది. ఏపీజే అబ్దుల్ కలాం, ఎంఎస్ స్వామినాథన్, అన్నాదురై వంటి మహానుభావులు తమిళనాడులో జన్మించారు. దేశానికి గొప్ప మేధావులను ఈ రాష్ట్రం అందించింది. కానీ, ప్రస్తుతం చెన్నైలో లా అండ్ ఆర్డర్ పరిస్థితి దెబ్బతింది. మహిళలపై నేరాలు సుమారు 59 శాతం మేర పెరిగాయి. కస్టోడియల్ డెత్ కేసులూ పెరిగాయి. నకిలీ మద్యం ఘటనలు ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారుతున్నాయి. చెన్నై ఇన్‌ఫ్రాస్టక్చర్‌లో పెద్దగా మార్పు కనిపించడం లేదు. 1995 నుంచి చాలా రోడ్లు అలానే ఉన్నాయి. వర్షాలు పడితే నగరంలో రోడ్లు మునిగిపోతున్నాయి. డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదు. ?తమిళనాడుకు కేంద్రం నుంచి సమృద్ధిగా నిధులు వచ్చాయి. చెన్నై సెంట్రల్ రైల్వేస్టేషన్‌కు ఎంజీ రామచంద్రన్ పేరు పెట్టింది కేంద్ర ప్రభుత్వమే. ?హైస్పీడ్ రైలు ప్రాజెక్టులను ప్రధాని మోదీ ప్రకటించారు. ఈ ప్రాజెక్టులు రాష్ట్రాభివృద్ధికి గేమ్ ఛేంజర్‌గా మారుతాయి. ప్రకాశవంతమైన భవిష్యత్, మంచి ఉద్యోగ అవకాశాలు కావాలంటే ప్రజలు ఈసారి జాగ్రత్తగా, తెలివిగా ఓటు వేయాలి. డబుల్ ఇంజన్ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో విజయవంతంగా కొనసాగుతోంది. కేంద్ర, రాష్ట్ర సమన్వయం ఉంటే అభివృద్ధి వేగంగా జరుగుతుంది. కేవలం రాజకీయ కారణాలతో ప్రధాని మోదీకి వ్యతిరేకంగా వెళ్లకూడదు. రాజకీయ లాభాల కోసం రాష్ట్రానికి నష్టం చేయడం సరైంది కాదు. అన్ని రాష్ట్రాలు కలిసికట్టుగా పని చేయాల్సిన అవసరం ఉంది. ప్రధాని మోదీకి సహకరించి దేశాన్ని ముందుకు తీసుకెళ్లాలి. పార్లమెంట్‌లో డీలిమిటేషన్ బిల్లు, మహిళా రిజర్వేషన్ బిల్లులను కాంగ్రెస్, డీఎంకే పార్టీలు అడ్డుకున్నాయి. మహిళలకు రావాల్సిన ప్రాతినిధ్యాన్ని అడ్డుకుని ద్రోహం చేశాయి' అన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at Flat No. 301, 8-2-273, 276 & 277, 3rd Floor,Pavani Estate, Indradhanush Complex,Road No. 2, Banjara Hills,Hyderabad – 500034, Telangana, Editor : M.M.RAHMAN RNI No. APTEL/2013/50370